# ధాన్యం లారీలను ఆపేందుకు కుట్ర పన్నారు



**హైదరాబాద్ పెన్ పవర్:** రాష్ట్రంలో ధాన్యం కొనుగోలు (ధాన్యం సేకరణ) ప్రక్రియను అడ్డుకునేందుకు కొన్ని శక్తులు కుట్ర పన్నాయని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి సీతక్క (వీఅఅఅర్వతీ వాఙ్ఞునిఙ్ఞు) సంచలన ఆరోపణలు చేశారు. ప్రభుత్వం కొనుగోలు చేసిన వడ్లను రైస్ మిల్లులకు తరలించకుండా కొందరు లారీలను ఉద్దేశపూర్వకంగా ఆపేందుకు ప్రయత్నించారని ఆమె వెల్లడించారు. అయితే పోలీసులు సమయస్ఫూర్తితో వ్యవహరించి ఆ కుట్రను భగ్నం చేశారని, తక్షణమే ప్రత్యామ్నాయ లారీలను ఏర్పాటు చేసి ధాన్యం రవాణా సజావుగా సాగేలా చూశారని మంత్రి అభినందించారు.రైతు పండించిన ప్రతి గింజను కొనుగోలు చేసే బాధ్యత పూర్తిగా ప్రభుత్వానిదేనని సీతక్క స్పష్టం చేశారు. ధాన్యం సేకరణలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సకాలంలో గన్ని సంచులు (సంచులు) అందిస్తున్నామని, క్షేత్రస్థాయిలో రైతుల నుంచి ఎలాంటి ఫిర్యాదులు వచ్చినా అధికారులు వెంటనే స్పందిస్తూ సమస్యలను పరిష్కరిస్తున్నారని తెలిపారు. ఇప్పటికైనా ప్రతిపక్షాలు రాజకీయ విమర్శలు పక్కనపెట్టి, ప్రజలకు, రైతులకు ఉపయోగపడే మెరుగైన సూచనలు, సలహాలు ఇవ్వాలని ఆమె హితవు పలికారు.

పెన్ పవర్
తెలంగాణ రౌండప్



# రైతు గోస.. భాజపా భరోసా

- అన్నదాతల సమస్యలపై 25 నుంచి పోరు..
- నితిన్ నబీన్ పర్యటనకు పకడ్బందీ ఏర్పాట్లు
- 'బ్రేక్ ఫాస్ట్' సమావేశంలో పార్టీ నేతల కార్యాచరణ ప్రణాళిక

**హైదరాబాద్ పెన్ పవర్:** పండించిన ధాన్యం అమ్ముకోలేక రైతులు కల్లాల్లోనే పడిగాపులు కాస్తున్నారని.. వారి పక్షాన పోరాడేందుకు భాజపా రాష్ట్ర విభాగం నిర్ణయించిందని పార్టీ నేతలు వెల్లడించారు. శుక్రవారం భాజపా రాష్ట్ర కార్యాలయంలో పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.రామచందర్‌రావు నేతృత్వంలో భాజపా ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ముఖ్య నేతలు 'బ్రేక్ ఫాస్ట్' సమావేశంలో పాల్గొన్నారు. భవిష్యత్తు కార్యాచరణపై ప్రణాళిక సిద్ధం చేసుకున్నారు. అనంతరం పార్టీ శాసనసభాపక్ష నేత ఏలేటి మహేశ్వర్‌రెడ్డి మీడియా సమావేశంలో వివరాలను వెల్లడించారు. "రాష్ట్రంలో కర్షకుల సమస్యలపై

- మిగతా 4లో...



# ఫ్యూచర్ సిటీని రద్దు చేసి ఫార్మా సిటీని పునరుద్ధరిస్తాం


**హైదరాబాద్ పెన్ పవర్:** మళ్లీ భారాస ప్రభుత్వం వచ్చిన వెంటనే ఫ్యూచర్ సిటీని రద్దు చేస్తామని భారాస శాసనసభాపక్ష ఉపనేత హరీశ్‌రావు తెలిపారు. అమెరికా పర్యటనలో ఉన్న ఆయన శుక్రవారం అక్కడి తెలంగాణవాసులతో జరిగిన సమావేశంలో ఈ అంశంపై మాట్లాడారు. "ఫార్మా సిటీకే కేంద్ర పర్యావరణశాఖ అనుమతి ఇచ్చింది. డీవియేషన్ ఉంటే రైతుల భూములు వెనక్కి ఇవ్వాలని పార్లమెంటు చట్టం ఉంది. హైకోర్టులో

- మిగతా 4లో...

01
ఇప్పుడు పెన్ పవర్ దిన పత్రికలో
క్లాసీఫైడ్ యాడ్స్
కేవలం
యాడ్ 100/-కే
' ఐదు రోజులకు '
'4 సెం.మీ 4 సెం.మీ'
'మరిన్ని వివరాలకు సంప్రదించండి '
93948 55244
షరతులు వర్తిస్తాయి

# నిప్పులు కురిస్తే ముప్పే

- ఏటికేడు ప్రమాదకరంగా మారుతున్న ఎండలు
- ప్రస్తుతం దేశంలో అసాధారణ వాతావరణ మార్పులు
- పగటి, రాత్రి ఉష్ణోగ్రతలు గణనీయ పెరుగుదల
- మార్చి నుంచే వడగాలులు
- 'క్లైమామీటర్' సంస్థ అధ్యయనం





**హైదరాబాద్ పెన్ పవర్:** దేశవ్యాప్తంగా పెరుగుతున్న ఉష్ణోగ్రతలు, వడగాలుల తీవ్రత ప్రజారోగ్యానికి ముప్పుగా మారుతోంది. పలు ప్రాంతాల్లో పగటి ఉష్ణోగ్రతలు 45 డిగ్రీల కన్నా ఎక్కువగా నమోదుకావడంతో వడగాలుల సంక్షోభం నెలకొంది. రాత్రివేళల్లో కనీస ఉష్ణోగ్రతలు 24 డిగ్రీలకు దగ్గరగా నమోదవుతున్నాయి. నగరాల్లో అర్బన్‌హీట్ ఐలాండ్ ప్రభావం(నగరాల్లో వేడి నిలిచిపోవడం) కూడా తీవ్రంకావడంతో భూమిలో తేమశాతం పడిపోతోంది. మానవ తప్పిదాలు, శిలాజ ఇంధనాలను విపరీతంగా వాడటంతో వాతావరణ మార్పులతో భూతాపం పెరుగుతోంది. ఇందుకు ఎల్‌నినో ఒక్కటే ప్రధాన కారణం కాదని, ప్రాంతీయ వాతావరణ మార్పులు, మానవ తప్పిదాలే ప్రధాన కారణమని 'క్లైమామీటర్' సంస్థ స్పష్టంచేస్తోంది. భవిష్యత్తులో వేసవికాలం మరింత సుదీర్ఘంగా, తీవ్రంగా వచ్చే అవకాశాలున్నాయని, దీనివల్ల తీవ్రంగా నష్టపోయే దేశాల్లో భారత్ అగ్రస్థానంలో ఉంటుందని హెచ్చరిస్తోంది. భారత్‌లో వేసవి పరిస్థితులు, ఏప్రిల్ నెలలో అధిక ఉష్ణోగ్రతలపై ఈ సంస్థ అధ్యయనం చేసి తాజాగా విడుదల చేసిన నివేదికలో ఈ మేరకు వివరించింది.

### వడగాలుల ముప్పు తీవ్రమవుతోంది

ఆసియాలో కొన్నేళ్లుగా భూఉపరితలానికి దగ్గరగా ఉండే గాలి ఉష్ణోగ్రత నిరంతరం పెరుగుతోంది. దీంతో వడగాలుల ముప్పు తీవ్రమవుతోంది. హిందూ మహాసముద్రంలో వేడి వాతావరణం పెరగడంతో ఏర్పడే ఎల్‌నినో కారణంగా వడగాలుల సంఖ్య, వాటి వ్యవధి అధికమవుతోంది.

దేశంలో రాత్రి ఉష్ణోగ్రతలు సగటున ప్రతి దశాబ్దానికి 0.21 డిగ్రీలు పెరుగుతోంది. దశాబ్దకాలంలోగాలిలో తేమ 67.1 నుంచి 71.2 శాతానికి చేరింది. అర్బన్ హీట్ ఐలాండ్ తీవ్రత 2నుంచి 10 డిగ్రీల వరకు అధికంగా ఉంటోంది.

రుతుపవనాల ఆలస్యంతో ఆహారధరలు, ద్రవ్యోల్బణం 5% పెరిగే ప్రమాదముంది.

అధిక ఉష్ణోగ్రత తీవ్రతతో దేశంలో 4.3 కోట్ల మంది ప్రజలు, 341.12 బిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థ ప్రభావితమవుతోంది.

### ప్రస్తుతం ఎడారి మీదుగా గాలులు

రాజస్థాన్, పంజాబ్, హరియాణా ఎడారి ప్రాంతాల నుంచి మధ్య భారత్‌కు నిరంతరంగా వీస్తున్న వేడిగాలులతో ప్రస్తుతం తీవ్ర వాతావరణ పరిస్థితులు నెలకొన్నాయి. ప్రపంచ ఆరోగ్య సంస్థ నివాస, ఆరోగ్య మార్గదర్శకాల ప్రకారం.. నిద్రపోతున్న సమయంలో గుండెపై ఒత్తిడి పడకుండా, నరాల బలహీనతలు లేకుండా, ఉష్ణోగ్రత సంబంధ ఆరోగ్య సమస్యలు రావొద్దంటే గది ఉష్ణోగ్రతలు 24 డిగ్రీలకన్నా ఎక్కువ ఉండకూడదు. రాత్రివేళల్లో 30 డిగ్రీలకు మించి నమోదవుతుండటం ప్రమాదాన్ని సూచిస్తోంది.

### ఏప్రిల్‌లో 2 డిగ్రీలు అదనం

గత ఏప్రిల్‌లో సాధారణంతో పోల్చితే ఉష్ణోగ్రత 2 డిగ్రీలు అధికంగా ఉంది. ఈ ఏడాది మార్చి నెలాఖరు నుంచే ఉత్తరాదిలో తీవ్ర వడగాలుల ప్రభావం ప్రారంభమైంది. ఏప్రిల్ 24-28 మధ్య ఉత్తరాది, మధ్య, పశ్చిమ భారత్‌లో ఉష్ణోగ్రతలు 40 డిగ్రీలు దాటాయి. యూపీలోని బాందాలో ఏప్రిల్ 27న అత్యధికంగా 47.6 డిగ్రీలు నమోదైంది. గంగానది మైదాన ప్రాంతాలైన లఖ్‌నవూ, ఇతర నగరాల్లోనూ అధిక ఉష్ణోగ్రతలతో అత్యవసర హెచ్చరికలు జారీ అయ్యాయి. ఈఏడాది వడగాలులు అసాధారణమైనవిగా నిలిచిపోనున్నాయి.

తెలంగాణలో గత దశాబ్దంలో సగటు రాత్రి ఉష్ణోగ్రత పెరుగుదల 0.8 డిగ్రీలుగా ఉంది. గాలిలో తేమ పెరుగుదల 6.8 శాతంగా ఉంది. అత్యధికంగా దిల్లీలో ఈ పెరుగుదల 8 డిగ్రీలుగా ఉంటే.. తెలంగాణ నాలుగో స్థానంలో ఉంది.

అధిక వడగాలుల జోన్‌లో తెలంగాణ, రాజస్థాన్, ఉత్తర్‌ప్రదేశ్, దిల్లీ, బిహార్, మధ్యప్రదేశ్, ఒడిశా, మహారాష్ట్రలోని కొన్ని ప్రాంతాలు ఉన్నాయి.

# తెలంగాణలో ఎండల తీవ్రత.. వడదెబ్బతో 34 మంది మృతి

**హైదరాబాద్ పెన్ పవర్:** రాష్ట్రంలో ఎండల తీవ్రత కారణంగా వివిధ ప్రాంతాల్లో 34 మంది మృతిచెందారు. నిజామాబాద్ జిల్లా నవీపేట మండలం దర్యాపూర్‌లో రాజేశ్వర్ (52), జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలం వర్షకొండలో తాపీమేస్త్రీ శ్రీనివాస్(40), మోరపల్లిలో కర్నె లచ్చయ్య (85), ఆదిలాబాద్ జిల్లా నేరడిగొండ మండలం బోరిగాంలో జాదవ్ లతాబాయి (54), తలమడుగు మండలం కుచులాపూర్‌లో ఆత్రం రాము(44), ఉట్నూరు మండలం ఘన్‌పూర్‌కు చెందిన కోవ కిరణ్‌కుమార్(27), పెద్దపల్లి జిల్లా ఓదెలకు చెందిన రామినేని మల్లయ్య(75), రామగుండంలో అబ్బాస్‌ఖాన్(53), సంగారెడ్డి జిల్లా కంగ్టి మండలం నాగన్‌పల్లి గ్రామానికి చెందిన గైని సంజీవ్, కవిత దంపతులు కుమార్తె కీర్తన(8), జయశంకర్ భూపాలపల్లి మున్సిపాలిటీ విలీన గ్రామం ఆకుదారివాడలో దుర్గం సమ్మక్క(59), కాటారం మండలం మేడిపల్లిలో జెల్ల లస్మయ్య(60), శంకరాంపల్లిలో గాదె సమ్మక్క(65), వరంగల్ జిల్లా ఖిలావరంగల్ పడమరకోటకు చెందిన బండి హరిశంకర్ (58), నల్లబెల్లి మండలం ఆసరవెల్లిలో గుగులోతు నరసింహ (55), మహబూబాబాద్ జిల్లా డోర్నకల్ మండలం తహసీల్దార్ బంజారాలో నన్నెబోయిన సత్యం(71), గూడూరు మండలం మచ్చర్లలో కొట్టెం భద్రమ్మ (60), హనుమకొండ జిల్లా కాజీపేటలో వి.వెంకటేశ్ (26), సూర్యాపేట జిల్లా ఆత్మకూర్(ఎస్) మండలం ముక్కుడుదేవిపల్లిలో దాసరి భిక్షం(65), యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్టలో సుంచు శ్రీనివాస్(58), నల్గొండ జిల్లా నకిరేకల్‌లో జి.శాంతమ్మ(75), నార్కట్‌పల్లి మండలం చెర్వుగట్టుకు చెందిన కృష్ణయ్య(45), ఖమ్మం నగరంలో పెనుగొండ వెంకన్న (56), చేకూరి నాగయ్య(55), యార్లగడ్డ గోవర్ధన్‌రావు(70) రోడ్డుపైనే పడిపోయి మృతిచెందారు. ముస్తఫానగర్‌కు చెందిన ప్రైవేట్ ఎలక్ట్రీషియన్ షేక్ సలీమ్(45), కూసుమంచి మండలం మంగలితండాలో బాదావత్ రాములు(76), తేజావత్ కేస్లీ (85), కొణిజర్లకు చెందిన పాముల శ్రీను(53), భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జూలూరుపాడు మండలం వెంగన్నపాలేంలో మండ గోపయ్య(75), పినపాక మండలం బోటిగూడెంలో మల్లమ్మ(50), చినరాజుపేటకు చెందిన యేసు(40), గుండాల మండలం లింగగూడెం గ్రామానికి చెందిన జనగం రాంబాబు (42), చర్ల మండలం దానవాయిపేటలో దాగం సీతమ్మ(65), కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం పోరండ్ల గ్రామానికి చెందిన ఆరెల్లి పరశురాములు(62)లు ప్రాణాలు కోల్పోయారు.





# వడ్డీ లేని రుణాలను రూ.10 లక్షలకు పెంచుతాం

## డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు

**హైదరాబాద్ పెన్ పవర్:** మహిళా ఆర్థిక సాధికారత కోసం రాష్ట్రంలోని స్వయం సహాయక సంఘాలకు ఇచ్చే వడ్డీ లేని రుణాలను రూ.5 లక్షల నుంచి రూ.10 లక్షలకు పెంచనున్నట్లు ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ప్రకటించారు. మహాత్మా జ్యోతిరావు పూలే ప్రజాభవన్‌లో 49వ రాష్ట్రస్థాయి బ్యాంకర్ల సమావేశం శుక్రవారం జరిగింది. ఈ సమావేశంలో భట్టి విక్రమార్క మాట్లాడుతూ.. సంక్షేమ పథకాలు, ఆర్థిక స్వావలంబన, ఫ్యూచర్ సిటీ నిర్మాణం, మహిళా సాధికారత, మూసీ పునరుజ్జీవం వంటి అంశాలకు రాష్ట్ర

- మిగతా 4లో...

# రైతు గోస.. భాజపా భరోసా

-3 పేజి తరువాయి
పోరాడేందుకు 'రైతు గోస.. భాజపా భరోసా' పేరుతో ఈ నెల 25 నుంచి పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్‌రావు నేతృత్వంలో మూడు రోజులపాటు కార్యక్రమం కొనసాగుతుంది. పార్టీ ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ముఖ్య నాయకులంతా రాష్ట్రవ్యాప్తంగా ప్రత్యేక బస్సుల్లో రైతుల వద్దకు వెళ్లి వారి పక్షాన ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తారు. ఇంతవరకు 24 శాతం ధాన్యమే కొనుగోలు చేసినట్టు గణాంకాలు చెబుతున్నాయి. మక్కలు, జొన్నలు పెద్దఎత్తున కొనుగోలు చేయాల్సి ఉంది. సీఎం రేవంత్ రైతులకు హామీలిచ్చి పట్టించుకోవడం లేదు" అని మహేశ్వర్‌రెడ్డి విమర్శించారు.

'సర్'పై అవగాహన కల్పించాలి..

సమావేశంలో ఓటర్ల జాబితా సమగ్ర సవరణ (సర్)పైనా చర్చ జరిగింది. 'సర్'పై కాంగ్రెస్ నేతలు లేనిపోని అనుమానాలు రేకెత్తిస్తున్నారని, వీటిపై ప్రజలకు సమగ్ర అవగాహన కల్పించేందుకు భాజపా నేతలు కృషి చేయాలని రామచందర్‌రావు దిశానిర్దేశం చేశారు. హైదరాబాద్‌లో చాలామందికి రెండు మూడు ఓట్లున్నాయని... అలాంటి వాటిని గుర్తించి ఏరివేసే కార్యక్రమమే 'సర్' అని అర్థమయ్యేలా చెప్పాలని సూచించారు. భాజపా జాతీయాధ్యక్షుడు నితిన్ నబీన్ జూన్ మొదటివారంలో రాష్ట్రానికి రానున్న నేపథ్యంలో పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని నేతలు నిర్ణయించారు. తెలంగాణలో అధికారం చేపట్టడమే లక్ష్యమని ప్రధాని దిశానిర్దేశం చేశారని.. ఇందుకు భవిష్యత్తు కార్యాచరణ ప్రణాళిక రూపొందించి..నితిన్ నబీన్ సమక్షంలో వెల్లడించాలని చర్చించారు. భాజపా రాష్ట్ర వ్యవహారాల ఇన్‌ఛార్జి అభయ్ పాటిల్, ఎంపీలు రఘునందన్, అర్వింద్, మండలి పక్ష నేత ఏవీఎన్‌రెడ్డి, ఎమ్మెల్యేలు పాల్గొన్నారు.

# వడ్డీ లేని రుణాలను రూ.10 లక్షలకు పెంచుతాం

-3 పేజి తరువాయి
ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందని స్పష్టం చేశారు. వ్యవసాయ రంగానికి సంబంధించి లక్ష్యాలను మించి బ్యాంకులు రుణాలు ఇవ్వడం సంతోషకరమని వ్యాఖ్యానించారు. పారిశ్రామిక రంగంలో దేశంలోనే అత్యంత వేగవంతంగా అభివృద్ధి చెందుతున్న రాష్ట్రాల్లో తెలంగాణ ఒకటని తెలిపారు. ఈ నేపథ్యంలో సూక్ష్మ, చిన్నతరహా పరిశ్రమలు, మహిళలు, దళిత, గిరిజన యువ పారిశ్రామికవేత్తలకు రుణాల పంపిణీపై బ్యాంకులు మరింత దృష్టి పెట్టాలని భట్టి విక్రమార్క సూచించారు.

**గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలోపేతానికి బ్యాంకులు కృషి చేయాలి: తుమ్మల**

తెలంగాణ గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలోపేతానికి బ్యాంకులు మరింత కృషి చేయాలని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కోరారు. బ్యాంకర్ల సమావేశంలో పాల్గొన్న తుమ్మల మాట్లాడుతూ.. తెలంగాణ ప్రభుత్వం రైతుల సంక్షేమం కోసం నిబద్ధతతో పనిచేస్తోందన్నారు. దాదాపు రూ.21 వేల కోట్ల రైతు రుణమాఫీని ఒకే దశలో అమలు చేసిన విషయాన్ని గుర్తు చేశారు. రైతులు రుణాల చెల్లింపులో క్రమశిక్షణ పాటిస్తున్నందున.. బ్యాంకులు పెట్టుబడి రుణాల మంజూరులో ఆలస్యం చేయొద్దని కోరారు. దాదాపు 30 శాతం భూమిని కౌలు రైతులు సాగు చేస్తున్నారని, వారికి సకాలంలో పంట రుణాలు అందివ్వాలని మంత్రి తుమ్మల సూచించారు. దీనివల్ల అధిక వడ్డీ, ప్రైవేట్ అప్పులపై ఆధారపడే పరిస్థితి తగ్గుతుందన్నారు.

# ఫ్యూచర్ సిటీని రద్దు చేసి ఫార్మా సిటీని పునరుద్ధరిస్తాం

-3 పేజి తరువాయి
ఈ మధ్య ఒక కేసు వచ్చింది. ఆ సందర్భంగా మేము ఫార్మా సిటీ కొనసాగిస్తున్నామని రేవంత్ ప్రభుత్వం కోర్టుకు చెప్పింది. అసలు విషయం ఇదే. కాంగ్రెస్ సర్కారు కేవలం జిమ్మిక్కు చేస్తోంది. చట్టప్రకారం 75% స్థలంలో ఫార్మాసిటీ ఉంటే.. 25%లో విద్య, నివాస సముదాయాలు వంటి కనీస సౌకర్యాలు ఉండాలి. ఈ ప్రభుత్వం 75% మిగతా వ్యాపారం చేసి, 25 శాతమే ఫార్మా వచ్చేలా చేస్తున్నారు. ఇది చట్ట ప్రకారం చెల్లదు. ఫ్యూచర్ సిటీ పేరుతో కాంగ్రెస్ కేవలం రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తోంది. మేము ప్రభుత్వంలోకి వచ్చాక ఫార్మాసిటీని తిరిగి పునరుద్ధరించి తీరుతాం. దీనివల్ల లక్షల మందికి ఉద్యోగాలు వస్తాయి. ఇప్పటికే రెండున్నరేళ్లు గడిచిపోయాయి. ఆఖరి సంవత్సరం ఎన్నికలుంటాయి. ఇప్పటికీ రేవంత్ సర్కారు ఏమీ చేయలేదు. ఫార్మాసిటీ అభివృద్ధి చెందితే భారాసకు పేరు వస్తుందని ఇలా చేస్తున్నారు' అని హరీశ్‌రావు ఆరోపించారు.

# ఏటీఎం నగదు వాహనం దొంగతనం

## నిందితుడు అరెస్టు

**హైదరాబాద్ పెన్ పవర్:**
సుల్తాన్ బజార్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఏటీఎం వద్ద నగదు రవాణా వాహనం దొంగతనం కేసును పోలీసులు 48 గంటల్లోనే ఛేదించినట్లు ఖైరతాబాద్ జోన్ డీసీపీ శిల్పవల్లి తెలిపారు. ఈ కేసులో ప్రధాన నిందితుడు షేక్ రెహమాన్ (46)ను కర్ణాటక రాష్ట్రంలోని గుల్బర్గా వద్ద అరెస్ట్ చేసి, అతని వద్ద నుంచి రూ.9,53,760 నగదు, ఒక మొబైల్ ఫోన్, ఇన్నోవా క్రిస్టా వాహనం తాళం చెవి స్వాధీనం చేసుకున్నట్లు వెల్లడించారు. బషీర్ బాగ్ లోని డిసిపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో డీసీపీ శిల్పవల్లి వివరాల ప్రకారం.. మే 19న క్లియర్డ్ సెక్యూరిటీ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్ (జూగా) సిబ్బంది వివిధ వ్యాపార సంస్థల నుంచి నగదు సేకరించి కోఠిలోని ఎస్‌బీఐ ప్రధాన శాఖకు చేరుకున్నారు. ఈ సమయంలో ఇద్దరు కస్టోడియన్లు నగదుతో బ్యాంకులోకి వెళ్లగా, గన్‌మ్యాన్ వాష్ రూమ్ కోసం వాహనం నుంచి బయటకు వెళ్లాడు. ఆ అవకాశాన్ని ఉపయోగించుకున్న క్యాష్ రవాణా చేస్తున్న డ్రైవర్ షేక్ రెహమాన్ రూ.19 లక్షల నగదు ఉన్న వాహనాన్ని తీసుకుని పరారయ్యాడు. దీనితో కస్టోడియన్ గడ్డం మల్లేష్ సుల్తాన్ బజార్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టిన పోలీసులు వాహనం కింగ్‌కోఠి జిల్లా ఆసుపత్రి సమీపంలో గుర్తిమచారు. అయితే అందులోని రెండు నగదు బ్యాగ్స్ లో ఉన్న 9.6 లక్షలను నిందితుడు తీసుకొని పారిపోయినట్లు గమనించారు. సాంకేతిక ఆధారాలు మరియు దర్యాప్తు సహాయంతో నిందితుడు గుల్బర్గాలో ఉన్నట్లు గుర్తించిన ప్రత్యేక బృందం, మే 21న గుల్బర్గా సబేరా గెస్ట్ హౌస్ వద్ద అతడిని అదుపులోకి తీసుకుని , అతని నుండి 9.5 లక్షలు స్వాధీనం చేసుకున్నట్లు పేర్కొన్నారు. ఈ కేసును ఛేదించిన సుల్తాన్ బజార్ పోలీస్ సిబ్బందిని డీసీపీ అభినందించారు.

# సైబర్ నేరగాళ్ల వలలో శిరివెళ్ల అప్రమత్తం చేస్తున్న పోలీసులు

**హైదరాబాద్ పెన్ పవర్:**
సైబర్ నేరగాళ్లు రకరకాల కుయుక్తులతో కుట్రలతో టెక్నాలజీని అడ్డుపెట్టుకొని ఇతరుల బ్యాంకు ఖాతాల నుండి నగదును సులువుగా ఈజీగా తమ ఖాతాలకు జమ చేసుకుంటున్న సంఘటనలు ఆయా బ్యాంక్ బ్రాంచ్ మేనేజర్ల నిర్లక్ష్యాన్ని అలసత్వాన్ని వేలెత్తి చూపుతున్నాయి. బ్యాంకుల్లో నగదు దాచుకున్న లావాదేవీలు జరుపుకున్న సేఫ్టీ ఉన్నట్లా లేనట్లా అని పలువురు అయోమయం వ్యక్తం చేస్తున్నారు. ఖాతాదారులు బ్యాంకు కి వెళితే సవాలక్ష డాక్యుమెంట్లు కావాలంటూ పాన్ కార్డు ఆధార్ కార్డు పాస్ బుక్ తంబు ఐరిస్ వంటి ఆధారాలు కావాలని బ్యాంకు ఖాతాదారునికి చెబుతూ లావాదేవీలలో ముప్పు తిప్పలు పెడుతున్న బ్యాంక్ మేనేజర్లు ఈ సైబర్ నేరగాళ్లకు సులువుగా ఎలా నగదు దారా దత్తం చేస్తున్నారని పలువురు ఘాటుగా విమర్శిస్తున్నారు. సిరివెళ్ల మండల కేంద్రంలోని బీజాబీర్ అను యువకుడు తను ఫోన్ పే నుండి ఇతరులకు పంపకుండానే నేరుగా తన ఖాతా నుండి నగదు డెబిట్ అయినట్లు తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు.హ సిరివెళ్ల యూనియన్ బ్యాంక్ నుండి తమ నగదు సుమారు 1 లక్ష 5 వేలు పైగా సైబర్ నేరగాళ్లు దోచేశారని ఆవేదన వ్యక్తం చేశారు సదరు విషయమై యూనియన్ బ్యాంక్ వద్దకు మేనేజర్ వద్దకు వెళ్లగా మేనేజర్ దురుసుగా అలసత్వంగా నిర్లక్ష్యంగా సమాధానం చెప్పారని వెళ్లి కంప్లైంట్ ఇచ్చుకపో ఇక్కడ నీకు సంబంధం లేదు. ఫోన్ పే వాడవద్దు అంటూ సమాధానం చెప్పినట్లు వాపోయాడు ఫోన్ పే వాడుతున్నప్పటికీ బ్యాంకు నుండి నగదు ఎలా జమ అయ్యింది ఎక్కడికి వెళ్ళింది ఏ ఖాతాలో ఉన్నది అని అడిగితే సదరు బ్రాంచ్ మేనేజర్ నిర్లక్ష్యపు సమాధానం చెప్పారని అన్నారు తమ ఖాతా నుండి నగదు డెబిట్ క్రెడిట్ కాకుండా హోల్డ్ లో పెట్టాల్సిన బ్యాంకు మేనేజర్ అలసత్వపు సమాధానంతో నష్టపోయిన ఖాతాదారునికి మరింత నష్టపోయే విధంగా సమాధానం చెబుతున్నారని అన్నారు సదరు సైబర్ క్రైమ్ నేరగాళ్లకు చిక్కినటువంటి జాబి సిరివెళ్ల పోలీస్ స్టేషన్లో సైబర్ క్రైమ్ పోలీసులకు సమాచారం అందించినట్లు తెలిపారు ఈ సందర్భంగా జావిద్ మాట్లాడుతూ తాను ట్రాక్టర్ ద్వారా వ్యవసాయం చేస్తున్నానని ఒక రైతు కష్టార్జితాన్ని ఒక బ్రాంచ్ నుండి మరొక ఖాతాకు బదిలీ అవుతుంటే బ్రాంచి మేనేజర్ ఏం చేస్తున్నారని బ్రాంచ్లో సెక్యూరిటీ లేదా అని ప్రశ్నించారు ప్రస్తుతం సిరివెళ్ల మండల వ్యాప్తంగా ఏపీకే ఆప్ లో సోషల్ మీడియాలో హల్చల్ చేస్తున్నాయని వాటిపై క్లిక్ చేసి ఆర్థిక నష్టాలు చెవి చూడరాదని జావిద్ మండల ప్రజలకు తెలియజేశారు

సైబర్ నేరగాళ్లు దోచేసిన సొమ్మును రికవరీ చేసి న్యాయం చేయాలని అధికారులను జావిద్ కోరారు.

# బీఆర్ఎస్ సభ్యత్వ నమోదు కోసం ఇన్‌ఛార్జిల నియామకం

**హైదరాబాద్ పెన్ పవర్:** బీఆర్ఎస్ పార్టీ సభ్యత్వ నమోదు కోసం అధినేత కేసీఆర్ ఇన్‌ఛార్జిలను ప్రకటించారు. డిజిటల్ ప్రక్రియలో బీఆర్ఎస్ సభ్యత్వ నమోదు జరగనుంది.119 నియోజకవర్గాలకు ఇన్‌ఛార్జిలను బీఆర్ఎస్ అధినేత నియమించారు. నియోజకవర్గాల ఇన్‌ఛార్జిలకు తెలంగాణ భవన్‌లో ఐటీ నిపుణులతో డిజిటల్ శిక్షణ ఇవ్వనున్నారు. సభ్యత్వ నమోదు కోసం డిజిటల్ యాప్‌ను రూపొందించారు. తెలంగాణ భవన్‌లో శిక్షణ తర్వాత..పార్టీ జిల్లా కార్యాలయాల్లో పార్టీ ప్రధాన కార్యదర్శులు, నియోజకవర్గాల ఇన్‌ఛార్జిల ఆధ్వర్యంలో శిక్షణ శిబిరాలను నిర్వహించనున్నారు.

పోలింగ్ బూత్‌కు ఇద్దరు చొప్పున వారం రోజుల పాటు శిక్షణ శిబిరాలు నిర్వహించాలని బీఆర్ఎస్ నిర్ణయించింది. డిజిటల్ సభ్యత్వ నమోదు శిక్షణ పూర్తయిన తర్వాత, సభ్యత్వ పునరుద్ధరణను బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ప్రారంభించనున్నారు.

# అన్ని వర్గాలకు ప్రయోజనం చేకూర్చడమే లక్ష్యం



**రాజన్న సిరిసిల్ల జిల్లా (మే 22) పెన్ పవర్:**
అన్ని వర్గాలకు ప్రయోజనం చేకూర్చడమే లక్ష్యంగా ప్రజా ప్రభుత్వం సంక్షేమ,అభివృద్ధి పథకాలు అమలు చేస్తుందని ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ తెలిపారు.ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా సిరిసిల్ల పట్టణ పరిధిలోని సాయి మణికంఠ ఫంక్షన్ హాల్ లో జిల్లాస్థాయి సభ జిల్లా అధికార యంత్రాంగం శుక్రవారం నిర్వహించగా,ముఖ్య అతిథిగా ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్,జిల్లా కలెక్టర్ గరిమ అగర్వాల్,ఎస్పీ మహేష్ బీ గితె తదితరులు హాజరయ్యారు.ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.జయ జయహే తెలంగాణ గీతాన్ని వినిపించారు.అనంతరం సీఎం రేవంత్ రెడ్డి సందేశాన్ని వినిపించారు.జిల్లాలో అమలు అవుతున్న సంక్షేమ,అభివృద్ధి పథకాలు,పనులపై రూపొందించిన వీడియోను ప్రదర్శించారు.ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కింద మార్చి 6వ తేదీ నుంచి వివిధ శాఖల ఆద్వర్యంలో చేపట్టిన పనులు,పురోగతి,అవగాహన సదస్సులపై పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా వివరించారు.ఇందిరా మహిళా శక్తి చీరలు,కళ్యాణ లక్ష్మి చెక్కులు,దివ్యాంగులకు బ్యాటరీ ఆపరేటెడ్ ట్రై సైకిళ్లు,ఎంపీడీఓలకు కంప్యూటర్లు,ప్రింటర్లు అందజేశారు.చేనేత జౌళి శాఖ,జిల్లా సంక్షేమ శాఖ,మెప్మా,వ్యవసాయ,ఉద్యానవన,మహిళా సంఘాలు,మత్స్య శాఖ తదితర శాఖల ఆద్వర్యంలో ఏర్పాటు చేసిన స్టాళ్లు ఆకట్టుకున్నాయి.వాటి సమాచారాన్ని సభకు వచ్చిన ప్రజలు అడిగి తెలుసుకున్నారు.ప్రభుత్వ విప్,జిల్లా కలెక్టర్,ఎస్పీ పరిశీలించారు.ఈ సందర్భంగా ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వం ఇప్పటి వరకు చేసిన అభివృద్ధి,సంక్షేమ పథకాలు ప్రజలకు తెలియజేయడం,చైతన్యపర్చడం,భవిష్యత్ ప్రణాళికలు సిద్ధం చేసే కార్యక్రమాల్లో ప్రజలను భాగస్వామ్యులను చేసేందుకు ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక అమలు చేస్తున్నదని తెలిపారు.రాష్ట్రంలో 27 నెలలుగా ప్రజా పాలన సాగుతున్నదని,అన్ని వర్గాల ప్రజలకు సహాయం అందుతుందని తెలిపారు.అన్ని గ్రామాలు,మున్సిపాలిటీల్లో కార్యక్రమాలు నిర్వహించామని,అభివృద్ధి పనుల్లో ప్రజలను భాగస్వామ్యులు చేసేందుకు ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక ప్రభుత్వం అమలు చేస్తుందని తెలిపారు.దేశానికి రోల్ మోడల్ గా తెలంగాణ నిలుస్తుందని వెల్లడించారు.ఇక్కడ అమలు చేస్తున్న పథకాలు తమిళనాడు లో 200 యూనిట్ల ఉచిత విద్యుత్ అమలు అవుతుందని,కేరళలో కూడా ఉచిత బస్సు ప్రయాణం అమలు చేస్తున్నారని పేర్కొన్నారు.మిగితా రాష్ట్రాలు కూడా ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు ప్రజలకు చేరవేస్తున్నాయని తెలిపారు.ఎస్సీల వర్గీకరణ,బీసిల జనగణన చేశామని పేర్కొన్నారు.త్వరలో అమలు చేయనున్న ఇందిరమ్మ భీమా పథకం దేశంలో,ప్రపంచంలో ఎక్కడా లేదని చెప్పారు.రాష్ట్ర ప్రభుత్వం అప్పుల్లో ఉన్నా ఇక్కడ పథకాలు అమలు చేస్తున్నామని తెలిపారు.రేషన్ కార్డు ఉన్న వారి అందరికీ సన్న బియ్యం పంపిణీ చేస్తున్నామని,రైతు రుణ మాఫీ చేశామని,రైతు భరోసా అందిస్తున్నామని వెల్లడించారు.మహిళలకు వడ్డీ లేని రుణాలు ఇస్తున్నామని తెలిపారు.

# ఉగ్ర నరసింహుని సన్నిధిలో మహా అన్నదాన కార్యక్రమం

**హుజూర్ నగర్ మే 22 పెన్ పవర్:**
ఒకపక్క భగ భగ మండుతున్న ఎండలు మరి ఒకపక్క చల్లని నరసింహుని చూడాలని తపన ఆరాటం ఈ రెండు సవాలను ఎదుర్కొంటూ భక్తులు ఎండలనీ సైతం లెక్కచేయకుండా నరసింహుని సన్నిధికి తరలివస్తున్నారు ప్రతి శుక్రవారం లాగానే భక్తులు స్వామిని దర్శించుకుని తమ కోరికలను మొక్కుబడును చెల్లించుకుంటున్నారు ఈ కార్యక్రమానికి అన్నదానం దాత. తాటి త్రినేష్ రెడ్డి కావ్య దంపతులు. హుజూర్ నగర్ వాస్తవ్యులు ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎన్నో కష్టాలతో బాధలతో ఇబ్బందులతో భక్తులు ఇంటి నుండి బయలుదేరి స్వామి వారి సన్నిధికి వచ్చాక వాటినన్నిటిని మర్చిపోయి ఎంతో సంతోషం ఇక్కడ కలుగుతుందని వారు తెలియజేశారు ఆలయ కమిటీ వారు మాట్లాడుతూ భక్తులు ఎండల్ని దృష్టిలో ఉంచుకొని తగు జాగ్రత్తలు తీసుకొని స్వామివారి సన్నిధికి రావాలని స్వామివారి కృప కు పాత్రులు కావాలని అదేవిధంగా ఆలయ అభివృద్ధికి ప్రతి ఒక్కరు తమ వంతు సహాయ సహకారాలు అందించాలని వారు తెలియజేశారు ఈ కార్యక్రమంలో ఆలయ అధ్యక్షులు శాగం రెడ్డి కృష్ణారెడ్డి ప్రధాన కార్యదర్శి పొనుగుపాటి వెంకటేశ్వరరావు కోశాధికారి గుర్రం చిన్న వెంకటరెడ్డి ఉపాధ్యక్షులు తోడేటి సర్వయ్య వీరవల్లి గురునాథం శంకరమ్మ కోటేశ్వరరావు అమరోజ్ నాగరాజ్ భక్తులు తదితరులు పాల్గొన్నారు

## ఇస్నాపూర్ మున్సిపాలిటీలో అభివృద్ధి పరుగులు

**పటాన్ చెరు, మే 22, పెన్ పవర్:** ఇస్నాపూర్ మున్సిపాలిటీ ప్రజలు ఎంతో నమ్మకంతో బిఆర్ఎస్ పార్టీకి పట్టం కట్టారని, వారి నమ్మకాన్ని వమ్ము చేయకుండా ప్రతి కాలనీలో అభివృద్ధిని పరుగులు పెట్టిస్తున్నామని పటాన్ చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. శుక్రవారం ఇస్నాపూర్ మున్సిపల్ పరిధిలోని పాశమైలారం, ఇస్నాపూర్, చిట్కుల్ వార్డులలో అంతర్గత మురుగునీటి కాలువలు, సిసి రోడ్ల నిర్మాణ పనులకు పాలకవర్గం సభ్యులతో కలిసి శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇస్నాపూర్ మున్సిపల్ పరిధిలోని ప్రతి వార్డు శరవేగంగా అభివృద్ధి చెందుతుందని తెలిపారు. పారిశ్రామిక వాడగా ఉండడంతో పెద్ద ఎత్తున ప్రజలు ఉపాధి పొందుతూ ఇక్కడే స్థిర నివాసం ఏర్పరచుకుంటున్నారని పేర్కొన్నారు. ఇందుకు అనుగుణంగా ప్రతి కాలనీలో మౌలిక వసతుల కల్పనకు ప్రణాళికలు రూపొందించినట్లు తెలిపారు. ప్రభుత్వ సహకారం, పరిశ్రమల సిఎస్ఆర్ నిధులతో అభివృద్ధి పనులకు నిధులు కేటాయిస్తున్నామని తెలిపారు. అభివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ సుమలత, మాజీ ఎంపీపీ శ్రీశైలం యాదవ్, సీనియర్ నాయకులు, కౌన్సిలర్ పాండు, మాజీ ఎంపీటీసీ నరేందర్ రెడ్డి, ఆయా వార్డుల కౌన్సిలర్లు మమత, వెంకటేష్, ఆంజనేయులు, రాహుల్ రెడ్డి, ఈశ్వరమ్మ, కిషోర్ రెడ్డి, మంజుల, సంధ్య నవీన్ రెడ్డి, నరేందర్ రెడ్డి, లత, అరుణ్, రాజు, కో ఆప్షన్ సభ్యులు విష్ణువర్ధన్ రెడ్డి, నిజాముద్దీన్ బాబా, సోనియా రాజు, ఆసియా బేగం, తదితరులు పాల్గొన్నారు.

# అల్లాడుతున్న ఉత్తర తెలంగాణ



**అదిలాబాద్, మే 22, పెన్ పవర్:** తెలంగాణ రాష్ట్రంలో భానుడు భగభగలాడుతున్నాడు. గత కొన్ని రోజులుగా పెరుగుతున్న ఎండల తీవ్రత ప్రస్తుతం పతాక స్థాయికి చేరుకుంది. రాష్ట్రవ్యాప్తంగా ఉష్ణోగ్రతలు సాధారణం కంటే 4 డిగ్రీల వరకు అధికంగా నమోదు అవుతుండటంతో జనం ఇబ్బంది పడుతున్నారు. పరిస్థితి తీవ్రతను గమనించిన హైదరాబాద్ వాతావరణ కేంద్రం పలు జిల్లాలకు రెడ్ అలర్ట్ జారీ చేస్తూ హెచ్చరికలు చేసింది. రాష్ట్రంలో మంగళవారం నాటి వాతావరణ గణాంకాలు భయం గొల్పుతున్నాయి. జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండల ఐలాపూర్‌లో 45.9 డిగ్రీల సెల్సియస్ గరిష్ట ఉష్ణోగ్రత నమోదు అయ్యింది. గత ఏడాదితో పోలిస్తే ఈసారి ఎండల తీవ్రత చాలా ముందుగానే పెరిగింది. 2025 మే 19న రాష్ట్రంలో గరిష్ట ఉష్ణోగ్రత 41.9 డిగ్రీలు ఉండగా, ఈ ఏడాది అదే సమయానికి 45.9 డిగ్రీలకు చేరుకోవడం వాతావరణ మార్పుల తీవ్రతకు అద్దం పడుతోంది. నిజామాబాద్, నిర్మల్, జగిత్యాల వంటి ఉత్తర తెలంగాణ జిల్లాల్లో వడగాలుల ప్రభావం అత్యంత తీవ్రంగా ఉంది. రాష్ట్రవ్యాప్తంగా 12 జిల్లాల్లో ఉష్ణోగ్రతలు 45 డిగ్రీలు మార్కును దాటేశాయి. హైదరాబాద్‌లో వేడి తీవ్రం 43 డిగ్రీలుగా నమోదు అయ్యింది. తీవ్రమైన ఎండల కారణంగా రాష్ట్రంలో విషాద ఛాయలు అలముకున్నాయి. మంగళవారం వడ దెబ్బకు గురైన నలుగురు వ్యక్తులు మరణించారు. రాజన్న సిరిసిల్ల జిల్లా పెద్దూరుకు చెందిన రాచర్ల రాజు అనే రైతు మరణించాడు. వికారాబాద్ జిల్లా తాండూర్ మండలం అంతారానికి చెందిన శామ్యూల్ అనే కార్మికుడు, ఆదిలాబాద్ జిల్లా ఉట్నూర్ మండలం మత్తడిగూడకు చెందిన లచ్చు అనే వృద్ధురాలు, శాంతినగర్‌కు చెందిన బిరుదుల కిరణ్ కుమార్ వడదెబ్బకు ప్రాణాలు వదిలేశారు. గాలిలో తేమ శాతం గణనీయంగా పడిపోవడం ఈ తీవ్రమైన వేడికి ప్రధాన కారణంగా వాతావరణ నిపుణులు చెబుతున్నారు. ప్రస్తుతం రాష్ట్రవ్యాప్తంగా గాలిలో తేమ 50 శాతం లోపు మాత్రమే ఉంటోంది. సాధారణంగా రాత్రివేళల్లో వచ్చే చల్లని గాలులు కూడా ఇప్పుడు వీయకపోవడం వల్ల రాత్రిపూట కూడా ఉక్కపోతతో ప్రజలు ఇబ్బంది పడతున్నారు. ముఖ్యంగా హైదరాబాద్ వంటి మహానగరాల్లో కాలుష్యం ఎక్కువగా ఉన్న ప్రాంతాల్లో వేడి ప్రభావం మరింత ఎక్కువగా ఉంటోంది. రానున్న రెండు రోజుల్లో ఉష్ణోగ్రతలు 46 నుంచి 47 డిగ్రీల మధ్య నమోదు అయ్యే ఛాన్స్ ఉండటంతో వాతావరణ శాఖ కొన్ని జిల్లాలకు రెడ్ అలర్ట్ జారీ చేసింది. ఖమ్మం, సూర్యాపేట, నల్గొండ, భద్రాద్రి కొత్తగూడెం, ములుగు, వరంగల్, హన్మకొండ, జయశంకర్ భూపాలపల్లి, మంచిర్యాల, ఆసిఫాబాద్, పెద్దపల్లి, కరీంనగర్, జగిత్యాల. ఈ ప్రాంతాల్లో మధ్యాహ్నం వేళ జనం బయటకు రావడం ప్రాణాపాయమని అధికారులు హెచ్చరించారు. ఒకవైపు ఎండలు మండుతుంటే, మరోవైపు మంగళవారం రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో గాలి వాన బీభత్సం సృష్టించింది. మెదక్, సిద్ధిపేట జిల్లాల్లో అకాల వర్షం కురిసింది. భారీగా వీచిన గాలులు కారణంగా చెట్లు విరిగిపడం, ఇళ్ల రేకులు ఎగిరిపోవడం జరిగింది. కొన్ని ప్రాంతాల్లో ఆస్తి నష్టం పంట నష్టం కూడా జరిగింది. రానున్న 3–4 రోజుల పాటు ఈ ఎండల తీవ్రత ఇలాగే కొనసాగే అవకాశం ఉంది. అందుకే ప్రజలు ప్రభుత్వ ఆదేశాలను పాటిస్తూ క్షేమంగా ఉండాలని సూచిస్తున్నారు.

**ఒక వైపు ఎండ.. మరో వైపు ఉక్కపోత..**

సూర్యభగవానుడు నరసింహ అవతారమెత్తాడు.. ప్రజలపై సూర్యాగ్రరూపం చూపిస్తున్నాడు.. మునుపెన్నడూ లేని విధంగా భూమి పై ఆక్రోశంతో అగ్నిఘోలం చూపిస్తున్నట్లు మంటలు మండిస్తున్నాడు.. ప్రజలు ఊహించిన దానికంటే ఎక్కువ ఈ ఏడాది బానుడు భగభగమండిపోతున్నాడు. గత నాలుగు రోజులుగా భానుడి ప్రతాపానికి ప్రజలు బెంబేలెత్తుతున్నారు. దీంతో తెల్లవారుజామున నుంచి ఎండ తన ప్రభావం చూపిస్తోంది. మధ్యాహ్నం 12గంటల నుంచి అగ్ని గోళంను తలపిస్తోంది.

ఈ ఏడాది రికార్డు స్థాయిలో ఎండలు మండిపోతున్నాయి. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో 48డిగ్రీల ఉష్ణోగ్రతలతో బానుడు తన ప్రతాపాన్ని చూపిస్తున్నాడు. గతేడాది 40డిగ్రీలతో ఆగిపోయిన ఎండలు, ఈ ఏడాది ఉగ్ర రూపాన్ని చూపిస్తున్నాయి. ఖమ్మం పట్టణం లో 44 డిగ్రీల నుండి 46 డిగ్రీల వరకు ఉష్ణోగ్రత నమోదవుతుంది.ఒక వైపు ఎండ, మరో వైపు ఉక్కపోత ప్రజలను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తోంది. ఉదయం 7గంటల నుంచి రాత్రి 6గంటల వరకు ఎండు తీవ్రత ఎక్కువగా ఉండగా, 24గంటల పాటు ఉక్కపోతతో జనం ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు. రోజంతా చెమటలతో అల్లాడిపోతున్నారు. ప్రజలు, చిరు వ్యాపారులు, ముఖ్యంగా డ్రైవర్లు బెంబెలెత్తు తున్నారు. ఎండు, ఉక్కపోతకు కూలర్లు, ఏసీలు పనిచేయడం లేదు. ఎండ తీవ్రతకు ప్రజలు వణికిపోతున్నారు. ఉదయం 10 గంటలకు రోడ్లు కాళీ అవుతున్నవి. వీధి వ్యాపారాలు వారి వారి వ్యాపారాన్ని బంద్ చేసి, వారి వ్యాపార సామాగ్రికి జాబు కాగితాలతో కప్పి ఇళ్లకు వెళ్తున్నారు. రోడ్లన్నీ 10 గంటలకే ఖాళీ అవుతుండటముతో కొన్ని షాప్ ల వారు కూడా 11 గంటలకు షాప్ లను బంద్ చేసి ఇంటికి వెళ్తున్నారు. చిన్న పిల్లలు, పెద్ద వారు ఈ వేడి గాలులకు, ఊక్క పోతకి తట్టుకోలేక పోతున్నారు.సాయంత్రం 7 గంటలకు కూడా వేడి గాలులు తగ్గడం లేదు. ఇక బిల్డింగ్ కార్మికులు, రోజు వారి పనులు చేసికొనే వారి పరిస్థితి అత్యంత దారుణం. గతంలో కూడా మేము బిల్డింగ్ పనులు చేసాము, కానీ ఎన్నడూ ఇంత వేడి చూడలేదు అని అంటున్నారు. రెక్కాడితే కానీ డొక్కాడని మాకు ఇంట్లో వుంటే పూట ఎలా గడుస్తుందని రోజు వారి పనులు చేయనుకోనే వారు బిల్డింగ్ కార్మికులు అంటున్నారు.ఉదయం నుండి రాత్రి వరకు వుండి అమ్ముకొంటేనే మా ఇల్లు గడుస్తవి, ఈ ఎండల వలన 10 గంటలకే ఇళ్లకు వెళ్లి మళ్ళీ సాయంత్రం వస్తున్నాము, మా వ్యాపారాలు సగానికి సగం తగ్గావని, రెండు సార్లు ఇళ్లకు వెళ్ళటంతో ఖర్చులు కూడా పెరిగావని వీధి వ్యాపారాలు చెబుతున్నారు.

**ప్రభుత్వం హెచ్చరిక**

ఎండల తీవ్రత మరింత ఎక్కువ అయ్యే అవకాశం ఉందని ప్రజలెవ్వరు బయటకు రావోద్దని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు హెచ్చరిస్తున్నాయి. రాబోయే రోజుల్లో మరింత ఎండల తీవ్రత పెరిగే అవకాశం ఉందని, అవసరముంటేనే బయటకు రావాలని అధికారులు చెబుతున్నారు. తగిన జాగ్రత్తలు పాటించాలని వైద్యులు సూచిస్తున్నారు. మధ్యాహ్నం 12గంటల నుంచి సాయంత్రం 4గంటల వరకు ఇంట్లో నుంచి బయటకు వెళ్ళవద్దని ప్రభుత్వం ప్రజలను హెచ్చరించింది. ఊరి ప్రయాణాలు రద్దు చేసుకోవాలని సూచించారు. అయితే ఎండలు తగ్గాలని ప్రజలు దేవుడ్ని జనం ప్రార్థిస్తున్నారు.. మరీ రాబోయే రోజుల్లో ఎండ తీవ్రత పెరుగుతుందా..,? తగ్గుతుందా..? వేచి చూడాల్సిందే..?

# డెలివరీ పేరిట కాల్ ఫార్వర్డింగ్ మోసాలు..

**హైదరాబాద్, మే 22, పెన్ పవర్:**

ఆన్‌లైన్ షాపర్లే టార్గెట్‌గా సైబర్ నేరగాళ్లు సరికొత్త పంథాలో విరుచుకుపడుతున్నారు. ఓటీపీలు చెప్పడం, లింకులు క్లిక్ చేయడం వంటి వాటిపై ప్రజల్లో అవగాహన పెరగడంతో సైబర్ నేరగాళ్లు మోసాలకు సరికొత్త మార్గాలను ఎంచుకుంటున్నారు. ప్రస్తుతం కొరియర్ డెలివరీల పేరిట, కాల్ ఫార్వర్డింగ్ కోడ్‌ల ద్వారా , ఉచితంగా ఫోన్లు పంపిస్తూ ప్రజల సొమ్మును దోచేస్తున్నట్లు సైబర్ క్రైమ్ పోలీసులు హెచ్చరిస్తున్నారు.నేరగాళ్లు ప్రముఖ ఈ–కామర్స్ సంస్థల డెలివరీ బాయ్స్‌గా లేదా ప్రైవేటు కొరియర్ కంపెనీల ప్రతినిధులుగా ఫోన్ చేస్తారు. బాధితుల పేరు, చిరునామా ముందే సేకరించి, వాటిని సరిచూసుకుంటూ నమ్మిస్తారు. మీ పేరు మీద ఒక కొరియర్ వచ్చిందని, ఎలాంటి బుకింగ్ చేయలేదని చెబితే పొరపాటున వచ్చి ఉండొచ్చని నమ్మిస్తారు.ఆ ఆర్డర్‌ను రద్దు చేయడానికి లేదా చిరునామా ధృవీకరణ కోసం ఫోన్‌లో లి21లి ఫోన్ నంబరు హ్యాష్ (ఌ) డయల్ చేయాలని కోరతారు. అలా డయల్ చేయగానే బాధితుల ఫోన్‌కు వచ్చే కాల్స్, ఓటీపీలు, వాట్సాప్ వెరిఫికేషన్ కోడ్‌లు పూర్తిగా సైబర్ నేరగాళ్లకు ఫార్వర్డ్ అయిపోతాయి. దీనిని ఆసరాగా చేసుకుని బ్యాంక్ ఖాతాల నుండి డబ్బును కాజేస్తున్నారు.టెలికాం శాఖ (డీవోటీ) లేదా వివిధ బ్యాంకుల క్రెడిట్ కార్డు విభాగం ప్రతినిధులమంటూ ఫోన్ చేసి, సిమ్ కార్డు తనిఖీ చేసుకోకపోతే సేవలు నిలిచిపోతాయని బెదిరిస్తారు. తనిఖీ కోసం అడిగితే నేరుగా ఇంటికే కొరియర్ ద్వారా ఒక ఫోన్‌ను పంపిస్తారు. ఆ ఫోన్లలో ముందస్తుగానే ప్రమాదకరమైన మాల్వేర్‌ను ఇన్‌స్టాల్ చేసి ఉంచుతారు. బాధితులు ఆ ఫోన్లలో తమ సిమ్ కార్డు వేయగానే బ్యాంకింగ్ ఓటీపీలన్నీ నేరగాళ్లకు చేరిపోతాయి. ఇలా ఢిల్లీ, చెన్నై, బెంగళూరు నగరాల్లో భారీ మోసాలకు పాల్పడ్డారు. ఢిల్లీ నుండి వచ్చిన ఒక ఫోన్‌లో సిమ్ కార్డు వేయగానే ఒక బాధితుడు ఏకంగా 77 లక్షల రూపాయలు కోల్పోవడం గమనార్హం.మనం బుక్ చేయకుండా కొరియర్ ద్వారా ఏదైనా వస్తువు లేదా ఫోన్ వస్తే ఎట్టి పరిస్థితుల్లోనూ నమ్మవద్దని సైబరాబాద్ సైబర్ క్రైమ్ డీసీపీ సాయి మనోహర్ స్పష్టం చేశారు. గుర్తు తెలియని వ్యక్తులతో ఫోన్లలో బ్యాంకింగ్ వివరాలు పంచుకోవద్దని, ఆర్డర్ లేదా తనిఖీల పేరిట వచ్చే అనుమానాస్పద కాల్స్ పట్ల అప్రమత్తంగా ఉండాలని ఆయన ప్రజలను కోరారు

# ఏడుపాయల.... అవస్థల పాలిలా..

**మెదక్, మే 22, పెన్ పవర్:**

పేరు గొప్ప ఊరు దిబ్బ అన్న చందంగా తయారైంది ఏడుపాయల పరిస్థితి. పాలకవర్గం లేకపోవడంతో కూడా వసతులను పట్టించుకునే వారు కరవయ్యారని చెప్పవచ్చు. ఆదివారాలు, ఇతర సెలవు రోజుల్లో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచే కాకుండా పొరుగు జిల్లాలు, ప్రధానంగా జంట నగరాల నుంచి, పొరుగున ఉన్న కర్ణాటక, మహారాష్ట్ర నుంచి వేలాదిభక్తులు ఏడుపాయల వన దుర్గామాత దర్శనానికి తరలి వస్తారు.దేశంలోనే రెండో వనదుర్గా మాత ఆలయం. రాష్ట్రవ్యాప్త గుర్తింపు ఉన్న ప్రసిద్ధ పుణ్యక్షేత్రం ఏడుపాయల వన దుర్గామాత ఆలయం. జంటనగర వాసులు, పొరుగు రాష్ట్రాల వారిని ఆకర్షిస్తున్న పర్యాటక కేంద్రం. ఏడాది పొడవునా భక్తులతో కిటకిటలాడే ప్రాంగణం. ఏటా రూ. కోట్లలో సమకూరే ఆదాయం. అలాగైతే అక్కడ అన్ని వసతులు బాగుంటాయని, సందర్శకులకు ఏ ఇబ్బంది ఉండదని అనుకుంటే మాత్రం పొరపడినట్లే.వచ్చిన భక్తులు మంజీరా నదీపాయల్లో పుణ్యస్నానాలు చేసి అమ్మవారిని దర్శించుకోవడం ఆనవాయితీ. నది పాయల్లో ఉన్న నీరు ఎక్కువ రోజులు కావడంతో కలుషితమయ్యాయి. దీంతో చేసేదేమీ లేక భక్తులు ఆ మురుగునీటిలోనే స్నానాలు ఆచరిస్తున్నారు. జల్లు స్నానాలు ఏర్పాటు చేస్తే కొంతమేర ఉపశమనం ఉన్నా అధికారులు ఆ ఆలోచన కూడా చేయడం లేదని భక్తులు మండిపడుతున్నారు. అంతేగాక

ఆ నీటిలోనే పాత దుస్తులు, చెత్తాచెదారం పేరుకుపోయి దుర్గంధభరితంగా మారింది. ముఖ్యంగా పుణ్య స్థానమాచరించిన అనంతరం మహిళా భక్తులు దుస్తులు మార్చుకునేందుకు గదులు లేకపోవడంతో వారు అసౌకర్యానికి గురవుతున్నారు.శౌచాలయాలు నిర్మించి వినియోగంలోకి తీసుకు రాకపోవడంతో భక్తులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. మాఘ అమావాస్య, మహాశివరాత్రి పర్వదినాన నిర్వహించే జాతర ఉత్సవాలకు తాత్కాలికంగా మరుగుదొడ్లు నిర్మించి చేతులు దులుపుకుంటారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి ఏడుపాయల్లో నెలకొన్న సమస్యల పరిష్కారానికి తగు చర్యలు తీసుకోవాలని భక్తులు కోరుతున్నారు.సమస్యలను గుర్తించి, పరిశీలించి పరిష్కారానికి కృషి చేస్తాం. మహిళలు దుస్తులు మార్చుకునే రేకుల గదులను స్నాన ఘట్టాల వద్ద ఏర్పాటు చేస్తాం. జల్లు స్నానాలు, మరుగుదొడ్లను సైతం వినియోగంలోకి తీసుకువచ్చేందుకు చర్యలు చేపడతాం. భక్తులకు ఇబ్బందులు కలగకుండా చూస్తాం.

# హైదరాబాద్ లో కోపైలట్ 365

**హైదరాబాద్ మే 22, పెన్ పవర్:** మైక్రోసాఫ్ట్ సంస్థ భారతదేశంలో తన క్లౌడ్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ మౌలిక సదుపాయాలను భారీగా విస్తరిస్తోంది. ఇందులో భాగంగా ఇప్పటికే విశాఖపట్నంలో ఒక డేటా సెంటర్ ను ఏర్పాటు చేసేందుకు అంగీకారం తెలిపిన ఐటీ దిగ్గజం, ఇప్పుడు తెలంగాణ రాజధాని హైదరాబాద్‌లో మరో ప్రతిష్టాత్మక డేటా సెంటర్ నిర్మాణానికి నడుం బిగించింది. ఆసియా ఖండంలోనే మైక్రోసాఫ్ట్ పెడుతున్న అతిపెద్ద పెట్టుబడిగా ఇది నిలవనుంది.గత సంవత్సరం డిసెంబర్‌లో మైక్రోసాఫ్ట్ సీఈఓ సత్య నాదెళ్ల తన భారత ఏఐ పర్యటనలో భాగంగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీని కలుసుకున్నారు. ఈ సందర్భంగా దేశవ్యాప్తంగా తమ ఉనికిని, సాంకేతిక సామర్థ్యాన్ని మరింత విస్తరించడానికి రాబోయే నాలుగేళ్లలో కంపెనీ ఏకంగా 17.5 బిలియన్ డాలర్ల భారీ పెట్టుబడి పెట్టనున్నట్లు ప్రకటించారు. ఇందులో భాగంగా హైదరాబాద్ లో డాటా సెంటర్ ఏర్పాటు చేయనున్నారు.అయితే 2026 మధ్య నాటికి ఈ కొత్త డేటా సెంటర్‌ను ప్రారంభించే అవకాశం ఉందని, దీనితో భారతదేశంలోనే మైక్రోసాఫ్ట్ అతిపెద్ద హైపర్‌స్కేల్ ఉనికిని కలిగి ఉంటుందని సత్య నాదెళ్ల స్పష్టం చేశారు.భారతదేశంలో మైక్రోసాఫ్ట్ అజూర్ క్లౌడ్ సేవలతో పాటు, వారి సరికొత్త ఏఐ అసిస్టెంట్ 'కోపైలట్ 365' కి విపరీతమైన డిమాండ్ ఏర్పడింది. నెలకు సుమారు 30 డాలర్ల ధర కలిగిన ఈ అధునాతన ఏఐ సహాయకుడిని వినియోగించుకోవడానికి భారతీయ కార్పొరేట్ రంగం ఎంతో ఆసక్తి చూపిస్తోంది. ఈ నేపథ్యంలోనే ఆసియా వ్యాప్తంగా మైక్రోసాఫ్ట్ కేటాయించిన భారీ పెట్టుబడిలో సింహభాగం నేరుగా ఈ హైదరాబాద్ డేటా సెంటర్ నిర్మాణానికే తరలిరావడం విశేషం.

హైదరాబాద్‌లో ఏర్పాటు కాబోతున్న ఈ డేటా సెంటర్ ప్రధానంగా భారతదేశంలోని ప్రముఖ ఐటీ దిగ్గజాల ఏఐ సేవల అవసరాలను తీర్చడమే లక్ష్యంగా పెట్టుకుంది.ప్రస్తుతం ఇన్ఫోసిస్, కాగ్నిజెంట్, టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ వంటి ప్రధాన కంపెనీల్లో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ సేవల కోసం డిమాండ్ రోజురోజుకూ పెరుగుతోంది. సమాచారం ప్రకారం.. ఈ టాప్ ఐటీ కంపెనీలలో ప్రతి ఒక్కటి ఇప్పటికే సుమారు 50,000 కోపైలట్ లైసెన్సులను కలిగి ఉన్నాయి. ఈ భారీ డిమాండ్‌కు అనుగుణంగా అత్యంత వేగవంతమైన, సురక్షితమైన క్లౌడ్ మౌలిక సదుపాయాలను అందించడంలో హైదరాబాద్ డేటా సెంటర్ కీలక పాత్ర పోషించనుంది.

# ల్యాండ్ బ్యాంక్ ఎక్కడ...

**హైదరాబాద్, మే 22, పెన్ పవర్:** ప్రభుత్వ స్థలాల పరిరక్షణ కోసం ఉద్దేశించిన 'ల్యాండ్‌బ్యాంక్' యాప్ రూపకల్పనలో తీవ్ర ఆలస్యం జరుగుతోంది. హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్ జిల్లాల్లోని ప్రభుత్వ భూముల వివరాలన్నింటినీ ఒకే చోట భద్రపరిచేందుకు రెండేళ్ల క్రితమే ఉన్నతాధికారులు నిర్ణయం తీసుకున్నారు. ఈ యాప్ బాధ్యతలను తొలుత సీజీజీ (సెంటర్ ఫర్ గుడ్ గవర్నెన్స్) కి అప్పగించినప్పటికీ, ఆ తర్వాత మరో సంస్థ ఈ ప్రత్యేక యాప్‌ను రూపొందిస్తామని ముందుకు వచ్చింది.ప్రభుత్వ ఆధీనంలో ఉన్న ఖాళీ స్థలాలు, క్వార్టర్స్, వివిధ శాఖలకు కేటాయించిన భూములు, అలాగే కోర్టు వివాదాల్లో ఉన్న స్థలాల వివరాలను యాప్‌లో పొందుపరిచే ప్రక్రియ ఏడాది క్రితమే ప్రారంభమైనప్పటికీ ఇప్పటికీ పూర్తి కాలేదు. హైదరాబాద్‌లో ఈ ప్రాజెక్ట్ విజయవంతమైతే, రంగారెడ్డి, మేడ్చల్ జిల్లాల్లో కూడా అమలు చేయాలని భావించినా, యాప్ ఇంకా అందుబాటులోకి రాకపోవడంతో ప్రక్రియ నిలిచిపోయింది.ప్రభుత్వ భూములను యాప్‌లో నమోదు చేసే సమయంలో బహుభుజి, జియో కోఆర్డినేట్ల పద్ధతిని ఉపయోగించాలని నిపుణులు సూచించారు. దీనివల్ల ఒక్క అంగుళం భూమి కూడా కొలతల్లో తేడా రాకుండా రికార్డవుతుంది. ఎవరైనా ప్రభుత్వ స్థలాలను ఆక్రమించడానికి ప్రయత్నిస్తే జియో కోఆర్డినేట్ల ద్వారా అధికారులకు సమాచారం అందుతుంది. క్షేత్రస్థాయి ఫోటోలు, మార్పుల వివరాలు కోర్టుల్లో బలమైన సాక్ష్యాధారాలుగా ఉపయోగపడతాయి.హైదరాబాద్ జిల్లాలోని నిరుపయోగంగా ఉన్న ప్రభుత్వ భూములు, గృహ సముదాయాలను జియో ట్యాగింగ్ ద్వారా ఫోటోలు తీసి ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేయడంపై రెవెన్యూ అధికారులకు ఇప్పటికే శిక్షణ ఇచ్చారు. ప్రతి మండలం పరిధిలోని వివరాలను డిజిటల్ పద్ధతిలోకి మార్చి, జిల్లా మొత్తానికి ఒక మ్యాప్ సిద్ధం చేయాలని భావించారు. అయితే అధికారులకు శిక్షణ పూర్తయినప్పటికీ, యాప్ ఇంకా అందుబాటులోకి రాకపోవడంతో ఆ శిక్షణ అంతా ప్రస్తుతం వృథాగా మారింది.

# అర్ధరాత్రి వేళ నిఘా మరింత పటిష్టం : జిల్లా ఎస్పీ అశోక్ కుమార్

**జగిత్యాల: పెన్ పవర్:** జిల్లాలో శాంతిభద్రతల పరిరక్షణకు రాత్రి వేళ నిఘాను మరింత బలోపేతం చేస్తున్నట్లు జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ తెలిపారు. అసాంఘిక కార్యకలాపాలు, చట్టవ్యతిరేక చర్యలు, దొంగతనాలు తదితర ఘటనలను అరికట్టేందుకు బ్లూ కోల్ట్స్, పెట్రోకార్ వాహనాలతో నిరంతర గస్తీ నిర్వహించడంతో పాటు నైట్ బీట్ వ్యవస్థను మరింత సమర్థవంతంగా అమలు చేస్తున్నట్లు పేర్కొన్నారు.

ఈ నేపథ్యంలో నిన్న అర్ధరాత్రి ఒంటి గంట సమయంలో జిల్లా ఎస్పీ జగిత్యాల, కోరుట్ల, మేడిపల్లి ప్రాంతాల్లో ఆకస్మికంగా పర్యటించి పెట్రోలింగ్ విధానాన్ని స్వయంగా పరిశీలించారు. విధుల్లో ఉన్న పోలీసు సిబ్బందితో మాట్లాడి పలు సూచనలు చేశారు. రాత్రి వేళల్లో అనుమానాస్పద వ్యక్తులు, వాహనాలపై ప్రత్యేక నిఘా ఉంచాలని, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అప్రమత్తంగా విధులు నిర్వహించాలని ఆదేశించారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ... రాత్రి సమయంలో సమర్థవంతమైన పెట్రోలింగ్ నిర్వహించడం ద్వారా ప్రజల్లో భద్రతాభావం పెంపొందించడమే జిల్లా పోలీసుల ప్రధాన లక్ష్యమన్నారు. సమయానుకూలంగా స్పందిస్తూ నేరాలకు ముందుగానే అడ్డుకట్ట వేయవచ్చని తెలిపారు. ముఖ్యంగా దొంగతనాలు, అసాంఘిక కార్యకలాపాలు, చట్టవ్యతిరేక చర్యలను నియంత్రించేందుకు రాత్రి నిఘాను మరింత పటిష్టం చేశామని పేర్కొన్నారు.జిల్లాలో ప్రజలు ప్రశాంత వాతావరణంలో జీవించేందుకు అన్ని రకాల భద్రతా చర్యలు తీసుకుంటున్నామని, ఎలాంటి అనుమానాస్పద ఘటనలు గమనించినా వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని జిల్లా ఎస్పీ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

# రేవంత్, బండి సంజయ్ ఇద్దరూ తోడు దొంగలే..



**హైదరాబాద్: పెన్ పవర్:** ఒక మైనర్ బాలికపై ఘోరమైన అఘాయిత్యం జరిగితే.. కంప్లైంట్ తీసుకోవడానికి కూడా నిరాకరించిన ఈ రాష్ట్ర హోంమంత్రి (ముఖ్యమంత్రి) రేవంత్ రెడ్డికి అసలు బుర్ర ఉందా అని బీఆరెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ప్రశ్నించారు. శుక్రవారం నాడు అయన మీడియాతో మాట్లాడారు. ఒక పోక్సో నిందితుడిని పట్టుకోవాల్సింది పోయి.. 9 రోజులు రాచమర్యాదలు చేసి కాపాడిన వెధవలు ఎవరు? రేవంత్ రెడ్డి, బండి సంజయ్ ఇద్దరూ తోడుదొంగల మాదిరిగా మారి కేసును పక్కదారి పట్టించాలని చూస్తున్నారని అన్నారు.

హైకోర్టు బెయిల్ నిరాకరించడంతో, దిక్కులేక చివరకు నిందితుడు లొంగిపోవాల్సి వచ్చింది. ఇప్పుడు మీ ఇద్దరి డ్రామాలు, అరెస్ట్ నాటకాలు ఎవరూ నమ్మరు. ఈ రాష్ట్రంలో ఆడబిడ్డలందరూ మీ మొహం మీద ఉమ్మృతున్నారు. ఈ సిగ్గులేని కాంగ్రెస్ ప్రభుత్వానికి, తోడుదొంగల రాజకీయాలకు త్వరలోనే ప్రజలు బుద్ధి చెప్తారని అన్నారు.

# బీఆర్ఎస్ ప్రభుత్వం వచ్చిన వెంటనే ఫ్యూచర్ సిటీని రద్దు చేస్తాం

**హైదరాబాద్ పెన్ పవర్:**

బీఆర్ఎస్ ప్రభుత్వం వచ్చిన వెంటనే ఫ్యూచర్ సిటీని రద్దు చేస్తామిన మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్ రావు అన్నారు. ఫార్మా సిటీకే కేంద్ర పర్యావరణ శాఖ అనుమతి ఇచ్చింది. డీవియేషన్ ఉంటే రైతుల భూములు వెనక్కి ఇవ్వాలని పార్లమెంట్ చట్టంలో ఉంది. హై కోర్టులో ఈ మధ్య ఒక కేసులో తాము ఫార్మా సిటీని కంటిన్యూ చేస్తున్నామని రేవంత్ ప్రభుత్వం చెప్పింది. రేవంత్ ప్రభుత్వం కేవలం డ్రామా మాత్రమే చేస్తుంది. ఫార్మా సిటీ వస్తే దానికి అనుబంధంగా కనీస సౌకర్యాలు ఎడ్యుకేషన్, హౌసింగ్ రావాలి. 75 శాతం ఫార్మా సిటీ ఉండి, 25 శాతం మిగతావి ఉండాలి. కానీ 75 శాతం మిగతా వ్యాపారం, కేవలం 25 శాతమే ఫార్మా వచ్చేలా చేస్తున్నారు.. ఇది చట్ట ప్రకారం చెల్లదు. కాంగ్రెస్ ప్రభుత్వం ఫ్యూచర్ సిటీ పేరుతో కేవలం రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తోంది. మేము ప్రభుత్వంలోకి వచ్చాక ఫ్యూచర్ సిటీని 100 శాతం రద్దు చేస్తాం. ఫార్మా సిటీని రీస్టోర్ చేస్తాం.. ఇది నా మాట కాదు, పార్లమెంట్ చట్టం ఇదని అన్నారు.

ఫార్మా సిటీ వస్తే లక్షలాది మందికి ఉద్యోగాలు వస్తాయని మేము ప్రారంభించాం. మన దగ్గర నుంచి ఒక్క ఫార్మా కంపెనీ బయటికి వెళ్లొద్దని చేశాం. ఇప్పటికే రెండున్నర ఏళ్లు గడిచిపోయింది.. చివరి సంవత్సరం ఎన్నికలు ఉంటాయి. రేవంత్ సర్కార్ ఏమీ చేయలేదు. భూములు పంచి పెట్టి బ్యాక్ ఎండ్ ఏదో లబ్ది పొందాలని ప్లాన్ చేశారు. ఫార్మా సిటీ అభివృద్ధి చెందితే బీఆర్ఎస్ పార్టీకి పేరు వస్తుందని ఇలా చేశారు. వాళ్ళు ఏమి చేసినా నడవదు... నిలబడదు. ఉన్నది ఉన్నట్టుగా అక్కడ ఫార్మా సిటీనే వస్తుందని అయన స్పష్టం చేసారు.

# కోనేటి కాల్వ వీధిలో యువకుడిపై ఇద్దరు వ్యక్తులు దాడి. ప్రొద్దుటూరు....

**హైదరాబాద్  పెన్ పవర్:** కోనేటి కాల్వ వీధిలో షేక్ అఫ్జల్ అనే యువకుడిపై అదే వీధికి చెందిన యూసుఫ్ మరియు హుస్సేన్ లు సిమెంటు ఇటుకలతో తలపై కొట్టడం వలన రక్త గాయాలు అయినవి. అఫ్జల్ పిన్ని కుమారుడిని యూసఫ్ అనే వ్యక్తి తన ఇంటి వద్ద చిన్న పని ఉందని బలవంతంగా పిలుచుకొని పోయినాడు అని, అంతట అఫ్జల్ యొక్క కుటుంబ సభ్యులు ఆ పిల్లవాడి ఆచూకీ కోసం వెతకగా యూసుఫ్ పీల్చుకొని పోయినాడు అని తెలిసి అతన్ని ఎందుకు పిల్లవాణ్ణి పిలుచుకెళ్ళావని అడిగినందుకు యూసుఫ్ మరి అతని సోదరుడు హుస్సేన్ ఇద్దరు దాడి చేసి అఫ్జల్ ను గాయపరచడమైనది. దీనికి సంబంధించి ప్రొద్దుటూరు వన్ టౌన్ పోలీస్ స్టేషన్ నందు ఎస్సై మధుసూదన్ రెడ్డి కేసు నమోదు చేసి ఆ ఇద్దరు దాడి చేసిన వ్యక్తులను అదుపులోకి తీసుకొని విచారణ చేస్తున్నారు.

## రోడ్డు ప్రమాదంలో 30 గొర్రెలు మృతి

**హైదరాబాద్  పెన్ పవర్:** మార్కాపురం జిల్లా బేస్తవారిపేట మండలం మోక్షగుండంలో గురువారం అర్ధరాత్రి సమయంలో జాతీయ రహదారిని దాటుతున్న గొర్రెల గుంపుపైకి ఓ ప్రైవేట్ బస్సు దూసుకువెళ్లింది. ఈ ఘటనలో 30 గొర్రెలు అక్కడికక్కడే మృతి చెందాయి. ఈ ప్రమాదంతో రైతు దాదాపు రూ. 2 లక్షల మేర ఆర్థికంగా నష్టపోయినట్లు వాపోయాడు. పోలీసులు ఈ ఘటనపై దర్యాప్తు చేపట్టారు.

## అడుగుకో అవినీతి తిమింగళం...

**హైదరాబాద్, మే 22,  పెన్ పవర్:** హైదరాబాద్ జలమండలి జనరల్ మేనేజర్ కుమార్ నివాసాలపై జరిగిన ఏసీబీ దాడులు, అక్కడ బయటపడిన రూ. 100 కోట్ల అక్రమ ఆస్తుల ఉదంతం నగరంలో అవినీతి ఏ స్థాయిలో వేళ్లూనుకుందో మరోసారి నిరూపించింది. నెలకు లక్షన్నర రూపాయల పరిమిత జీతం తీసుకునే ఒక ప్రభుత్వ ఉద్యోగి, కొద్ది సంవత్సరాల వ్యవధిలోనే ఇంతటి భారీ సామ్రాజ్యాన్ని ఎలా నిర్మించగలిగారనే ప్రశ్న సామాన్యుడిని విస్మయానికి గురిచేస్తోంది. హైదరాబాద్ మహానగర పరిధిలోని ప్రభుత్వ శాఖలైన జీహెచ్ఎంసీ, జలమండలి, రెవెన్యూ, రిజిస్ట్రేషన్ , టౌన్ ప్లానింగ్ విభాగాల్లో అవినీతి అనేది ఒక సమాంతర ఆర్థిక వ్యవస్థగా రూపాంతరం చెందింది. లంచాల రూపంలో వస్తున్న ఈ అక్రమ సొమ్మంతా మెట్రో నగర శివార్లలోని రియల్ ఎస్టేట్ రంగంలోకి అడ్డూఅదుపూ లేకుండా ప్రవహిస్తోంది. ఐటీ కారిడార్‌లోని విలాసవంతమైన గేటెడ్ కమ్యూనిటీ విల్లాలు, బహుళ అంతస్తుల అపార్ట్‌మెంట్లు, రీజినల్ రింగ్ రోడ్డు పరిసరాల్లోని వందలాది ఎకరాల ల్యాండ్ బ్యాంకులు మెజారిటీ భాగం ఇలాంటి కలుషిత సంపాదనతోనే కొనుగోలు చేస్తున్నారు. నిజాయితీగా సంపాదించే సాఫ్ట్‌వేర్ ఉద్యోగులు లేదా వ్యాపారవేత్తల కంటే, ఇరుకు గదుల్లో కూర్చునే అవినీతి ప్రభుత్వ అధికారులే నేడు రియల్ ఎస్టేట్ మార్కెట్‌ను శాసిస్తూ ధరలను కృత్రిమంగా పెంచుతున్నారు.అక్రమార్కులను పట్టుకోవడానికి ఏసీబీ దాడులు నిర్వహిస్తున్నప్పటికీ, క్షేత్రస్థాయిలో ఆ కేసుల పర్యవసానాలు శూన్యంగా మారుతున్నాయి. ఇటీవల వెలువడిన గణాంకాల ప్రకారం, తెలంగాణ ఏసీబీ నమోదు చేస్తున్న కేసుల్లో నిందితులకు కోర్టుల ద్వారా శిక్షలు పడుతున్న రేటు అత్యంత నిరాశాజనకంగా ఉంది. ఆదాయానికి మించిన ఆస్తుల కేసుల్లో శిక్షల శాతం కేవలం 20 నుండి 25 శాతం లోపే ఉంటోంది. అంటే, పట్టుబడిన ప్రతి పది మంది అవినీతి అధికారుల్లో కనీసం ఏడుగురు చట్టంలోని లోపాల ద్వారా క్లీన్ చిట్‌తో బయటకు వస్తున్నారు లేదా కేసులను దశాబ్దాల పాటు సాగదీసి సాక్ష్యాలు లేకుండా చేస్తున్నారు. ఈ సేఫ్ ఎగ్జిట్ భరోసాయే అధికారులను మరింతగా బరితెగించేలా చేస్తోంది.ఈ వైఫల్యానికి ప్రధాన కారణం ఏసీబీ దర్యాప్తులో కనిపిస్తున్న లోపాలు . పక్కా సాక్ష్యాధారాలను కోర్టుల ముందుంచలేకపోవడమే. ఆదాయానికి మించిన ఆస్తుల కేసుల్లో ఆస్తుల విలువను కట్టేటప్పుడు దర్యాప్తు అధికారులు మార్కెట్ విలువను కాకుండా పాత రిజిస్ట్రేషన్ విలువను ప్రామాణికంగా తీసుకోవడం నిందితులకు మేలు చేస్తోంది. బెనామీల పేరిట ఉన్న ఆస్తులకు, సదరు అధికారికి ఉన్న ఆర్థిక సంబంధాలను చట్టబద్ధంగా నిరూపించడంలో విఫలమవుతోంది. దీనికి తోడు, కేసు నమోదైన తర్వాత చార్జ్‌షీట్ దాఖలు చేయడానికే ఏసీబీకి సంవత్సరాల సమయం పడుతుండటంతో కీలక సాక్ష్యాలు కనుమరుగవుతున్నాయి.పట్టుబడిన అధికారులపై శాఖాపరమైన చర్యలు తీసుకోవడంలో మరియు న్యాయస్థానాల్లో విచారణ జరపడానికి అవసరమైన ప్రభుత్వ అనుమతులు రావడంలో జరుగుతున్న జాప్యం అవినీతి నిరోధక చట్టం ఆత్మను దెబ్బతీస్తోంది. ఉన్నతాధికారుల, రాజకీయ నాయకుల అండదండలు ఉన్న లంచగొండులకు ఈ శాంక్షన్లు రాకుండా తెరవెనుక పెద్ద ఎత్తున లాబీయింగ్ సాగుతుంది. ఒకవేళ ఏసీబీ గట్టిగా ప్రయత్నించి సస్పెండ్ చేయించినా, కేవలం కొన్ని నెలల వ్యవధిలోనే వారు ట్రిబ్యునళ్లు లేదా కోర్టుల నుండి స్టేలు తెచ్చుకుని, తిరిగి అదే శాఖల్లో కీలకమైన పోస్టుల్లో కొలువుదీరుతున్నారు. జలమండలి కేసులోనూ గతంలో ఇలాంటి అనుభవాలే వెలుగుచూశాయి. అవినీతి అధికారులు తమ సంపాదనను కేవలం నగదు రూపంలో కాకుండా, ఇతర దేశాల్లో పెట్టుబడులు, క్రిప్టో కరెన్సీ లేదా సుదూర ప్రాంతాల్లో బినామీల పేరుతో భూములుగా మారుస్తున్నారు. ఏసీబీ వద్ద ఉన్న పాత తరం దర్యాప్తు పద్ధతులు ఈ ఆధునిక వైట్ కాలర్ నేరాలను ఛేదించలేకపోతున్నాయి. ఫోరెన్సిక్ ఆడిటింగ్ మరియు డిజిటల్ ఎవిడెన్స్ సేకరణలో ఏసీబీ బలోపేతం కాకపోవడం వల్ల, కోర్టుల్లో నిందితుల తరపు న్యాయవాదులు సాంకేతిక కారణాలతో కేసులను కొట్టివేయించగలుగుతున్నారు. దీనివల్ల పట్టుబడటం అనేది ఒక చిన్న ప్రమాదం మాత్రమే, శిక్ష పడటం అసాధ్యం అనే భావన అవినీతి తిమింగలాల్లో బలపడింది. ఏసీబీ కేవలం దాడుల నాటి హంగామాకే పరిమితం కాకుండా, ఫాస్ట్ ట్రాక్ కోర్టుల ద్వారా ఏడాది లోపే నిందితుల ఆస్తులను జప్తు చేసే అధికారాలను పొందాలి. పట్టుబడిన వెంటనే ఆస్తులను ప్రభుత్వ పరం చేసే విధానం వస్తేనే భయం మొదలవుతుంది. ఏసీబీకి స్వయంప్రతిపత్తి కల్పించడంతో పాటు, ప్రాసిక్యూషన్ విభాగాన్ని అత్యున్నత స్థాయి న్యాయ నిపుణులతో బలోపేతం చేయాలి. అప్పుడే, లక్షల్లో జీతం ఉండి కోట్లలో ఆస్తులు కూడబెట్టే అధికారుల అక్రమ దాహానికి బ్రేకులు పడతాయన్న అభిప్రాయం వినిపిస్తోంది.

## మణుగూరు-రామగుండం రైల్వే లైన్

**కరీంనగర్, మే 22,  పెన్ పవర్:** రామగుండంలో రైలు ఎక్కి మేడారంలో మొక్కులు చెల్లించుకొని, ఆ తర్వాత భద్రాచలంలో రైలు దిగి రాముణ్ని దర్శించుకుంటే..? భద్రాచలం రోడ్ (కొత్తగూడెం) స్టేషన్లో రైలు ఎక్కి విశాఖపట్నంలో దిగి బీచ్‌లో ఎంజాయ్ చేసి.. మళ్లీ భద్రాచలం రోడ్ మీదుగానే రామగుండం వెళ్లిపోతే..? ఊహ భలే ఉంది కదా. కొత్తగా ఏర్పాటు కానున్న రామగుండం–మణుగూరు రైల్వే లైన్‌తోపాటు.. ఇప్పటికే రైల్వేశాఖ గ్రీన్ సిగ్నల్ ఇచ్చిన భద్రాచలం రోడ్–కొవ్వూరు రైల్వే లైన్ ఏర్పాటయితే ఈ కల త్వరలోనే సాకారం కానుంది.తెలంగాణలో మరో కొత్త రైల్వే మార్గం అందుబాటులోకి రానుంది. రాష్ట్రంలోని మారుమూల ప్రాంతాలు, పారిశ్రామిక కేంద్రాలను కలుపుతూ కొత్త రైల్వే లైన్ ఏర్పాటు కానుంది. మణుగూరు–రామగుండం కొత్త రైలు మార్గాన్ని ఐదేళ్లలో పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. రూ.5818.45 కోట్లు ఖర్చయ్యే ఈ ప్రాజెక్టును పబ్లిక్–ప్రయివేట్ భాగస్వామ్యంలో పూర్తి చేయనున్నారు. 207.8 కిలోమీటర్ల పొడవైన ఈ రైల్వే లైన్ అందుబాటులోకి వస్తే.. మణుగూరు–రామగుండం మధ్య 90 కిలోమీటర్ల దూరం తగ్గుతుంది. ప్రస్తుతం మణుగూరు నుంచి రామగుండం వెళ్లడానికి భద్రాచలం రోడ్, కాజీపేట మీదుగా చుట్టూ తిరుగుతూ ప్రయాణించాల్సి వస్తోంది.కొత్త రైల్వే అందుబాటులోకి వస్తే భద్రాద్రి కొత్తగూడెం, ములుగు, పెద్దపల్లి జిల్లాల్లోని మారుమూల గిరిజన ప్రాంతాలకు రైలు సౌకర్యం అందుబాటులోకి వస్తుంది. గిరిజనుల అతిపెద్ద జాతర జరిగే మేడారం ప్రాంతానికి రైలులో వెళ్లొచ్చు. మంథని, భూపాలపల్లి, మేడారం, తాడ్వాయి, గోపాలరావుపేట మీదుగా ఈ రైల్వే లైన్‌ను ఏర్పాటు చేయనున్నారు. ఈ రైలు మార్గం న్యూఢిల్లీ–చెన్నై మార్గంలోని విజయవాడ–నాగ్‌పూర్ సెక్షన్‌కు ప్రత్యామ్నాయంగా ఉపయోగపడుతుంది.ప్రజా రవాణాతోపాటు బొగ్గు, ఎరువులు, ఆహార ధాన్యాలు, ఖనిజాల ఎగుమతులకు ఈ రైల్వే మార్గం కీలకం కానుంది. పెద్దపల్లి, ములుగు జిల్లా ప్రజలు మేడారం, భద్రాచలం లాంటి ఆధ్యాత్మిక పర్యాటక ప్రదేశాలకు తక్కువ ఖర్చుతో, సౌకర్యవంతంగా వెళ్లడానికి వీలవుతుంది.ఏడాదిలోగా భూసేకరణ చేపట్టాలని.. మరో నాలుగేళ్లలో ఈ ప్రాజెక్టును పూర్తి చేయాలని రైల్వే శాఖ లక్ష్యంగా పెట్టుకుంది. భూసేకరణ, అనుమతులు, డీపీఆర్ రూపకల్పన లాంటి పనులను రైల్వే శాఖ చూసుకుంటుంది. రైలు మార్గం నిర్మాణం, నిధుల సమీకరణతోపాటు 45 ఏళ్లపాటు ఈ రైలు మార్గ నిర్వహణ బాధ్యతను ప్రయివేట్ సంస్థకు అప్పగిస్తారు. రైల్వే శాఖ పీపీపీ మోడల్‌కు సంబంధించి ప్రతిపాదనలను రూపొందించిన తర్వాత టెండర్లను ప్రారంభిస్తారు.ఈ కొత్త రైల్వే లైన్ అందుబాటులోకి వస్తే.. మారుమూల గిరిజన ప్రాంతాలకు రైల్వే కనెక్టివిటీ లభిస్తుంది. భద్రాచలం నుంచి రామగుండం చేరుకోవడం సులభం అవుతుంది. ఒడిశాలోని మల్కన్‌గిరి నుంచి భద్రాచలం–పాండురంగాపురం వరకు 186 కిలోమీటర్ల మేర కొత్త రైల్వే లైన్‌కు కూడా కేంద్ర కేబినెట్ ఆమోదం తెలిపిన సంగతి తెలిసిందే. ఈ లైన్‌కు సంబంధించి ఫైనల్ లొకేషన్ సర్వే పూర్తయ్యింది. అలాగే భద్రాచలం రోడ్ (కొత్తగూడెం), డోర్నకల్ స్టేషన్ల మధ్య డబుల్ లైన్ పనులు జరుగుతున్నాయి. దీంతోపాటు భద్రాచలం రోడ్ నుంచి ఆంధ్రాలోని కొవ్వూరు వరకు రైల్వే లైన్‌ను ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. ఇప్పటికే తెలంగాణలోని సత్తుపల్లి వరకు 56 కిలోమీటర్ల మేర రైల్వే లైన్ ఏర్పాటు చేశారు. ఈ మార్గాన్ని బొగ్గు రవాణా కోసం ఉపయోగిస్తున్నారు. సత్తుపల్లి నుంచి కొవ్వూరు రైల్వే లైన్ కోసం డీపీఆర్ సిద్ధమైంది. భద్రాచలం రోడ్–కొవ్వూరు లైన్ అందుబాటులోకి వస్తే హైదరాబాద్, విశాఖపట్నం నగరాల మధ్య 100 కిలోమీటర్ల దూరం తగ్గుతుంది.మరో 5–10 ఏళ్లలో ఈ మూడు రైల్వే మార్గాలు పూర్తయితే.. భద్రాచలం రోడ్ మీదుగా విశాఖ నుంచి రామగుండం, హైదరాబాద్ లాంటి నగరాలకు రైళ్లను నడపొచ్చు. గోదావరి జిల్లాలు, ఉత్తరాంధ్ర జిల్లాలకు.. ఉత్తర తెలంగాణ ఏజెన్సీ ప్రాంతాలకు, ఒడిశాలోని గిరిజన ప్రాంతాలకు భద్రాద్రి జిల్లాలోని రైల్వే స్టేషన్లు జంక్షన్‌లా మారతాయి.రామగుండం రైల్వే స్టేషన్‌కు ఉత్తర భారతదేశంలోని న్యూఢిల్లీ, ఆగ్రా, లక్నో, వారణాసి, గ్వాలియర్, నాగ్‌పూర్, ముంబై లాంటి కీలక నగరాలతోపాటు.. సౌతిండియాలోని చెన్నై, బెంగళూరు, తిరువనంతపురం లాంటి కీలక నగరాలతో రైల్వే పరంగా అనుసంధానం ఉంది. ఈ కొత్త రైల్వే మార్గం అందుబాటులోకి వస్తే రామగుండం నుంచి విశాఖపట్నం, రాజమండ్రి లాంటి నగరాలకు దూరం తగ్గడంతోపాటు కనెక్టివిటీ మెరుగవుతుంది.

# 17 రెండు ప్యాకేజీలుగా రీజినల్ రింగ్ రోడ్డు

**హైదరాబాద్ మే 22,  పెన్ పవర్:**
తెలంగాణ ప్రభుత్వం కేంద్రం సహకారంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన హైదరాబాద్ రీజినల్ రింగ్ రోడ్డు నిర్మాణంలో కీలక ముందడుగుపడింది. కేంద్రం ఆర్ఆర్ఆర్ ఉత్తరభాగం పనులకు గ్రీన్‌సిగ్నల్ ఇచ్చింది.. 5 ప్యాకేజీలను 2 ప్యాకేజీలుగా కుదించి వేర్వేరుగా ఎన్‌హెచ్ఏఐ టెండర్ నోటిఫికేషన్ జారీ చేసింది. ఈ రీజినల్ రింగ్ రోడ్డు మొత్తం 161.518 కిలోమీటర్లు ఆరు వరుసలుగా రూ.9,362.4 కోట్లతో అభివృద్ధి చేయనున్నారు. ఈ రీజినల్ రింగ్ రోడ్డు టెండర్లకు సంబంధించి జులై 7వ తేదీ ఉదయం 11 గంటల వరకు గడువు ఉంది.. ఆలోపు ఆన్‌లైన్‌లో బిడ్‌లను సమర్పించాలని అధికారులు సూచించారు. ఆ మరుసటి రోజు బిడ్‌లు తెరుస్తారు. డిజైన్, బిల్ట్, ఆపరేట్ అండ్ ట్రాన్స్‌ఫర్ ప్రాతిపదికన ఈ ఆర్ఆర్ఆర్ పనులు చేపట్టాల్సి ఉంటుందని ఎన్‌హెచ్ఏఐ నోటిఫికేషన్‌లో తెలిపింది.ఈ ఆర్ఆర్ఆర్ సంగారెడ్డి జిల్లా గిర్మాపూర్‌లో మొదలై.. యాదాద్రి భువనగిరి జిల్లా తంగడ్‌పల్లి దగ్గర ముగుస్తుంది. ప్యాకేజీ 1లో 83.518 కిలోమీటర్లు పొడవున సంగారెడ్డి జిల్లా గిర్మాపూర్ నుంచి సిద్దిపేట జిల్లా ప్రజ్ఞాపూర్ వరకు రూ.4,918.71 కోట్లు వ్యయంగా అంచనా వేస్తున్నారు. ప్యాకేజీ 2లో మొత్తం 78 కిలోమీటర్లు కాగా.. రూ.4,443.69 కోట్లు అవుతుందని అంచనా వేశారు. ఇప్పటికే ప్యాకేజీ–1, ప్యాకేజీ–2లో భూమిని సేకరించారు. ఈ ===లో 9చోట్ల నేషనల్ హైవేలు, స్టేట్ హైవేలు కనెక్ట్ అవుతాయి. 9 టోల్‌ప్లాజాల్లు, 44 పెద్ద బ్రిడ్జిలు, 127 చిన్న బ్రిడ్జిలు, 44 అండర్ పాస్‌లు, 4 ఆర్వోబీలు రానున్నాయి.రెండేళ్లుగా ఆర్ఆర్ఆఱ్ ఉత్తర భాగం పనులు వాయిదాపడుతున్నాయి. 2024 డిసెంబర్‌లో రీజినల్ రింగ్ రోడ్డును 4 వరుసలుగా ఐదు ప్యాకేజీలలో నిర్మించేందుకు టెండర్ నోటిఫికేషన్ విడుదల చేశారు. వాస్తవానికి ఆర్ఆర్ఆర్ ఉత్తర భాగం పనులకు సంబంధించి గతేడాది నవంబరు నెలలో ఆరు వరుసలుగా ఐదు ప్యాకేజీలుగా విభజించి ఎన్‌హెచ్ఏఐ టెండర్లు పిలిచిన సంగతి తెలిసిందే. కానీ కొన్ని కారణాలతో బిడ్‌లు దాఖలు కాలేదు. ఎన్‌హెచ్ఏఐ ఈ ఏడాది ఫిబ్రవరిలో రీజినల్ రింగ్ రోడ్డు ఉత్తరభాగం పనులను రెండు ప్యాకేజీలకు కుదించింది. అలాగే ఆర్ఆర్ఆర్‌కు ఎన్‌హెచ్–161ఏఏ నంబరు కూడా కేటాయించారు. తాజాగా రెండు ప్యాకేజీలుగా మార్చి నోటిఫికేషన్ కూడా ఇచ్చారు.

03
ఇప్పుడు పెన్ పవర్ దిన పత్రికలో
కోర్టు పబ్లికేషన్ యాడ్స్
కేవలం
యాడ్ 500/-
'పొ. 12 సెం.మీ, వె. 8 సెం.మీ'
'మరిన్ని వివరాలకు సంప్రదించండి '
93948 55244
షరతులు వర్తిస్తాయి

# ఒక సీఎం రాయిని పాతారు.. ఒక సీఎం మొక్కలు నాటారు..

అంతకుమించి పాలమూరు ప్రాజెక్టుకు కాంగ్రెస్ చేసింది ఏమిటి..
కేంద్రంలో, రాష్ట్రంలో ఉన్నది మీ ప్రభుత్వమే కదా..
కెసిఆర్ వచ్చాకే ఐదు జలాశయాలు పూర్తి చేశారు..
ఒక్క లక్ష్మీదేవిపల్లి మాత్రమే పెండింగ్..
మమ్మల్ని విమర్శించడం కాదు.. దమ్ముంటే లక్ష్మీదేవి పల్లి పూర్తి చేయండి..
కాంగ్రెస్ కు షాద్ నగర్ మాజీ ఎమ్మెల్యే వై. అంజయ్య యాదవ్ సవాల్

**హైదరాబాద్  పెన్ పవర్:** దేశంలో 80 ఏళ్ల పాలన వ్యవస్థలో అత్యధిక శాతం కాంగ్రెస్ పార్టీ ఉంది.. తెలుగుదేశం పార్టీ కూడా ఇక్కడ అధికారం చలాయించింది.. కానీ ఏ ప్రభుత్వ హయాంలో కూడా పాలమూరు ప్రాజెక్టు ముందడుగు వేయలేదు.. కెసిఆర్ ముఖ్యమంత్రి అయ్యాకే ఆ ప్రాజెక్టుకు రూపాన్ని ఇచ్చారు.. ఐదు జలాశయాలను పూర్తి చేశారు.. విమర్శలు మాని మీకు దమ్ముంటే లక్ష్మీదేవి పల్లి రిజర్వాయర్ ను వెంటనే పూర్తి చేయండి.. అని మాజీ ఎమ్మెల్యే వై. అంజయ్య యాదవ్ ధ్వజమెత్తారు. మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ తో కలిసి తెలంగాణ భవన్లో ఆయన మీడియా సమావేశంలో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన స్పందిస్తూ కరువు కోరల్లో చిక్కుకున్న పాలమూరు జిల్లాలో వర్షాలు లేక, వ్యవసాయం సక్రమంగా సాగక రైతులు రాష్ట్రాన్ని దాటి వలస కూలీలుగా వెళ్ళిపోతుంటే చూడలేక అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్ పాలమూరు ప్రాజెక్టుకు శ్రీకారం చుట్టారని గుర్తు చేశారు. ఇందులో భాగంగా ఐదు లిఫ్టులను విజయవంతంగా పూర్తి చేశారని, ఒక లక్ష్మీదేవి పల్లి మాత్రమే మిగిలిపోయిందని, బీఆర్ఎస్ అధికారంలో ఉండి ఉంటే అది కూడా పూర్తయ్యేదని అన్నారు. అప్పటి ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి శిలాఫలకం వేస్తే, తర్వాత వచ్చిన ముఖ్యమంత్రి కిరణ్ కుమార్ రెడ్డి మొక్కలు నాటి వెళ్లారు తప్ప ప్రాజెక్టు ఘోష పట్టించుకోలేదని అన్నారు. బిజెపికి ముందు కేంద్రంలో , బీఆర్ఎస్ కు ముందు రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీయే అధికారంలో ఉందని, మరి ఆ సమయంలో పాలమూరు ప్రాజెక్టుకు జాతీయ హోదా ఎందుకు ఇప్పించలేదని ప్రశ్నించారు. ప్రస్తుతం మంత్రిగా ఉన్న జూపల్లి కృష్ణారావు తమ ప్రభుత్వ హయాంలో కూడా మంత్రిగా ఉన్నారని, అప్పటి పరిస్థితులు అన్నీ దగ్గరుండి చూసి కూడా ఇప్పుడు ఇలా మాట్లాడడం హాస్యాస్పదమని అన్నారు. ఇప్పుడు జిల్లా మంత్రి, జిల్లా సీఎం కూడా ఉన్నందున పాలమూరు ప్రాజెక్టును తేలికగా పూర్తి చేసేందుకు అవకాశం ఉంటుందని వివాదాలు, విమర్శించడానికి ఎత్తైన ప్రాంతంలో ఉండి అందరికీ ప్రయోజనకరంగా మారే లక్ష్మీదేవి పల్లి రిజర్వాయర్ ను పూర్తి చేయాలని హితువు పలికారు

# తెలుగు రాష్ట్రాల్లో మంత్రి వర్గ విస్తరణం

**హైదరాబాద్, మే 22  పెన్ పవర్:**
మంత్రి వర్గ విస్తరణ, ప్రక్షాళన..ఈ ఊహాగానాలు..సెంట్రల్ టు స్టేట్ వరకు పొలిటికల్ ఇంట్రెస్టింగ్‌గా మారాయి. తెలంగాణ క్యాబినెట్ విస్తరణపై ఎప్పటికప్పుడు కొత్త అప్ డేట్ వస్తూనే ఉంది. చివరకు ఐదు రాష్ట్రాల ఎన్నికల తర్వాత ముహూర్తం ఫిక్స్ చేశారని..జూన్ ఫస్ట్ వీక్‌లో క్యాబినెట్ షఫ్లింగ్, ఎక్స్‌ప్యాన్షన్ ఉంటుందని బలమైన టాక్ వినిపిస్తోంది. సేమ్ టైమ్ అటు సెంట్రల్ క్యాబినెట్ షఫ్లింగ్ కూడా పక్కా అంటున్నారు. దీంతో ఇటు తెలంగాణలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ నేతలకు..కేంద్రంలో పవర్‌లో ఉన్న బీజేపీ నేతలకు కుర్చీ టెన్షన్ పట్టుకుందట.రెండు పార్టీలలో ఇదే అంశంపై చర్చ జరుగుతోంది. ఇంతలోనే గురువారం కేంద్ర క్యాబినెట్ భేటీ జరిగింది. ఇక 23న తెలంగాణ మంత్రివర్గ సమావేశం ఉన్న నేపథ్యంలో ఇదే వారికి చివరి సమావేశం అవుతుందనే టాక్ వినిపిస్తోంది. కేంద్ర క్యాబినెట్‌లో ఊస్టింగ్ ఎవరికి? కొత్తగా ఛాన్స్ దక్కెదెవరికి? తెలంగాణ క్యాబినెట్ ప్రక్షాళనలో పదవి పోయేదెవరిది? అమాత్య యోగం ఎవరిని వరించబోతోందనేది ఇంట్రెస్టింగ్‌గా మారింది.తెలంగాణ మంత్రివర్గ ప్రక్షాళనలో భాగంగా పలువురు మంత్రులకు ఉద్వాసన తప్పదనే టాక్ ఎప్పటినుంచో వినిపిస్తోంది. మరికొందరి శాఖల మార్పులు ఉంటాయనే చర్చ ఉంది. సామాజిక సమీకరణాల ఆధారంగా..పనితీరు ఆధారంగా ఇద్దరు, ముగ్గురు మంత్రులను పక్కన పెట్టే అవకాశాలు ఉన్నట్లు జోరుగా ప్రచారం జరుగుతోంది. మంత్రులు కొండా సురేఖ, పొన్నం ప్రభాకర్, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డిలను రీప్లేస్ చేస్తారని ఊహాగానాలు వినిపిస్తున్నాయి. ఇక క్యాబినెట్‌లో ఇప్పటికే ఖాళీగా ఉన్న రెండు బెర్తులను కూడా భర్తీ చేసే ఛాన్స్ ఉందట. మొత్తంగా ఐదు మంత్రి పదవుల భర్తీ జరగనుందనేది కాంగ్రెస్ నేతల అంచనా. కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి, ఆది శ్రీనివాస్, రామచంద్రునాయక్, పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్‌తో పాటు బీర్ల అయిలయ్య, సుదర్శన్‌రెడ్డి, మల్‌రెడ్డి రంగారెడ్డి, విజయశాంతి పేర్లు మంత్రివర్గ రేసులో బలంగా వినిపిస్తున్నాయి.ఇక కేంద్ర క్యాబినెట్‌లో తెలంగాణ నుంచి క్యాబినెట్ ర్యాంక్‌తో జి.కిషన్ రెడ్డి, సహాయశాఖ మంత్రిగా బండి సంజయ్ ఉన్నారు. జాతీయ ప్రయోజనాలు.. రాష్ట్రంలోని పార్టీ అవసరాలను దృష్టిలో పెట్టుకొని కేంద్రమంత్రి వర్గంలో మార్పులు, చేర్పులు చేస్తారనే టాక్ బలంగా వినిపిస్తోంది. కిషన్‌రెడ్డి, బండి సంజయ్‌ని పార్టీకి పని చేసేలా చేసి.. వారి స్థానాల్లో కొత్త వారికి అవకాశాలు ఇస్తారని కమలం పార్టీలో జోరుగా చర్చ నడుస్తోంది. అయితే కిషన్‌రెడ్డి, సంజయ్‌ని తప్పిస్తే..వారి స్థానంలో..అదే సామాజికవర్గానికి చెందిన నేతలకు చోటు కల్పిస్తారని అంటున్నారు. కిషన్ రెడ్డి ప్లేస్‌లో డీకే అరుణ, కొండా విశ్వేశ్వర్ రెడ్డిల పేర్లు బలంగా విన్పిస్తున్నాయి.కిషన్ రెడ్డి బెర్తుకు ధోకా ఉండకపోవచ్చని..ఆ మేరకు ఆయనకు క్లారిటీ ఇచ్చారనే టాక్ కూడా నడుస్తోంది. ఇక బండి సంజయ్ ప్లేస్‌లో ధర్మపురి అరవింద్ లేదా ఈటల రాజేందర్‌కు ఛాన్స్ దక్కొచ్చన్న ప్రచారం జరుగుతోంది. రాష్ట్ర అధ్యక్ష పదవి దక్కకపోవడంతో..తనకు కేంద్రమంత్రి పదవి ఇస్తారని ఈటల బలంగా నమ్ముతున్నారట. ఏదేమైనా..గురువారం జరిగిన కేంద్ర క్యాబినెట్ భేటీ..23న జరిగే రాష్ట్రమంత్రి వర్గ సమావేశం..ఎవరెవరికి ఆఖరి క్యాబినెట్ భేటీ కాబోతోందో చూడాలి.



# మోడీ దెబ్బకు పార్లే మెలోడీ ఎక్కడికో వెళ్లిపోయింది..

**హైదరాబాద్, మే 22  పెన్ పవర్:** అప్పట్లో నరేంద్ర మోడీ అండమాన్ నికోబార్ ఐలాండ్స్ కి వెళ్లారు. దేశ ప్రజలకు ఒక పిలుపునిచ్చారు.. విహారయాత్రలకు విదేశాలకు వెళ్లకూడదని.. మనదేశంలో ఉన్న ఇటువంటి ప్రాంతాలను సందర్శించాలని.. అప్పుడు పర్యాటకంగా దేశానికి ఆదాయం లభిస్తుందని.. స్థానికంగా ఉన్న వ్యక్తులకు ఉపాధి కలుగుతుందని పేర్కొన్నారు. నరేంద్ర మోడీ ఆ మాట చెప్పడమే ఆలస్యం.. ఒక్కసారిగా అండమాన్ నికోబార్ ఐలాండ్స్ కు పర్యాటకులు పెరిగిపోయారు. ఇదే సమయంలో మాల్దీవులు ప్రాంతానికి వెళ్లే పర్యటకుల సంఖ్య పూర్తిగా తగ్గిపోయింది. చివరికి ఆ దేశంలో ఆర్థికంగా సమస్యలు, రాజకీయంగా ఇబ్బందులు ఏర్పడ్డాయి. చివరికి మాల్దీవులు ఆర్థికంగా దివాలా తీసే పరిస్థితి ఏర్పడింది.ఇప్పుడు నరేంద్ర మోడీ మరో సంచలనానికి నాంది పలికారు. ఇటలీలో ప్రకటించిన నరేంద్ర మోడీ.. ఆ దేశ ప్రధాని జార్జియా మెలోని కి అపురూపమైన కానుక ఇచ్చారు. ఆ కానుక పేరు మెలోడీ చాక్లెట్లు. దీంతో మెలోడీ చాక్లెట్లు మీడియాలో.. సోషల్ మీడియాలో విపరీతమైన సర్కులేషన్ లో ఉంది. మెలోని, మోడీ కలిసి మెలోడీ చాక్లెట్లను ఇచ్చుకుంటూ ఫోటోలకు ఫోజులిచ్చారు. దీంతో మెలోడీ బ్రాండ్ విలువ పెరిగిపోయింది.సాధారణంగా మెలోడీ చాక్లెట్లను పార్లే కంపెనీ తయారుచేస్తోందని అందరూ అనుకుంటున్నారు. ఈ చాక్లెట్లకు పార్లే కంపెనీకి ఎటువంటి సంబంధం లేదు. పైగా ఈ కంపెనీ స్టాక్ మార్కెట్లో మెలోడీ చాక్లెట్లను తయారుచేసే పార్లే ప్రొడక్ట్స్



లిస్ట్ అవలేదు. మోడీ స్వయంగా మెలోనికి మెలోడీ చాక్లెట్లు ఇవ్వడంతో ఒక్కసారిగా ఆ బ్రాండ్ విలువ పెరిగిపోయింది. అయితే చాలామంది పార్లే ఇండస్ట్రీస్ మెలోడీ చాక్లెట్ తయారు చేస్తోందని అనుకున్నారు. కానీ ఆ సంస్థ ఇన్ఫ్రాస్ట్రక్చర్, రియల్ ఎస్టేట్ డెవలప్మెంట్ విభాగంలో కార్యకలాపాలు సాగిస్తోంది. ఈ కంపెనీ బిఎస్ఈ లో లిస్ట్ అయింది. ఇటీవల పునరుత్పాదక విభాగంలో కూడా ఈ కంపెనీ అడుగుపెట్టింది. వరుసగా రెండు రోజులపాటు పార్లే కంపెనీ షేర్లు అప్పర్ సర్క్యూట్ అందుకున్నాయి. అయితే ఈ కంపెనీ చరిత్రను ఒకసారి పరిశీలిస్తే.. స్టాక్స్ కొంతకాలంగా ఒడిదుడుకులకు గురవుతున్నాయి.. అయితే ఈ సంస్థ షేర్ ముఖ విలువ గత మూడు నెలల్లో 35% తగ్గింది. ఇక ఏడాది ప్రారంభంలో అయితే 41% తగ్గిపోయింది.నరేంద్ర మోడీ పిలుపునిచ్చిన తర్వాత ఈ కంపెనీ షేర్ విలువ పెరిగిపోయింది. అయితే కొంతకాలంగా నష్టాలు కలవరపెడుతున్న నేపథ్యంలో ఈ కంపెనీ తేరుకుంది. అప్పర్ సర్క్యూట్ ఇంకా కొద్దిరోజులపాటు సాగితే కంపెనీ కష్టాలు మొత్తం తీరుతాయని.. అయితే ఇప్పటికే మీడియాలో అసలు విషయం తెలియడంతో మదుపరులు ఆ నిర్ణయం తీసుకోకపోవచ్చు అని తెలుస్తోంది.

# ఆళ్లగడ్డలో వేడెక్కుతున్న రాజకీయాలు

**కర్నూలు, మే 22, పెన్ పవర్:**
నంద్యాల రాజకీయ గడ్డపై మరో భూమా వారసురాలి గర్జన వినిపించబోతోంది. దివంగత భూమా నాగిరెడ్డి రాజకీయ వారసత్వాన్ని అందిపుచ్చుకుని, ఇప్పటికే ప్రజాక్షేత్రంలో చురుగ్గా ఉంటున్న భూమా మౌనిక రెడ్డి నేరుగా ఎన్నికల బరిలోకి దిగుతున్నట్లు టాలీవుడ్ హీరో, ఆమె భర్త మంచు మనోజ్ స్పష్టం చేశారు. భూమా కుటుంబం నుంచి మరో కీలక నాయకురాలు అసెంబ్లీ బరిలోకి దిగేందుకు సిద్ధమయ్యారు. మంచు మనోజ్ భార్య భూమా మౌనిక రెడ్డి రాబోయే ఎన్నికల్లో పోటీ చేయనున్నట్లు వెలువడిన అధికారిక ప్రకటన ఇప్పుడు ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో హాట్ టాపిక్‌గా మారింది. ఇటీవల ఈ దంపతులు కలిసి ప్రారంభించిన ఐక్య ధైర్య సేన సమితి కేవలం సేవా కార్యక్రమాలకే పరిమితమని చెబుతూనే, మౌనిక రాజకీయ అరంగేట్రంపై మనోజ్ క్లారిటీ ఇచ్చారు. దీంతో భూమా నాగిరెడ్డి ఆశయ సాధన కోసం మౌనిక ప్రత్యక్ష రాజకీయాల్లో తనదైన ముద్ర వేయబోతున్నట్లు స్పష్టమవుతోంది. భూమా నాగిరెడ్డి, శోభా నాగిరెడ్డిల ద్వితీయ కుమార్తె మౌనికకు రాజకీయాలు కొత్తేమీ కాదు. భూమా నాగిరెడ్డి మరణం తర్వాత జరిగిన ఉప ఎన్నికల్లో తన సోదరి భూమా అఖిలప్రియ విజయం కోసం గర్భిణీగా ఉండి కూడా ఆమె చేసిన పాదయాత్ర, ప్రసంగాలు అప్పట్లో అందరినీ ఆకట్టుకున్నాయి. మౌనికలో ఉన్న వాగ్ధాటి, ప్రజలతో మమేకమయ్యే నైజం భూమా అనుచరుల్లో కొత్త ఉత్సాహాన్ని నింపుతున్నాయి. కేవలం ఒక సెలబ్రిటీ భార్యగానే కాకుండా, కష్టాల్లో ఉన్న కార్యకర్తలకు అండగా నిలిచే ధైర్యవంతురాలిగా ఆమెకు పాత నంద్యాల జిల్లాలో మంచి గుర్తింపు ఉంది.ప్రస్తుతం ఆళ్లగడ్డ నియోజకవర్గంలో భూమా అఖిలప్రియ ఎమ్మెల్యేగా ప్రాతినిధ్యం వహిస్తున్నారు. అయితే మౌనిక రెడ్డి మాత్రం కేవలం తన సోదరి వెనుక ఉండిపోయే పాత్రకు భిన్నంగా, సొంతంగా తన రాజకీయ భవితవ్యాన్ని నిర్మించుకోవాలని భావిస్తున్నారు. తన తండ్రికి కంచుకోట లాంటి నంద్యాల నియోజకవర్గం లేదా సమీప ప్రాంతాల్లో ఆమె పోటీ చేసే అవకాశం ఉందని రాజకీయ వర్గాలు అంచనా వేస్తున్నాయి. ప్రజల కష్టాలను నేరుగా తెలుసుకోవడానికి ఐక్య ధైర్య సేన ద్వారా ఆమె చేస్తున్న పర్యటనలు ఎన్నికల ముందు బలమైన పునాదిగా మారుతున్నాయి. మౌనిక పోటీ చేయడం ఖాయమని మనోజ్ ప్రకటించినప్పటికీ, ఏ పార్టీ నుంచి బరిలోకి దిగుతారనే విషయాన్ని మాత్రం సస్పెన్స్‌గా ఉంచారు. కుటుంబ గౌరవాన్ని కాపాడుతూ, ప్రజలకు సేవ చేసే అవకాశం ఇచ్చే ఏ పక్షం వైపు అయినా మొగ్గు చూపే అవకాశం ఉందని తెలుస్తోంది. భూమా మౌనిక రెడ్డి రాకతో నంద్యాల, ఆళ్లగడ్డ పాలిటిక్స్ మరింత ఆసక్తికరంగా మారబోతున్నాయి. సోదరి అఖిలప్రియతో కలిసి పని చేస్తారా లేక స్వతంత్రంగా తనకంటూ ఒక ప్రత్యేక వర్గాన్ని ఏర్పాటు చేసుకుంటారా అన్నది వేచి చూడాలి.

**అక్క, చెల్లెలు..**

భూమా మౌనిక రెడ్డి రాజకీయ అరంగేట్రం ఖాయమని కన్ఫామ్ అయింది. సినీ నటుడు, మౌనిక భర్త మంచు మనోజ్ తన భార్య పొలిటికల్ ఎంట్రీపై క్లారిటీ ఇచ్చారు. భూమా మౌనికకు రాజకీయాలు కొత్త కాదన్న మనోజ్..భూమా నాగిరెడ్డి, శోభా నాగిరెడ్డి వారసురాలిగా ఆమె ప్రత్యక్ష రాజకీయాల్లోకి అడుగు పెట్టబోతున్నట్లు ప్రకటించారు. దీంతో రాయలసీమతో పాటు కర్నూలు, ఆళ్లగడ్డ రాజకీయాల్లో కొత్త చర్చ మొదలైంది. భూమా నాగిరెడ్డి, శోభా నాగిరెడ్డి దంపతులు తమ మార్క్ పాలిటిక్స్‌తో ప్రత్యేక గుర్తింపు, పేరు సంపాదించుకోవడమే కాదు..కీలక పాత్ర పోషించారు.నాగిరెడ్డి, శోభ మరణానంతరం..వారి కుటుంబంలో ఇద్దరు బిడ్డలు, కుమారుడు రాజకీయ అవకాశాల కోసం ఎవరి ప్రయత్నాల్లో వారు బిజీగా ఉన్నారు. భూమా నాగిరెడ్డి దంపతుల రాజకీయ వారసురాలిగా పొలిటికల్ ఎంట్రీ ఇచ్చిన అఖిలప్రియ ఇప్పటికే రెండుసార్లు ఎమ్మెల్యేగా గెలిచారు. గత టీడీపీ ప్రభుత్వంలో మంత్రి కూడా అయ్యారు. ప్రస్తుతం ఆమె టీడీపీ తరపున ఆళ్లగడ్డ సిట్టింగ్ ఎమ్మెల్యేగా ఉన్నారు.భూమా నాగిరెడ్డి దంపతుల రెండో కుమార్తె, మంచు మనోజ్ సతీమణి మౌనిక కూడా ఇప్పుడు రాజకీయాలపై ఆసక్తిగా చూపిస్తున్నారు. మంచు మనోజ్ ఈ విషయాన్ని కన్ఫామ్ చేయడంతో పాటు..మౌనికది రాజకీయ కుటుంబమే అని స్పష్టం చేయడంతో భూమా మౌనికారెడ్డి పొలిటికల్ అరంగేట్రంపై రకరకాల ఊహాగానాలు స్టార్ట్ అయ్యాయి. భూమా కుటుంబంలో ఇద్దరు ఆడబిడ్డలు, ఒక సోదరుడు రాజకీయ వారసత్వం కోసం పోటీ పడే పరిస్థితి ఏర్పడిందన్న చర్చ స్టార్ట్ అయింది. అఖిలప్రియకు గతంలో మౌనిక రాజకీయంగా అండగా నిలిచి ఆమె విజయానికి సహకరించారు. వారి సోదరుడు భూమా జగత్ విఖ్యాత్ రెడ్డి కూడా అఖిలప్రియ వెంట నడుస్తున్నారుమౌనికా రెడ్డి రాజకీయాల్లోకి వస్తే ఆమె దారెటు అన్నది బిగ్ క్వశ్చన్‌గా మారింది. ఆమె ఎక్కడి నుంచి పోటీ చేస్తారు, ఏ పార్టీ నుంచి చేస్తారు, ఎంపీగానా లేక ఎమ్మెల్యేగానా ఇవన్నీ చర్చకు దారి తీస్తున్నాయి. మంచు మనోజ్, భూమా మౌనిక స్వచ్ఛంద సంస్థను ఏర్పాటు చేసి సేవా కార్యక్రమాలు చేస్తున్నారు. మంచు మనోజ్ తన పుట్టినరోజు సందర్భంగా తన సతీమణి రాజకీయ రంగ ప్రవేశంపై కీలక వ్యాఖ్యలే చేశారు. కానీ తన సతీమణి మౌనిక ఏ పార్టీ నుంచి పోటీ చేస్తారన్న దానిపై స్పష్టత ఇవ్వలేదు. అయితే ఈ కుటుంబం టీడీపీకి సన్నిహితంగా ఉంటోంది. తరచుగా మంత్రి నారా లోకేశ్‌తో మనోజ్ భేటీ అవుతున్నారు. ఈ నేపథ్యంలో టీడీపీతోనే వీరి రాజకీయాలు కొనసాగుతాయా? లేక వైసీపీ, జనసేన, బీజేపీలో ఏదో ఒక పార్టీ వైపు చూస్తారా.? అనేది స్పష్టత రావాల్సి ఉంది.ఇక భూమా కుటుంబానికి టీడీపీ, వైసీపీతో మంచి సంబంధాలే ఉన్నాయి. భూమా దంపతులు ఈ రెండు పార్టీల నుంచి ప్రజా ప్రతినిధులు అయ్యారు. దాంతో టీడీపీలో అఖిలప్రియ రాజకీయంగా స్థిరపడినందున మౌనికా రెడ్డి వేరే ప్రత్యామ్నాయలు చూసుకుంటారా అన్న చర్చ సాగుతోంది. గతంలో చిరంజీవి పెట్టిన ప్రజారాజ్యంలో పార్టీలో భూమా దంపతులు పనిచేయడంతో..మౌనిక జనసేన వైపు వెళ్లొచ్చన్న టాక్ కూడా వినిపిస్తోంది. మరోవైపు మంచు మనోజ్ తండ్రి మోహన్‌బాబు, సోదరుడు విష్ణు వైసీపీతో సంబంధాలు మెయింటెన్ చేస్తున్నారు. మంచు విష్ణుకు అతని భార్య తరఫున..వైసీపీ అధినేత జగన్ బంధువు అవుతారు. దీంతో మనోజ్ అటువైపు వెళ్లకపోవచ్చన్న టాక్ నడుస్తోందిప్రస్తుతానికి అయితే భూమా మౌనికా రెడ్డి పొలిటికల్ ఎంట్రీ కన్ఫామ్ కావడంతో..కర్నూలు జిల్లా రాజకీయాల్లో ఇంట్రెస్టింగ్ డిస్కషన్ స్టార్ట్ అయింది. అక్కా, చెల్లెలు ఇద్దరూ కోఆర్డినేట్ చేసుకుని రాజకీయంగా ముందుకు సాగుతారా? లేక రాజకీయ వారసత్వం కోసం చెరో పార్టీ నుంచి ఎదురెదురుగా పోటీ పడుతారా? అనేది చూడాలి.

# విశాఖకు నగరానికి మహర్దశ

**విశాఖపట్టణం, మే 22, పెన్ పవర్:**
విశాఖ నగరాన్ని రాబోయే 50 ఏళ్ల అవసరాలకు తగ్గట్టుగా అభివృద్ధి చేసేందుకు ఏపీ ప్రభుత్వం మాస్టర్ ప్లాన్‌ను సిద్ధం చేస్తోంది. ఇందులో భాగంగా రాంబిల్లి నుంచి భోగాపురం వరకు 102 కిలోమీటర్ల మేర సెమీ రింగురోడ్డు నిర్మించనున్నారు. భోగాపురం విమానాశ్రయానికి ఏడు కనెక్టింగ్ రోడ్లు, బీచ్ కారిడార్‌తో పాటు రూ.14 వేల కోట్లతో భారీ తాగునీటి ప్రాజెక్టును చేపట్టనున్నారు. ఉత్తరాంధ్రను ప్రత్యేక అభివృద్ధి జోన్‌గా మారుస్తూ ఆర్థిక కారిడార్‌ను బలోపేతం చేయడమే ఈ ప్రాజెక్టుల ప్రధాన లక్ష్యంగా ప్రభుత్వం చెబుతోంది.ఆంధ్రప్రదేశ్ ఆర్థిక రాజధానిగా ఎదుగుతున్న విశాఖపట్నం నగరాన్ని రాబోయే 50 ఏళ్ల అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకమైన ప్రణాళికలను అమలు చేస్తోంది. వీఎంఆర్డీఏ మాస్టర్ ప్లాన్ సమీక్షలో పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. సుమారు 6,836 చదరపు కిలోమీటర్ల విస్తీర్ణంలో ఉన్న వీఎంఆర్డీఏ పరిధిని మరింత పటిష్టం చేస్తూ.. నగరం నలుమూలలా విస్తరించేలా చర్యలు చేపట్టారు.విశాఖ నగరంలో పెరుగుతున్న ట్రాఫిక్ రద్దీని తగ్గించడానికి, పారిశ్రామిక ప్రాంతాలను అనుసంధానించడానికి రాంబిల్లి నుంచి భోగాపురం వరకు 102 కిలోమీటర్ల పొడవైన సెమీ రింగురోడ్డును ప్రభుత్వం ప్రతిపాదించింది. ఈ ప్రాజెక్టుకు సంబంధించిన డీపీఆర్ ఈ నెలాఖరు నాటికి సిద్ధం కానుంది. ఈ రోడ్డు అందుబాటులోకి




వస్తే.. నగరం మధ్యలోకి భారీ వాహనాలు రాకుండా నేరుగా హైవేలకు అనుసంధానం అయ్యే అవకాశం ఉంటుంది. దీనివల్ల రవాణా ఖర్చులు తగ్గడమే కాకుండా నగర శివారు ప్రాంతాలు వేగంగా అభివృద్ధి చెందుతాయి.నిర్మాణంలో ఉన్న భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయానికి ప్రాధాన్యతనిస్తూ.. దానికి ఏడు కనెక్టింగ్ రోడ్లను వీఎంఆర్డీఏ నిర్మిస్తోంది. ఇప్పటికే మూడు రోడ్ల నిర్మాణం పూర్తి కాగా.. మిగిలినవి తుది దశలో ఉన్నాయి. విశాఖ నగరం నుంచి భోగాపురం వరకు పర్యాటక రంగాన్ని ప్రోత్సహించేలా ప్రత్యేక బీచ్ కారిడార్‌ను కూడా ప్రతిపాదించారు. ఇది పర్యాటకులకు సరికొత్త అనుభూతిని అందించడమే కాకుండా సముద్ర తీర ప్రాంతాల్లో మౌలిక సదుపాయాల కల్పనకు దోహదపడుతుంది. నగరవాసుల ప్రాథమిక అవసరాలను తీర్చేందుకు రూ.14 వేల కోట్లతో భారీ తాగునీటి ప్రాజెక్టును ప్రభుత్వం చేపట్టింది. ఈ ప్రాజెక్టు పూర్తయితే విశాఖలోని 95 శాతం ఇళ్లకు స్వచ్ఛమైన తాగునీరు అందుతుందని మంత్రి నారాయణ వివరించారు. అలాగే మాస్టర్ ప్లాన్ విషయంలో స్థానిక ప్రజాప్రతినిధుల నుంచి వచ్చిన 90 శాతం వినతులను అధికారులు పరిష్కరించారు. ఉత్తరాంధ్రను ప్రత్యేక అభివృద్ధి జోన్‌గా మార్చడమే లక్ష్యంగా.. విశాఖ ఎకనామిక్ కారిడార్‌ను బలోపేతం చేస్తూ ఐటీ, ఫార్మా, లాజిస్టిక్స్ రంగాలకు పెద్దపీట వేస్తున్నారు. ఈ సమీక్షలో తీసుకున్న నిర్ణయాలు విశాఖను గ్లోబల్ సిటీగా మార్చడంలో కీలక పాత్ర పోషించనున్నాయని అధికారులు వెల్లడించారు.

# ఎట్టకేలకు నెరవేరిన కోరిక 12 ఏళ్ల తర్వాత మోక్షం

**విశాఖపట్టణం, మే 22, పెన్ పవర్:**
ఆంధ్రప్రదేశ్ ప్రజల చిరకాల కోరిక నెరవేరింది.. ఎట్టకేలకు రాష్ట్ర విభజన సమయంలో ఇచ్చిన హామీని కేంద్రం నిలబెట్టుకుంది. విశాఖపట్నం కేంద్రంగా కొత్తగా దక్షిణ కోస్తా రైల్వే జోన్‌ను ఏర్పాటు చేస్తూ కేంద్రం గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేసింది. ఈ కొత్త రైల్వే జోన్ 2026 జూన్ 1 నుంచి అధికారికంగా అమల్లోకి వస్తుందని కేంద్రం పేర్కొంది. విశాఖ జోన్ పరిధిలోకి విశాఖపట్నం, గుంటూరు, విజయవాడ, గుంతకల్లు డివిజన్లు వచ్చేశాయి. ఈస్ట్ కోస్ట్ రైల్వే పరిధిలో కొత్త రైల్వే డివిజన్ రాయగడ కేంద్రంగా ఏర్పాటైంది.. వాల్తేరు డివిజన్‌ను విభజించారు. ఈస్ట్ కోస్ట్ రైల్వే కింద రాయగడ కేంద్రంగా ఏర్పాటయ్యే కొత్త డివిజన్ పనిచేస్తుందని తెలిపారు. గత నెల 28న విశాఖపట్నంలో గూగుల్ ఏఐ డేటా సెంటర్ శంకుస్థాపన కార్యక్రమానికి హాజరైన రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్ విశాఖ కొత్త రైల్వే జోన్ ఏర్పాటుపై ప్రకటన చేశారు. జూన్ 1 నుంచి నోటిఫై చేస్తామన్నారు.. చెప్పినట్లుగానే గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేశారు.తాజాగా గెజిట్ విడుదల చేయడంతో.. ఇకపై దక్షిణ మధ్య రైల్వే పరిధిలో సికింద్రాబాద్, హైదరాబాద్, నాందేడ్ డివిజన్లు మాత్రమే ఉంటాయి. అలాగే మొన్నటి వరకు ఖుర్దా రోడ్ డివిజన్‌లో ఉన్న ఇచ్ఛాపురం టు పలాస రైలు మార్గం విశాఖపట్టణం డివిజన్‌కు బదిలీ చేశారు. అలాగే రాయచూర్ – వాడి సెక్షన్‌ను గుంతకల్ డివిజన్ నుంచి సికింద్రాబాద్ డివిజన్‌కు మార్చారు. గుంటూరు డివిజన్‌లో ఉన్న పగిడిపల్లి – విష్ణుపురం మార్గం సికింద్రాబాద్ డివిజన్‌కు బదిలీ చేశారు. సికింద్రాబాద్ డివిజన్‌లో ఉన్న కొండపల్లి – మోటుమర్రి మార్గాన్ని విజయవాడ డివిజన్‌కు మార్చారు. సింగపూర్ రోడ్ – విజయనగరం రాయగడ, విశాఖపట్టణం డివిజన్ల మధ్య కొత్త సరిహద్దుగా ఫిక్స్ అయ్యింది. రైల్వే బోర్డు సౌత్ కోస్ట్, ఈస్ట్ కోస్ట్ రైల్వే డివిజన్ల మధ్య సరిహద్దుల వివరాలను గెజిట్‌లో పేర్కొంది. జూన్ 1, 2026 నుంచి కొత్త రైల్వే జోన్‌తో పాటుగా ఈ మార్పులు అమల్లోకి వస్తాయి.ఆంధ్రప్రదేశ్ విభజన సమయంలో విశాఖపట్నం కేంద్రంగా కొత్త రైల్వే జోన్ ఏర్పాటు చేస్తామని కేంద్రం ప్రకటించింది. చివరికి 2019 ఫిబ్రవరిలో కొత్త జోన్ ఏర్పాటు చేయడంపై ప్రకటన చేశారు.. ఆ తర్వాత ఎలాంటి ప్రకటన రాలేదు. 2024లో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కేంద్రంతో సంప్రదింపులు జరిపింది. చివరికి 2025 జనవరిలో కేంద్రం డీపీఆర్‌కు ఆమోదం తెలపగా..

ఆ వెంటనే ప్రధాని మోదీ విశాఖపట్నం వచ్చిన మమయంలో రైల్వే జోన్ కార్యాలయం భవన నిర్మాణానికి శంకుస్థాపన చేసిన సంగతి తెలిసిందే. ప్రస్తుతం ఆ భవన నిర్మాణ పనులు కొనసాగుతున్నాయి. అలాగే కొత్త రైల్వే జోన్‌కు అవసరమైన అధికారుల్ని ఇప్పటికే నియమించారు. అలాగే ఇతర రైల్వే డివిజన్ల నుంచి కొత్త విశాఖపట్నం జీఎం ఆఫీసులో పనిచేయడానికి ఆప్షన్లు కోరగా.. ఏకంగా 3వేలమంది ఆసక్తి కనబరిచారు. త్వరలోనే మిగిలిన ఉద్యోగుల్ని నియమించే అవకాశం ఉంది. ఇప్పుడు తాజాగా కీలకమైన గెజిట్ నోటిఫికేషన్ రావడంతో అధికారిక కార్యకలాపాలు జూన్ 1 నుంచి ప్రారంభంకానున్నాయి.

# కూటమి వైపు చూస్తున్న వైసీపీ నేతలు

**విజయవాడ, మే 22, పెన్ పవర్:** ఏపీలో రాజ్యసభ పదవుల సందడి మొదలైంది. నలుగురు పదవీ విరమణ చేయనున్నారు. ఆ నాలుగు పదవులు కూటమికి దక్కనున్నాయి. అయితే రాజ్యసభ పదవులకు ముగ్గురు వైసీపీ సభ్యులు పదవీ విరమణ చేయనున్నారు. అందులో ఇద్దరు పరిస్థితి ఏంటనేది తెలియాల్సి ఉంది. వారిద్దరూ తెలుగుదేశం పార్టీలో చేరుతారన్న ప్రచారం నడుస్తోంది. అందులో ఒకరు బిజెపి లోకి వెళ్లిన ఆశ్చర్యపోనవసరం లేదన్న టాక్ నడుస్తోంది. ప్రధానంగా పిల్లి సుభాష్ చంద్రబోస్, ఆళ్ల అయోధ్య రామిరెడ్డి చుట్టూ ఇప్పుడు కొత్త ప్రచారం మొదలైంది. ఇందులో సుభాష్ చంద్రబోస్ టిడిపి వైపు.. ఆళ్ల అయోధ్య రామిరెడ్డి బిజెపి వైపు వెళ్తారని పొలిటికల్ వర్గాల్లో చర్చ నడుస్తోంది. వచ్చేనెల 21తో వారి రాజ్యసభ పదవీకాలం ముగియనుంది. వారి స్థానంలో కొత్త వారి ఎంపిక కోసం ఈరోజు ఎన్నికల సంఘం నోటిఫికేషన్ జారీ చేయనుంది.ఏపీ నుంచి ఆళ్ల అయోధ్య రామిరెడ్డి, పిల్లి సుభాష్ చంద్రబోస్, పరిమళనత్వాని, సానా సతీష్ పదవి విరమణ చేయనున్నారు. ఇందులో సతీష్ టీడీపీకి చెందిన రాజ్యసభ సభ్యుడు. ఏడాది కిందట ఆయనకు రాజ్యసభ పదవి దక్కింది. ఆ సమయంలోనే మరోసారి రెన్యువల్ చేస్తామని హామీ ఇచ్చారు. మరోవైపు పరిమళానత్వాన్ని బిజెపి కోటాలో అప్పట్లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అవకాశమిచ్చింది. అయితే ఆళ్ల అయోధ్య రామిరెడ్డి తో పాటు పిల్లి సుభాష్ చంద్రబోస్ రాజకీయ అడుగులు ఎటు వేస్తారా అనే చర్చ నడుస్తోంది. ఎందుకంటే ఆ ఇద్దరు నేతలు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకత్వంపై అసంతృప్తిగా ఉన్నట్లు తెలుస్తోంది. అందుకే వైసీపీకి గుడ్ బై చెబుతారని ప్రచారం సాగుతోంది.ఆది నుంచి ఆళ్ల ఫ్యామిలీ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో ఉంటూ వస్తోంది. పార్టీకి అండదండగా నిలుస్తూ వచ్చారు అయోధ్య రామిరెడ్డి. ఆయన స్వతహాగా పారిశ్రామికవేత్త కూడా. జగన్మోహన్ రెడ్డి పార్టీ ఏర్పాటు చేసిన నాటి నుంచి ఆయన వెంట అడుగులు వేస్తారు. అందుకే జగన్ ఆయనకు సుదీర్ఘకాలం రాజ్యసభ పదవి కట్టబెట్టారు. ఆయన సోదరుడు ఆళ్ళ రామకృష్ణారెడ్డికి మంగళగిరి టిక్కెట్ ఇచ్చారు రెండుసార్లు. రామకృష్ణారెడ్డి రెండుసార్లు కూడా విజయం సాధించారు. 2024 ఎన్నికల్లో మాత్రం మొండి చేయి చూపారు. అప్పటినుంచి ఆళ్ల అయోధ్య రామిరెడ్డి పార్టీపై అసంతృప్తితో ఉన్నట్లు ప్రచారం నడుస్తోంది. ఇప్పుడు రాజ్యసభ పదవీకాలం ముగియడంతో ఏదో ఒక నిర్ణయానికి వస్తారని పొలిటికల్ వర్గాల్లో టాక్ ఉంది.పిల్లి సుభాష్ చంద్రబోస్ ది అదే పరిస్థితి. ఆయన కాంగ్రెస్ పార్టీలో సుదీర్ఘకాలం కొనసాగుతూ మంత్రిగా కూడా వ్యవహరించారు. తర్వాత జగన్ వెంటే అడుగులు వేశారు. ఆ పార్టీ తరపున పోటీ చేసి ఓడిపోయారు. అందుకే జగన్ ఆయనకు రాజ్యసభ అవకాశము ఇచ్చారు. మొన్నటి ఎన్నికల్లో ఆయన కుమారుడికి టికెట్ అడిగితే జగన్ నిరాకరించారు. అప్పటినుంచి ఆయన అసంతృప్తితో ఉన్నట్లు ప్రచారం నడిచింది. ఇప్పుడు భవిష్యత్తులో కుమారుడికి వైసీపీ టికెట్ దక్కేలా లేదు. అందుకే ఆయన సీరియస్ గా ఆలోచన చేస్తున్నట్లు తెలుస్తోంది. టిడిపి వైపు మొగ్గు చూపుతున్నట్లు సమాచారం. మొత్తానికైతే ఇద్దరు రాజ్యసభ పదవులు వదులుకున్న తర్వాత వైసీపీకి గుడ్ బై చెబుతారన్న టాక్ నడుస్తోంది. మరి అందులో ఎంత వాస్తవం ఉందో తెలియాలి.

# రామ్మోహననాయుడుకు పదవీ గండం...

**శ్రీకాకుళం, మే 22, పెన్ పవర్:** కేంద్ర మంత్రివర్గ విస్తరణ ఉంటుందన్న బలమైన చర్చ నడుస్తోంది. నరేంద్ర మోడీ మూడోసారి అధికారంలోకి వచ్చి రెండేళ్లు సమీపిస్తోంది. ఈ తరుణంలో కేంద్ర మంత్రివర్గ విస్తరణ ఉంటుందన్న ప్రచారం నడుస్తోంది. కొత్త టీం రావడంతో పాటు కొందరి మంత్రుల ఉద్వాసన ఉండబోతుందన్న టాక్ కూడా ఉంది. కొందరి మంత్రి పదవులు చేర్పులు మార్పులు ఖాయమన్న చర్చ నడుస్తోంది. అందులో భాగంగా ఏపీ నుంచి కింజరాపు రామ్మోహన్ నాయుడు శాఖ మార్పు ఉంటుందన్న టాక్ నడుస్తోంది. పౌర విమానయాన శాఖ నుంచి ఆయనకు వేరే శాఖకు బదిలీ చేస్తారని కూడా తెలుస్తోంది. పౌర విమానయాన శాఖ పరిధిలో ఇటీవల జరిగిన పరిణామాలతో రామ్మోహన్ నాయుడు మార్పు అనివార్యం అని సమాచారం. అయితే రామ్మోహన్ నాయుడుకు ఏ శాఖ ఇస్తారు అనేది ఇప్పుడు హాట్ టాపిక్ అవుతోంది.శ్రీకాకుళం ఎంపీగా మూడోసారి విజయం సాధించిన కింజరాపు రామ్మోహన్ నాయుడును కేంద్ర క్యాబినెట్ లోకి తీసుకున్నారు. ఎన్డీఏలో తెలుగుదేశం కీలక భాగస్వామి కావడంతో రామ్మోహన్ నాయుడుకు కీలకమైన పౌర విమానయాన శాఖ దక్కింది. అయితే పౌర విమానయాన శాఖ అనేది ఇప్పటికే ప్రైవేటీకరణ ఎక్కువగా జరిగింది. దీంతో ఆ శాఖ పరిధిలో చేసే అవకాశం ఏదీ లేదు. 2014లో కూడా ఎన్డీఏలో కీలక భాగస్వామ్యం పార్టీగా టిడిపి ఉండేది. ఆ సమయంలో కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రిగా అశోక్ గజపతిరాజు వ్యవహరించేవారు. 2018లో టిడిపి ఎన్ డి ఏ కు గుడ్ బై చెప్పిన తర్వాత ఆ పదవిని వదులుకున్నారు అశోక్ గజపతిరాజు. దానిని కొనసాగింపుగా రామ్మోహన్ నాయుడుకు ఆ పదవి దక్కింది. అయితే పౌర విమానయాన శాఖలో నిత్యం ఏదో ఒక వివాదం జరుగుతూనే ఉంది. దీంతో అది రామ్మోహన్ నాయుడుకు మైనస్ గా మారింది. అందుకే ఆయన శాఖ మార్పు ఉంటుందన్న టాక్ మొదలైంది.రామ్మోహన్ నాయుడుకు కొత్తగా పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రిగా అవకాశం దక్కే ఛాన్స్ కనిపిస్తోంది. ఎందుకంటే ఆ పదవిని ఆయన తండ్రి కింజరాపు ఎర్రం నాయుడు నిర్వర్తించారు. 1996 సమయంలో జాతీయస్థాయిలో కూటమి ప్రభుత్వాలు నడుస్తుండేవి. ఆ సమయంలో టిడిపి కీలకంగా ఉండేది. అందుకే ఎర్రం నాయుడుకు గ్రామీణాభివృద్ధి శాఖతోపాటు పంచాయతీరాజ్ శాఖ దక్కింది. ఒక విధంగా ఉమ్మడి రాష్ట్రంలో ఎర్రం నాయుడు ప్రాబల్యం ఆశాఖ ద్వారానే పెరిగింది. ఇప్పుడు మరోసారి రామ్మోహన్ నాయుడుకు అదే శాఖ కేటాయిస్తారని పొలిటికల్ వర్గాల్లో ప్రచారం జరుగుతోంది. చూడాలి మరి ఏం జరుగుతుందో..

# అటాక్ మోడ్ లోకి వైసీపీ...

**విజయవాడ, మే 22, పెన్ పవర్:** ఏపీ పొలిటికల్ గేమే సెపరేట్. ఏ చిన్న అంశాన్ని అయినా రాజకీయ అస్త్రంగా వాడుకునేందుకు అటు కూటమి..ఇటు వైసీపీ ఏ మాత్రం వెనక్కి తగ్గట్లేదు. గత ఎన్నికల్లో ఓడిపోయినప్పటి నుంచి అడపాదడపా పార్టీ యాక్టివిటీ, నేతల ప్రెస్‌మీట్లు తప్ప..వైసీపీ దూకుడుగా సర్కార్ మీద అటాక్ చేసింది లేదు. అయినా మీటింగ్ ఏదైనా, సమావేశం మరేదైనా ఫ్యాన్ పార్టీని టార్గెట్ చేస్తూనే ఉన్నారు టీడీపీ నేతలు. మొన్నటివరకు మావిగన్ రచ్చ..అంతకముందు నకిలీ మద్యం అరెస్టులు, దాడులతో వైసీపీని కార్నర్ చేశారు. ఆ తర్వాత వైఎస్ మరణం అంటూ జగన్‌ను టార్గెట్ చేసి బొత్సను ఇరకాటంలో పెట్టేలా పొలిటికల్ గేమ్‌కు తెరదీశారు. లేటెస్ట్‌గా వైసీపీని గొడ్డలి పార్టీ అంటూ పిలవడం స్టార్ట్ చేశారు.సీఎం చంద్రబాబు, టీడీపీ వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి లోకేశ్ సహా టీడీపీ నేతలంతా వైసీపీని గొడ్డలి పార్టీ అంటూ ప్రస్తావిస్తున్నారు. ఈ ప్రచారం కాస్త గ్రామ స్థాయి వరకు చేరి.. కింది స్థాయి టీడీపీ నేతలు కూడా ఫ్యాన్ పార్టీని గొడ్డలి పార్టీగా పిలుచుకునే పరిస్థితి ఏర్పడిందంటున్నారు. టీడీపీ చేస్తున్న పొలిటికల్ టీజింగ్‌కు..వైసీపీ నుంచి సరైన కౌంటర్లు పడటం లేదన్న టాక్ ఉంది. మాజీమంత్రులు పేర్నినాని, కాకాణి గోవర్ధన్‌రెడ్డి లాంటి వారు రియాక్ట్ అయినా..వారి వాదన బలంగా ప్రజల్లోకి వెళ్లలేదన్న ఒపీనియన్స్ వ్యక్తం అవుతున్నాయి. చంద్రబాబు నుంచి సాధారణ కార్యకర్త వరకూ గొడ్డలి పార్టీ అంటూ వైసీపీకి నామకరణం చేసి మరీ పేరుని ఫిక్స్ చేయడంతో ఫ్యాన్ పార్టీకి బానే డ్యామేజ్ అవుతుందన్న గుసగుసలు మొదలయ్యాయి.ఏడేళ్ల క్రితం 2019 ఎన్నికల ముందు జరిగిన వివేకానందరెడ్డి హత్యను ఉదహరిస్తూ..గొడ్డలితో వేటు వేసి చంపేశారని..తన మీద తోసేసే ప్రయత్నం చేశారని పదేపదే బహిరంగ సభలలో చంద్రబాబు చెబుతూ వస్తున్నారు. వైసీపీ వారే ఆ హత్య చేసి తనని లాగాలని చూశారని విమర్శిస్తూ గొడ్డలి పార్టీ అని పేరు పెట్టారు. ఇక మంత్రులు, నాయకులు అంతా కూడా గొడ్డలి పార్టీ అంటూ వైసీపీపై బిగ్ సౌండ్ చేస్తున్నారు. ఈ విమర్శలకు స్ట్రాంగ్ ఆన్సర్ చెప్పలేక వైసీపీ తన మీద పడిన ఆ పేరుని తుడుచుకోలేక సతమతం అవుతోందన్నది ఓపెన్ సీక్రెట్. ఒక విధంగా చూస్తే వైసీపీ డిఫెన్స్‌లో పడిందన్న టాక్ వినిపిస్తోంది. అధికార టీడీపీ చేసే విమర్శలకు వివరణ ఇస్తున్నా..అగ్రెసివ్ మోడ్‌లో అటాక్ చేయలేకపోతోంది. దాంతో గొడ్డలి పార్టీ అంటూ టీడీపీ చేస్తున్న ప్రచారం జనంలో నలుగుతోంది. అది కాస్త ఎంతదాకా వెళ్తోంది అన్నదే వైసీపీలో చర్చగా ఉంది. అయితే నేరుగా జగనే..కౌంటర్ ప్లాన్ చేశారని..అందుకే మీడియా ముందుకొచ్చి మరీ గొడ్డలి పార్టీ అంటూ టీడీపీ పెట్టిన పేరుకు రివర్స్ అటాక్ చేశారని అంటున్నారుఎవరిది గొడ్డలి పార్టీ అంటూ టీడీపీపై రివర్స్ అటాక్ చేశారు జగన్. ఎవరిది గన్ కల్చర్..ఎవరివి హత్యా రాజకీయాలు అంటూ ప్రశ్నించారు. తమ కుటుంబంలో ముగ్గురు బలైపోయారు..తాము బాధితులం..బలైపోయింది కూడా తామేనని చెప్పుకొచ్చారు. తన తాత రాజారెడ్డిని చంపింది టీడీపీ వాళ్లు కాదా.? అప్పుడు చంద్రబాబు సీఎంగా లేరా అంటూ క్వశ్చన్ చేశారు. వైఎస్ఆర్‌ను పులివెందులకే పరిమితం చేయాలనే రాజకీయ కోణంతో తన తాతను హత్య చేశారని ఆరోపించారు. నిందితులను హైదరాబాద్ ఎన్టీఆర్ ట్రస్ట్ భవన్‌లో దాచిపెట్టి కాపాడలేదా అంటూ ప్రశ్నించారు. తన నాన్నను అసెంబ్లీకి ఎలా వస్తావో చూస్తానని చంద్రబాబు అన్నారని..అలా అన్న రెండు రోజులకు హెలికాప్టర్ ప్రమాదంలో వైఎస్ఆర్ చనిపోయారన్నారు జగన్.వివేకా హత్య జరిగినప్పుడు చంద్రబాబు అధికారంలో ఉన్నారని గుర్తు చేశారు. బాలకృష్ణ ఇంట్లో గన్ ఫైరింగ్ ఘటనను ప్రస్తావించారు జగన్. హరికృష్ణ యాక్సిడెంట్‌లో చనిపోతే..చంద్రబాబు పరామర్శకు పోయి కేటీఆర్‌తో పొత్తులపై మాట్లాలేదా? ఎన్టీఆర్ చావుకు చంద్రబాబు కారణం కాదా.? అంటూ ఎకరవు పెట్టారు. వంగవీటి రంగాను దారుణంగా నరికి చంపినప్పుడు చంద్రబాబు సీఎంగా ఉన్నారన్న విషయం మర్చిపోవద్దన్నారు. రంగా హత్యలో చంద్రబాబు పాత్రపై హరిరామజోగయ్య తన పుస్తకంలో రాసుకున్నారని చెప్పారు. చంద్రబాబు కుట్రలపై తోడల్లుడు దగ్గుబాటి వెంకటేశ్వరావు పుస్తకంలో వివరంగా రాశారన్నారు. తాను మంచివాడిని కాబట్టే తన తాతను చంపిన వాళ్లు ప్రశాంతంగా బతుకుతున్నారన్నారు జగన్. అయితే జగన్ ఇన్ని విషయాలను ప్రస్తావించినా ..గొడ్డలి పార్టీ అనే పేరు జనంలో నుంచి పోయేదెట్లా అనే చర్చ అయితే కొనసాగుతోంది

Printed by Published by GANTYADA APPARAO on behalf of GANTYADA APPARAO, printed at SRI SAI GANGA PRINTERS AND PUBLICATIONS D.NO: 49-1-35, MIRIYALAPALEM CENTER, RAILWAY STATION ROAD, PRAKASAM, ANDHRA PRADESH - 523001 and published at Plot No: 29, H.NO: 1-24-725, Sri Gayatri Nilayam, Dwaraka Nagar, Tirumalagiri, Secundrabad, Telangana. Editor : GANTYADA APPARAO. PRGI Registration No. "TGTEL/25/A3106". e-mail : editorpenpower@gmail.com, Mobile: 9059465965

## ప్రపంచంలోనే మోస్ట్ డెడ్లీయెస్ట్ ఏజెన్సీ.. ఆ 'అజ్ఞాత వ్యక్తులు' మన RAW వాళ్లేనా?




ప్రపంచంలో అత్యంత పవర్‌ఫుల్ ఇంటెలిజెన్స్ ఏజెన్సీ అనగానే అందరికీ ఇజ్రాయెల్‌కు చెందిన 'మొసాద్' గుర్తుకొస్తుంది. కానీ, గత ఐదేళ్లుగా జరుగుతున్న కొన్ని నమ్మలేని సంఘటనలు చూస్తుంటే.. ఇప్పుడు మన ఇండియాకు చెందిన 'రా'.. ప్రపంచంలోనే మోస్ట్ డెడ్లీయెస్ట్ ఏజెన్సీగా మారిందా? అనే చర్చ నెట్టింట జోరుగా సాగుతోంది. గడిచిన ఐదేళ్లలో 15 మందికి పైగా మోస్ట్ వాంటెడ్ అంతర్జాతీయ టెర్రరిస్ట్ మాస్టర్‌మైండ్లను ఎవరో 'అజ్ఞాత వ్యక్తులు' మట్టుబెట్టారు. ఈ సీక్రెట్ ఆపరేషన్ల వెనుక ఉంది మన దేశపు ఇంటెలిజెన్స్ ఏజెన్సీనేనా అనే ఆసక్తికరమైన వివరాలు ఇప్పుడు చూద్దాం..

**ఐదేళ్లలో ఎగిరిపోయిన వికెట్లు ఇవే:**
భారత్‌పై దాడులకు తెగబడిన ఎంతోమంది టెర్రరిస్ట్ లీడర్లు గత ఐదేళ్లలో వరుసగా ప్రాణాలు కోల్పోయారు. పుల్వామా దాడి సూత్రధారి హంజా బుర్హాన్ (మే 2026), లష్కరే తోయిబాకు చెందిన షేక్ యూసుఫ్ అఫ్రిది (ఏప్రిల్ 2026), రజావుల్లా నిజామనిలతో పాటు హాఫిజ్ మహ్మద్ జమీల్, పఠాన్‌కోట్ దాడి నిందితుడు షాహిద్ లతీఫ్, ఐసీ–814 హైజాక్ నిందితుడు జాహిద్ అఖుండ్.. ఇలా ఒకరి తర్వాత ఒకరు పాకిస్తాన్ గడ్డపైనే హతమయ్యారు.

**ఎవరా అజ్ఞాత వ్యక్తులు?:**
సినిమా స్టైల్‌లో టెర్రరిస్టుల ఇళ్లలోకి దూరి మరీ కాల్చి చంపేస్తున్న ఆ 'అజ్ఞాత వ్యక్తులు' ఎవరు అనేది ఇప్పటికీ ఒక పెద్ద మిస్టరీ. వీళ్లను ఎవరు పంపుతున్నారు? వీళ్లకు ఫండింగ్ ఎక్కడి నుంచి వస్తోంది? అనే దానికి ఎక్కడా ఎలాంటి అధికారిక ఆధారాలు లేవు. కానీ, సోషల్ మీడియాలో మాత్రం దీని వెనుక పక్కాగా ఇండియన్ 'రా' (=ూఔ) ఏజెన్సీ హస్తం ఉందేమోనంటూ విపరీతమైన చర్చ జోరుగా నడుస్తోంది.

**పాకిస్తాన్ కూడా వణికిపోతోంది:**
ట్విస్ట్ ఏంటంటే.. పాకిస్తాన్ జనాలు కూడా దీని వెనుక భారత ఇంటెలిజెన్స్ ఏజెన్సీ పాత్రే ఉందని గట్టిగా నమ్ముతున్నట్లు సమాచారం.తమ దేశంలో స్వేచ్ఛగా తిరుగుతున్న టెర్రరిస్టులు ఇలా వరుసగా చనిపోతుండటంతో పాకిస్తాన్ రక్షణ సంస్థలు కూడా షాక్‌లో ఉన్నాయట. అయితే ఇక దీనిపై ఎలాంటి అధికారిక కన్ఫర్మేషన్ లేదు, కేవలం సోషల్ మీడియా టాక్ మాత్రమే.

**హాలీవుడ్ రేంజ్ సినిమాలు రావడం ఖాయం:**
ఒకవేళ సోషల్ మీడియాలో జరుగుతున్న ఈ ప్రచారం గనుక నిజమైతే.. ప్రపంచంలోనే నంబర్ వన్ సక్సెస్ రేట్ ఉన్న ఏజెన్సీగా 'రా' సరికొత్త రికార్డు సృష్టించినట్లే. ఇక మనకు హాలీవుడ్ స్పై సినిమాల్లో చూపించే మిషన్ల కంటే ఇవి చాలా పెద్దవని చెప్పాలి. ఇక భవిష్యత్తులో మన 'రా' ఆపరేషన్ల మీద 'ధురంధర్ ' లాంటి మైండ్ బ్లోయింగ్ యాక్షన్ సినిమాలు మరిన్ని పుట్టుకురావడానికి ఇది గట్టి లైన్ ఇస్తుందనడంలో సందేహం లేదు.
భారతదేశ సరిహద్దుల వెలుపల శత్రువుల గుండెల్లో నిద్రపోతున్న ఆ అజ్ఞాత వీరులు ఎవరైనా కావచ్చు.. కానీ భారత్‌ను టార్గెట్ చేసిన టెర్రరిస్టులు మాత్రం వరుసగా మట్టికరుస్తున్నారు. ఇక అధికారికంగా ఎలాంటి నిజాలు బయటకు రాకపోయినా, మన ఇంటెలిజెన్స్ ఏజెన్సీల పవర్ ఏంటో ప్రపంచానికి చూపించడానికి ఈ అంచనాలు, చర్చలు చాలు. ఏది ఏమైనా, దేశ రక్షణ విషయంలో మనవాళ్లు తీసుకుంటున్న స్టెప్స్ ఇప్పుడు గ్లోబల్ లెవెల్లో హాట్ టాపిక్‌గా మారాయి..

## రంపచోడవరంలో టీడీపీ డీలా పడుతోందా...?




రంపచోడవరం.. ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలోని కీలకమైన ఎస్టీ నియోజకవర్గం. గతంలో వైసీపీకి బలంగా ఉన్న నియోజకవర్గంలో గత 2024 ఎన్నికల్లో టీడీపీవిజయం సాధించింది. వాస్తవానికి 2009 నుంచి చూసుకుంటే.. అప్పట్లో కాంగ్రెస్ విజయం సాధించింది. 2014, 2019 ఎన్నికల్లో వైసీపీ అభ్యర్థులు విజయం దక్కించుకున్నారు. మరోవైపు.. వైసీపీ తన పార్టీ తరఫున పోటీ చేసే వారిని మార్చినప్పటికీ..ఇ క్కడ నుంచి విజయం దక్కించుకోవడంగమనార్హం.
అయితే.. గత ఎన్నికల్లో కూటమి ప్రభావంతో ఇక్కడ టీడీపీ నాయకురాలు మిరియాల శిరీషా దేవి విజయం సాధించారు. అయితే.. గత మూడు ఎన్నికలతో పోల్చుకుంటే.. ఆమె పెద్దగా మెజారిటీ దక్కించుకోలేక పోయారు. కేవలం 9 వేల ఓట్ల మెజారిటీ మాత్రమే దక్కించుకున్నారు. ఇక, గడిచిన రెండు సంవత్సరాల కాలంలో శిరీషా దేవి గ్రాఫ్ ఎలా ఉందన్న ప్రశ్నకు మాత్రం ఒకింత పెదవి విరుపులే కనిపిస్తున్నాయి. పార్టీపరంగా పెద్దగా దూకుడు కనిపించడం లేదు. మరోవైపు.. వైసీపీ నాయకురాలు, 2019లో విజయం దక్కించుకున్న ధనలక్ష్మి.. అందరినీ కలుపుకొని పోతున్నారు. ఈ పరిణామాలకు తోడు.. వైసీపీ ఇస్తున్న పిలుపు మేరకు నిరసనలు, ధర్నాలను కూడా ఈ నియోజకవర్గంలో ఆమె ముందుండి నడిపిస్తున్నారు. ఎస్టీలకు వైసీపీ హయాంలో జరిగిన మేళ్లను ఆమె వివరిస్తున్నారు. ఇటీవల కొన్నాళ్ల పాటు ఇంటింటి ప్రచారం కూడా చేశారు. జగన్ ఆలోచనల మేరకు.. ఆయన ఇస్తున్న ఆదేశాల మేరకు.. పార్టీపరంగా దూకుడుగా ఉన్నారు. ఇక, టీడీపీ విషయాన్ని చూసుకుంటే.. అసంతృప్తి జ్వాలలు ఎగిసి పడుతున్నాయని అంటున్నారు. వైసీపీ నుంచి వచ్చిన వంతల రాజేశ్వరికి ప్రాధాన్యం లేకపోవడంతోపాటు.. ఎమ్మెల్యే కనీసం తనకు అప్పాయింట్మెంటు కూడా ఇవ్వడం లేదని రాజేశ్వరి, ఆమె కుటుంబం కూడా ఆవేదన తో ఉన్నారు. ఇది అంతర్గత కలహాలకు.. వర్గ పోరుకు దారి తీస్తోంది. అయితే.. ఎన్నికలకు ఇంకా చాలానే సమయం ఉందని భావిస్తున్న ఎమ్మెల్యే వీటిని లైట్ తీసుకుంటున్నారు. దీంతో ఈ నియోజకవర్గంలో పరిస్థితి ఫిఫ్టీ– ఫిఫ్టీ అన్నట్టుగానే మారిందని పరిశీలకులు చెబుతున్నారు.

# అడవిలో ఘోరం.. నలుగురిని బలితీసుకున్న పులి



మహారాష్ట్రలోని చంద్రపూర్ జిల్లాలో ఘోరం చోటుచేసుకుంది. బీడి ఆకుల సేకరణకు వెళ్లిన మహిళలపై పులి దాడి చేసి నలుగురిని చంపేసింది. మొత్తం 13 మంది మహిళలు శు క్రవారం అడవిలోకి వెళ్లగా, పొదల్లో మాటువేసిన పులి ఒక్కసారిగా విరుచుకుపడింది. ఈ హఠాత్ పరిణామంతో మహిళలు చెల్లాచెదురయ్యారు. నలుగురు మాత్రం పులి దాడి నుంచి తప్పించుకోలేకపోయారని అంటున్నారు. ఈ ఘటన మహారాష్ట్ర ఏజెన్సీలో తీవ్ర భయాందోళనకు గురిచేస్తోంది. మానవ రక్తం రుచి చూసిన పులి ఇంకెలా ప్రవర్తిస్తుందనేది తెలియక అటవీ ప్రాంతంలో నివసిస్తున్న వారు టెన్షన్ పడుతున్నారు.
చంద్రపూర్ జిల్లా సిందేవాహి తాలూకా పరిధిలోని అటవీ ప్రాంతంలో పులి దాడి ఘటన స్థానికులను నిలువెల్లా వణికిస్తోంది. 13 మంది మహిళల బృందం ఉదయం 8 గంటల ప్రాంతంలో తునికాకులను సేకరించడానికి అడవిలోకి వెళ్లినట్లు చెబుతున్నారు. ఎప్పట్లానే మహిళలు అడవిలో తూనికాకు సేకరిస్తుండగా, పొదల్లో పొంచి ఉన్న పులి ఒక్కసారిగా వారిపై విరుచుకుపడిందని చెబుతున్నారు. నలుగురు మహిళలు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోగా, మరో తొమ్మిది మంది తీవ్రంగా గాయపడ్డారు. గాయపడిన వారిని చికిత్స నిమిత్తం హుటాహుటిన సమీప ఆసుపత్రికి తరలించారు. ఈ ప్రాంతంలో గత కొంతకాలంగా పులుల సంచారం ఎక్కువగా ఉందని, అటవీ శాఖ అధికారులు అప్రమత్తం చేసినప్పటికీ జీవనోపాధి కోసం అడవిపై ఆధారపడే గిరిజనులు, గ్రామీణులు ఇలాంటి ప్రమాదాల బారిన పడుతున్నారని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.
చంద్రపూర్ జిల్లాలో స్థానికులు అటవీ ఉత్పత్తులపైనే ఆధారపడి జీవిస్తుంటారని చెబుతున్నారు. బీడి ఆకులతోపాటు అడవిలో లభించే రకరకాల పంటలను సేకరించి సంతల్లో అమ్ముకుని పొట్ట నింపుకుంటారు. ఈ ప్రాంతంలో వన్యప్రాణులు, ముఖ్యంగా పులుల సంచారం ఎక్కువగా ఉంటుందనే ఆలోచనతో గుంపులుగా వెళతారు. అయితే ఎన్నడూ లేనట్లు పులి మాటువేసి దాడి చేయడంతో నలుగురు మహిళలు ఒకేసారి ప్రాణాలు కోల్పోవాల్సివచ్చిందని అంటున్నారు. సాధారణంగా మానవుల అలికిడితో పులులు పక్కకు వెళ్లిపోతుంటాయని అటవీ అధికారులు చెబుతున్నారు. కానీ, ఈ సారి పులి మాటు వేసి దాడి చేయడమే టెన్షన్ పెడుతోందని అంటున్నారు. పులి దాడిలో మరణించిన మహిళలు అంతా మధ్య వయస్కులే.. అంతా 45 ఏళ్లలోపు వారే కావడంతో కుటుంబ సభ్యులు కన్నీరుమున్నీరు అవుతున్నారు.

**పులి ఎందుకు దాడి చేస్తుంది?**
సాధారణంగా పులులు క్రూర జంతువులైనప్పటికీ, అవి స్వభావరీత్యా 'షై యానిమల్స్'గా చెబుతారు. అంటే సిగ్గుపడే లేదా మానవ సంచారానికి దూరంగా ఉండే జంతువులని వన్యప్రాణి నిపుణులు చెబుతున్నారు. అడవుల్లో కూడా అవి గుంపులుగా కాకుండా ఒంటరిగా తిరగడానికే ఇష్టపడతాయి. మనుషులు కనిపిస్తే అవి దాడి చేయడం కంటే, అక్కడి నుంచి దూరంగా వెళ్లడానికే ప్రయత్నిస్తాయని వివరిస్తున్నారు. కానీ, చంద్రపూర్ ఘటనలో పులి మాటు వేసి దాడి చేయడం అంతుచిక్కడం లేదని అంటున్నారు. దీనికి పులి మానసిక ఆరోగ్యం కారణమై ఉండొచ్చని విశ్లేషిస్తున్నారు.
పులులు తమ మనుగడకు లేదా తమ పిల్లలకు ముప్పు వాటిల్లుతుందని భావిస్తేనే ఎదురుదాడికి దిగుతాయని చెబుతున్నారు. ముఖ్యంగా మనుషులు పులుల ప్రధాన ఆవాసాలలోకి ప్రవేశించినప్పుడు, అవి తమను తాము రక్షించుకోవడానికి లేదా భయంతో దాడి చేస్తాయని అంటున్నారు. తునికాకు సేకరణ సమయంలో మహిళలు కిందకు వంగి పనిచేస్తుంటారు. అలాంటప్పుడు దూరం నుంచి చూసే పులికి వారు మనుషులుగా కాకుండా, వేరే ఏదైనా జంతువుగా భావించి దాడి చేసి ఉండొచ్చునని అనుమానిస్తున్నారు.

**'రక్తం రుచి' మరిగిన పులితో ప్రమాదమా?**
ఇక చంద్రపూర్ లో దాడి చేసిన పులి.. తర్వాత ఎలా ప్రవర్తిస్తుందనేది టెన్షన్ పెడుతోందని చెబుతున్నారు. ఒకసారి అనుకోకుండానైనా మనిషిపై దాడి చేసి, రక్తం రుచి మరిగిన పులి ప్రవర్తనలో ఊహించని మార్పులు వస్తాయని నిపుణులు చెబుతున్నారు. సాధారణ వన్యప్రాణులను వేటాడటం కంటే మనుషులను వేటాడటం సులభమని పులి గ్రహిస్తే చాలా ప్రమాదమని హెచ్చరిస్తున్నారు. వయసు పైబడిన, గాయపడిన లేదా పళ్ళు ఊడిపోయిన పులులు అడవిలో వేగంగా పరిగెత్తే జింకలు, అడవి పందులను వేటాడలేక, సులభమైన వేట కోసం గ్రామ సరిహద్దుల్లోకి రావడం ప్రారంభిస్తాయని అంటున్నారు.
ఇక అడవులు నశించిపోతుండటం, పులుల సంఖ్యకు సరిపడా అటవీ ప్రాంతం లేకపోవడం వల్ల అవి గ్రామాల వైపు వస్తున్నాయని అంటున్నారు. చంద్రపూర్ జిల్లాలో పులుల సాంద్రత ఎక్కువ. దాంతో తమ పరిధిని విస్తరించుకునే క్రమంలో పులులు అటవీ సమీప గ్రామాలు, వ్యవసాయ పొలాల్లోకి ప్రవేశిస్తూ మనుషులతో సంఘర్షణకు సిద్ధమవుతున్నాయని చెబుతున్నారు. ప్రస్తుత ఘటన నేపథ్యంలో అటవీ ప్రాంత సరిహద్దుల్లో ఉన్న ప్రజలు ఒంటరిగా అడవుల్లోకి వెళ్లవద్దని అధికారులు హెచ్చరిస్తున్నారు. ముఖ్యంగా వేకువజామున, చీకటి పడే సమయాల్లో పులులు ఎక్కువగా సంచరిస్తాయని, ఆ సమయాల్లో సమూహాలుగా వెళ్లడం లేదా అడవిలోకి వెళ్లకుండా ఉండటమే సురక్షితమని సూచిస్తున్నారు.

# 'కాక్రోచ్' పార్టీకి వ్యతిరేకంగా 'హిట్'!!




సోషల్ మీడియాలో ప్రస్తుతం ఒక వింతైన, వినూత్నమైన డిజిటల్ యుద్ధం నడుస్తోంది. యువ విమర్శకులను ఉద్దేశించి సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ చేసిన 'కాక్రోచ్' వ్యాఖ్యలకు నిరసనగా ఈ నెల 15న ట్విటర్ వేదికగా కాక్రోచ్ జనతా పార్టీ పెడుతున్నట్లు ఓ యువకుడు ప్రకటించిన విషయం తెలిసిందే. ఈ వ్యంగ్య పార్టీకి సోషల్ మీడియా వేదికగా విపరీతమైన ఫాలోయింగ్ పెరిగిపోతోంది. రోజురోజుకు ఫాలోవర్ల సంఖ్య పెరుగుతుండటంతో కాక్రోచ్ పార్టీ దూసుకుపోతోంది. ప్రధాన రాజకీయ పార్టీలను మించిన ఫాలోయింగ్ తో కాక్రోచ్ పార్టీ సరికొత్త రికార్డులు సృష్టిస్తోంది. అయితే ఈ కాక్రోచ్ పార్టీకి వ్యతిరేకంగా, 'ఎ౫ు జనతా పార్టీ' పుట్టుకొచ్చింది. బొద్దింకలు (కాక్రోచ్) చంపేందుకు 'హిట్' స్ప్రేను ఎలా వాడుతామో.. సోషల్ మీడియాలో ఈ కాక్రోచ్ పార్టీ జోరుకు బ్రేకులు వేసేందుకు 'హిట్' పేరుతోనే ఓ యూజర్ పార్టీ ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించడం ఆసక్తి రేపుతోంది. దీంతో ఆన్‌లైన్ వేదికగా కాక్రోచ్ వర్సెస్ హిట్ యుద్ధం సెగలు పుట్టిస్తోందని చెబుతున్నారు. తామే ఎమ్మెల్యేలు, ఎంపీలు అంటూ కాక్రోచ్ ఆర్మీ తమ నిరసనను డిజిటల్ ప్రకటనలతో హోరెత్తిస్తుంటే.. హిట్ ఆర్మీ కౌంటర్ మీమ్స్, రీల్స్‌తో దాడి చేస్తోందని చెబుతున్నారు. దీంతో ఇంటర్ నెట్ మొత్తం ఫన్నీ వీడియోలు, పోస్టర్లతో నిండిపోతోందని అంటున్నారు. ఇన్‌స్టాలో కాక్రోచ్, హిట్ పార్టీల రీల్స్, మీమ్స్ నెటిజన్లను విపరీతంగా ఆకట్టుకుంటున్నాయని చెబుతున్నారు.

**దూసుకుపోతున్న 'కాక్రోచ్'**
ఇక 'కాక్రోచ్ జనతా పార్టీ' ఇన్‌స్టాగ్రామ్‌లో ఊహించని రేంజ్‌లో దూసుకుపోతోంది. కేవలం వారం రోజుల్లోనే ఇన్‌స్టాలో 20.2 మిలియన్ల ఫాలోవర్లను సంపాదించింది. దేశంలో రెండు ప్రధాన రాజకీయ పార్టీలైన బీజేపీ, కాంగ్రెస్ కన్నా ఈ సంఖ్య చాలా ఎక్కువ కావడం విశేషంగా చెబుతున్నారు. 'ఎక్స్'లో కాక్రోచ్ పార్టీ సృష్టిస్తున్న కల్లోలంతో కలత చెందిన ప్రభుత్వ అనుకూల వర్గాలు ఫిర్యాదు చేయడంతో నిన్న సీజేపీ అకౌంట్ ను నిలిపివేశారు. దీంతో వెంటనే కాక్రోచ్ ఈజ్ బ్యాక్ అంటూ మరో అకౌంటు పుట్టుకొచ్చింది. దీంతో ప్రభుత్వ వర్గాలు హిట్ జనతా పార్టీని ఏర్పాటు చేసి కౌంటర్ అటాక్ చేస్తున్నాయని అంటున్నారు.

**నిరసనస్వరాలేనా?**
కాగా, సోషల్ మీడియా వేదికగా కాక్రోచ్ జనతా పార్టీ పేజీ రీచ్ ను చూసి ప్రభుత్వ వర్గాల్లో ఆందోళన ఎక్కవవుతోందని పరిశీలకులు అనుమానాలు
వ్యక్తం చేస్తున్నారు. కాక్రోచ్ పార్టీ పేరిట యువత నిరసన స్వరాలు మీమ్స్, రీల్స్, వీడియోల రూపంలో బయటకు వస్తుందని హెచ్చరిస్తున్నారు. ప్రభుత్వ వర్గాలు ఈ పరిణామంపై జాగ్రత్త వహించాలని చెబుతున్నారు. యువతలో ఈ స్థాయి అసహనం పెరగడానికి కారణాలేంటి? అన్న అంశాలపై అధ్యయనం చేయడం మంచిదని పరిశీలకులు సూచిస్తున్నారు.

## ప్రొఫెసర్ నాగేశ్వర్ సీఎం అవుతారు.. సీపీఐ నారాయణ సంచలన వ్యాఖ్యలు



జనసేన, ప్రొఫెసర్ నాగేశ్వర్ మధ్య వివాదంలో సీపీఐ నారాయణ ఎంట్రీ ఇచ్చారు. ప్రొఫెసర్ నాగేశ్వర్ కు బాసటగా నిలవడమే కాకుండా, జనసేన ఫిర్యాదులతో ప్రొఫెసర్ నాగేశ్వర్ ను అరెస్టు చేస్తే ఆయన సీఎం అవుతారంటూ సంచలన వ్యాఖ్యలుచేశారు. దీంతో ప్రొఫెసర్ నాగేశ్వర్, జనసేన మధ్య వివాదం మరో టర్న్ తీసుకునే పరిస్థితులు కనిపిస్తున్నాయని అంటున్నారు. ప్రొఫెసర్ పై ఫిర్యాదులు చేస్తున్న జనసేన పార్టీ విధానం చూస్తుంటే ప్రశ్నించే గొంతును నొక్కడమేనంటూ నారాయణ విశ్లేషించారు. ప్రొఫెసర్ కు మద్దతుగా కాక్రోచ్ లు అంతా బయటకు వస్తారు. ఆయన సీఎం అభ్యర్థి అవుతారంటూ నారాయణ చేసిన వ్యాఖ్యలు వైరల్ అవుతున్నాయి.
జనసేన పార్టీ అంతర్గత వ్యవహారాలపై రెండు రోజుల క్రితం ప్రొఫెసర్ నాగేశ్వర్ చేసిన విశ్లేషణ తీవ్ర దుమారం రేపుతున్న విషయం తెలిసిందే. ప్రొఫెసర్ నాగేశ్వర్ తమ పార్టీపై తప్పుడు ప్రచారం చేశారని, ఆయన వ్యాఖ్యలు వెనక్కి తీసుకోవాలని జనసేన నేతలు డిమాండ్ చేస్తున్నారు. మంత్రి నాదెండ్ల మనోహర్ సైతం ప్రొఫెసర్ నాగేశ్వర్ వ్యవహారశైలిని ప్రశ్నించడంతో ఆయన ఈ రోజు ఉదయమే తన వ్యాఖ్యలను ఉపసంహరించుకుంటున్నట్లు ప్రకటించారు. మరోవైపు నాగేశ్వర్ పై జనసేన నేతలు రాష్ట్రవ్యాప్తంగా పోలీసు కేసులు పెడుతున్నారు.ఇప్పటికే నాగేశ్వర్ కామెంట్లపై కాకినాడతోపాటు మరికొన్ని జిల్లాల్లో ఎఫ్ఐఆర్ లు నమోదు అయ్యాయని అంటున్నారు. ఇదే సమయంలో ప్రొఫెసర్ ను అరెస్టు చేస్తారని పెద్ద ఎత్తున ప్రచారం సాగుతోందని చెబుతున్నారు. దీనిపై సీపీఐ నారాయణ స్పందించారు. ప్రొఫెసర్ నాగేశ్వర్ కు మద్దతు ప్రకటిస్తూ నారాయణ ఒక వీడియోను విడుదల చేశారు. ప్రొఫెసర్ నాగేశ్వర్ చెప్పిన దాంట్లో తప్పుంటే ఖండించాలి. అంతేకాని పోలీసు కేసులు పెట్టి అరెస్టుచేస్తారని బెదిరించడం ఏంటి? అంటూ నారాయణ ప్రశ్నించారు. ప్రొఫెసర్ ను అరెస్టు చేస్తే చేసుకోండి ఏమవుతుంది? ఆయన సీఎం అభ్యర్థిగా బయటకు వస్తారు. కాక్రోచ్ లు అంతా ఆయనకు మద్దతుగా నిలుస్తారంటూ నారాయణ విశ్లేషించారు. తెలంగాణకు చెందిన మాజీ ఎమ్మెల్సీ ప్రొఫెసర్ నాగేశ్వర్. ఆయనకు తటస్థుడిగా గుర్తింపు ఉన్నప్పటికీ గతంలో సీపీఐతో ఉన్న అనుబంధం కారణంగా నారాయణ చొరవ తీసుకుని ప్రొఫెసర్ నాగేశ్వర్ కు మద్దతుగా నిలిచారని అంటున్నారు. అయితే ఆయనను ఏపీ పోలీసులు అరెస్టు చేస్తే సీఎం అభ్యర్థిగా బయటకు వస్తారని చెప్పడమే రాజకీయంగా ఆసక్తి రేపుతోంది. ప్రొఫెసర్ నాగేశ్వర్ ను అరెస్టు చేస్తే ఆయన ఏ రాష్ట్రానికి సీఎం అభ్యర్థి అవుతారు? అంటూ నెటిజన్లు ప్రశ్నిస్తున్నారు. ఇదే సమయంలో సోషల్ మీడియాలో సంచలనం రేపుతోన్న కాక్రోచ్ జనతా పార్టీని ఆకర్షించేందుకు సీపీఐ నారాయణ ప్రయత్నించడం కూడా రాజకీయంగా హాట్ టాపిక్ అవుతోంది. కాక్రోచ్ లు అంటే యువతరం అంతా ప్రొఫెసర్ నాగేశ్వర్ వైపు నిలుస్తుందని నారాయణ చెప్పడంపై సోషల్ మీడియాలో భిన్నమైన కామెంట్లు చేస్తున్నారని చెబుతున్నారు.

# దేశంలో ఏడింతలు పెరిగిన గోల్డ్ లోన్స్.. సౌత్‌ను దాటి నార్త్‌కు పాకిన క్రేజ్

బంగారం భారతీయులకు జస్ట్ ఆభరణమే కాదు కష్టకాలంలో ఆదుకునే లక్ష్మీదేవి. ఇప్పుడు ఇదే నమ్మకం దేశవ్యాప్తంగా ఒక సరికొత్త రికార్డుకు కారణమైంది. భారత్‌లో గోల్డ్ లోన్స్ బిజినెస్ ఊహించని రేంజ్‌లో దూసుకుపోతోంది. మార్చి 2020లో దేశవ్యాప్తంగా రూ.2లక్షల 63వేల కోట్లుగా ఉన్న మొత్తం గోల్డ్ లోన్స్ విలువ.. మార్చి 2026 నాటికి ఏకంగా ఏడింతలు పెరిగి రూ.18లక్షల 63వేల కోట్లకు చేరింది. ప్రస్తుతం హౌసింగ్ లోన్స్ తర్వాత దేశంలోనే అత్యంత వేగంగా పెరుగుతున్న రెండో అతిపెద్ద రీటైల్ క్రెడిట్ సెగ్మెంట్‌గా గోల్డ్ లోన్ నిలిచింది.




ఒకప్పుడు గోల్డ్ లోన్స్ అనగానే కేవలం సౌత్ ఇండియా మాత్రమే గుర్తొచ్చేది. ఇప్పటికీ దేశంలోని మొత్తం గోల్డ్ లోన్ పోర్ట్‌ఫోలియోలో మూడింతల వాటా దక్షిణాది రాష్ట్రాలదే. కరోనా మహమ్మారి తర్వాత ఈ ట్రెండ్ పూర్తిగా మారుతోంది. ఉత్తరప్రదేశ్, బిహార్, రాజస్థాన్ వంటి ఉత్తరాది రాష్ట్రాలతో పాటు ఈశాన్య రాష్ట్రాల్లోనూ గోల్డ్ లోన్స్ వృద్ధి నమ్మశక్యం కాని రీతిలో రికార్డులు సృష్టిస్తోంది.

క్రెడిట్ బ్యూరో డేటా ప్రకారం.. అరుణాచల్ ప్రదేశ్‌లో గోల్డ్ లోన్స్ గడిచిన ఆరేళ్లలో 28 రెట్లు పెరగ్గా, అసోంలో 17 రెట్లు, త్రిపురలో 13 రెట్లు పెరిగాయట. పెద్ద రాష్ట్రాల విషయానికి వస్తే ఉత్తరప్రదేశ్.. బిహార్‌లలో 13 రెట్లు, రాజస్థాన్‌లో 11 రెట్లు లోన్స్ పెరిగాయి. కేవలం నంబర్ల పరంగా చూస్తే యూపీలో 2020లో రూ.3వేల 120 కోట్లుగా ఉన్న గోల్డ్ లోన్ పోర్ట్‌ఫోలియో.. 2026 నాటికి రూ.42వేల 344 కోట్లకు చేరింది. రాజస్థాన్‌లో రూ.41వేల 727 కోట్లకు, బిహార్‌లో రూ.11వేల 728 కోట్లకు ఈ మార్కెట్ విస్తరించింది. ఈ మార్కెట్లో ఇప్పటికీ నంబర్ వన్ ప్లేస్ మాత్రం తమిళనాడుదే. దేశంలోని మొత్తం గోల్డ్ లోన్స్‌లో 32 శాతం వాటాతో రూ.5లక్షల 97వేల కోట్లు విలువైన గోల్డ్ లోన్స్ ఈ రాష్ట్రంలోనే ఉన్నాయి. ఇక ఆంధ్రప్రదేశ్ 16.6 శాతం వాటాతో రెండో స్థానంలో ఉండగా, కర్ణాటక 9.8%, తెలంగాణ 8.6% వాటాతో ఆ తర్వాత స్థానాల్లో కొనసాగుతున్నాయి. అయితే మిగతా రాష్ట్రాలు పుంజుకోవడంతో సౌత్ ఇండియా డామినేషన్ మెల్లగా తగ్గుతోంది. గతంలో 36.4 శాతంగా ఉన్న తమిళనాడు వాటా ఇప్పుడు 32 శాతానికి తగ్గింది. కేరళ వాటా కూడా 14.1 శాతం నుంచి 7.8 శాతానికి పడిపోయింది. పర్సనల్ లోన్స్ కంటే తక్కువ వడ్డీకి, సులభంగా లోన్ దొరుకుతుండటం.. పైగా మార్కెట్లో బంగారం ధరలు ఆకాశాన్నంటుతుండటంతో కస్టమర్లకు ఎక్కువ లోన్ అమౌంట్ లభిస్తోంది గోల్డ్ లోన్స్ ద్వారా. ప్రస్తుతం రూ.2లక్షల 50వేల వరకు లోన్ తీసుకుంటే బంగారం విలువలో 85 శాతం వరకు అప్పు ఇచ్చేలా రూల్స్ మార్చటం కూడా దీనికి ప్రధాన కారణం. దేశంలో మొత్తం కన్జంప్షన్ లోన్స్‌లో గోల్డ్ లోన్స్ వాటా 2020లో కేవలం 5.4 శాతంగా ఉంటే.. ఇప్పుడది 15.7 శాతానికి పెరిగింది. ముఖ్యంగా తమిళనాడులో ప్రజలు తీసుకునే మొత్తం రుణాల్లో ఏకంగా 43.7% వాటా గోల్డ్ లోన్స్‌దే కావడం ఆసక్తికరం.

# కష్టాల్లో ఉన్న కేంద్రానికి బిగ్ రిలీఫ్.. రికార్డ్ స్థాయిలో రూ. 2లక్షల 87వేల కోట్లు డివిడెండ్ చెల్లించిన RBI




ఆర్థిక కష్టాల్లో ఉన్న కేంద్ర ప్రభుత్వానికి రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా భారీ ఊరటనిచ్చింది. చరిత్రలోనే ఎన్నడూ లేనివిధంగా ఏకంగా రూ. 2లక్షల 86వేల 588.46 కోట్ల రికార్డ్ మిగులు నిధులను డివిడెండ్ రూపంలో ప్రభుత్వానికి బదిలీ చేసేందుకు ఆర్‌బీఐ బోర్డ్ ఆమోదం తెలిపింది. 2025-26 ఆర్థిక సంవత్సరానికి గానూ ఈ నిర్ణయం తీసుకున్నారు. గత ఏడాది ఇచ్చిన రూ.2లక్షల 69వేల కోట్ల రికార్డే ఇప్పటివరకు అత్యధికం కాగా.. ఈ ఏడాది ఆర్బీఐ తన పాత రికార్డును బద్దలుకొట్టేసింది.

**ఎలా సాధ్యమైంది?**

గడిచిన ఏడాదిలో ఆర్‌బీఐ స్థూల ఆదాయం 26.42 శాతం మేర పెరగడం వల్లే ఈ స్థాయిలో కేంద్రానికి నిధులు ఇవ్వడం సాధ్యపడింది. నిజానికి ఆర్‌బీఐ.. ఇతర జాతీయ బ్యాంకులు, ఆర్థిక సంస్థల నుంచి కేంద్ర ప్రభుత్వం రూ.3.16 లక్షల కోట్ల డివిడెండ్‌ను బడ్జెట్‌లో ఆశించగా.. కేవలం ఆర్‌బీఐ నుంచే సింహభాగం నిధులు రావటం ఇప్పుడు మోడీ ప్రభుత్వానికి రిలీఫ్ గా మారనుంది.

**సంక్షోభంలో బిగ్ రిలీఫ్..**

ప్రస్తుతం పశ్చిమాసియాలో జరుగుతున్న యుద్ధ వాతావరణం, గల్ఫ్ సంక్షోభం కారణంగా అంతర్జాతీయంగా క్రూడాయిల్, ఎరువులు, ఇతర వస్తువుల ధరలు ఆకాశాన్నంటాయి. దేశంలో ద్రవ్యోల్బణం పెరిగి, విదేశీ ఇన్వెస్టర్లు రికార్డ్ స్థాయిలో స్టాక్ మార్కెట్ నుంచి పెట్టుబడులను వెనక్కి తీసుకుంటున్నారు. దీనివల్ల తీవ్రమైన ఆర్థిక లోటు ఎదుర్కొంటున్న కేంద్రానికి రిజర్వు బ్యాంక్ చెల్లిస్తున్న రూ.2లక్షల 87వేల కోట్లు చాలా పెద్ద రిలీఫ్ ఇవ్వనున్నాయి.

ఇప్పటికే ఆర్థిక పరిస్థితిని మేనేజ్ చేయడానికి బంగారం, వెండిపై కేంద్రం దిగుమతి సుంకాలను 6% నుండి ఏకంగా 15%కి పెంచింది. అలాగే విదేశీ పెట్టుబడులను ఆకర్షించడానికి ఫెమా రూల్స్ కూడా సడలించే యోచనలో ఉంది. ఇలాంటి గడ్డు కాలంలో ఆర్‌బీఐ ఇచ్చిన ఈ బంపర్ డివిడెండ్ ప్రభుత్వానికి 'సంజీవని' లాంటిదని ఆర్థిక నిపుణులు అంటున్నారు.

# సరిగ్గా పనిచేయట్లేదని AIని పీకేసిన స్టార్‌బక్స్.. 9 నెలలకే ప్యాకప్.. ఏం జరిగిందంటే?




ప్రపంచ వ్యాప్తంగా ఏఐ ఉద్యోగులను ఒకపక్క వణికిస్తుంది. ఇది కాయిన్ కి ఒకపక్కే. అయితే ఏఐ పనిని ఎంత సమర్థవంతంగా చేయగలుగుతోందే అందే గందరగోళాన్ని కూడా సృష్టిస్తోందని చాలా సందర్భాల్లో తేలిపోయింది. ప్రస్తుతం కొన్ని చోట్ల పరిస్థితి ఎలా ఉందంటే యాజమాన్యాలు ఏఐని తీసుకొచ్చి ఉద్యోగులను లేఆఫ్ చేస్తోంటే.. మరికొన్ని చోట్ల ఏఐ కంటే మనుషులే బెటర్ అంటూ ఏఐ టూల్స్ ని వాడకం నుంచి తీసేస్తున్నారు. కొందరు దీనిని ఏఐ లేఆఫ్ కి గురి అయ్యింది అంటూ సెటైరికల్ గా సోషల్ మీడియాలో కామెంట్స్ పెడుతున్నారు.

అసలు విషయం ఏంటంటే.. గ్లోబల్ కాఫీ చైన్ 'స్టార్‌బక్స్' తన స్టోర్లలో ప్రయోగాత్మకంగా తీసుకొచ్చిన ఏఐ ఇన్వెంటరీ టూల్‌ను కేవలం 9 నెలలకే అట్టర్ ఫ్లాప్‌గా ప్రకటిస్తూ నిలిపివేసింది. స్టోర్లలో మిల్క్, సిరప్స్ వంటి ప్రొడక్ట్స్ కొరతను అధిగమించేందుకు.. ఇన్వెంటరీ కౌంటింగ్‌ను సులభతరం చేసేందుకు 'నోమాడ్‌గో' భాగస్వామ్యంతో తెచ్చిన ఈ ఆటోమేటెడ్ కౌంటింగ్ ఏఐ సాఫ్ట్‌వేర్‌ను సెప్టెంబర్ 2025లో నార్త్ అమెరికా అంతటా రోల్ అవుట్ చేశారు.

**ఎందుకు ఫెయిల్ అయిందంటే?**

టాబ్లెట్స్, మొబైల్ కెమెరాల ద్వారా షెల్ఫ్‌లలోని ఐటమ్స్‌ను స్కాన్ చేసి స్టాక్ వివరాలను తెలుసుకోవడం ఈ ఏఐ టూల్ ముఖ్య ఉద్దేశం. దీనివల్ల ఉద్యోగుల సమయం ఆదా అవుతుందని భావించారు. కానీ ఈ ఏఐ యాప్ పదే పదే తప్పుడు లెక్కలు చూపించడం మొదలుపెట్టింది. వేర్వేరు బ్రాండ్ల పాలను గుర్తించడంలో కన్ఫ్యూజ్ అవ్వడం, కొన్ని ఐటమ్స్ అసలు లెక్కించకపోవడం వంటి బగ్స్ వల్ల స్టోర్లలో గందరగోళం ఏర్పడింది. దీంతో మే 18న సరిగ్గా పనిచేయని ఈ ఏఐ సిస్టమ్‌ను శాశ్వతంగా నిలిపివేస్తున్నట్లు స్టార్‌బక్స్ ప్రకటించింది.

**సీఈఓ భారీ మార్పులు..**

స్టార్‌బక్స్ కొత్త సీఈఓ బ్రైన్ నికోల్ నేతృత్వంలో 'బ్యాక్ టు స్టార్‌బక్స్' పేరిట కంపెనీని లాభాల్లోకి తెచ్చేందుకు గట్టి ప్రయత్నాలు జరుగుతున్నాయి. గత నెలలో కంపెనీ గడిచిన రెండున్నరేళ్లలోనే అత్యుత్తమ అమ్మకాలను నమోదు చేసినప్పటికీ.. భారీ పెట్టుబడుల కారణంగా ఆపరేటింగ్ మార్జిన్లు 18% నుంచి 9.9%కి పడిపోయాయి. ఖర్చులను తగ్గించుకోవడంలో భాగంగానే కంపెనీ ఇటీవల అమెరికాలోని ఆఫీసులను మూసివేస్తూ 300 మంది కార్పొరేట్ ఉద్యోగులను తొలగించింది. అంతకుముందు ఫిబ్రవరిలోనూ 1,100 మందిని తీసేసింది. భవిష్యత్తులో అంతర్జాతీయంగా మరిన్ని లేఆఫ్స్ ఉండే అవకాశం ఉందని కూడా కంపెనీ పేర్కొంది.

## 72 అంతస్తుల్లో 10 ఫ్లోర్లు కట్టి బోర్డు తిప్పేసిన బిల్డర్.. Sq Ftకి మరో రూ.5వేలు కట్టమనటంపై జనం ఆగ్రహం



సొంతింటి కల.. ప్రతి సగటు మనిషి లైఫ్ టైం డ్రీమ్. జీవితాంతం కష్టపడి సంపాదించిన సేవింగ్స్, చేతిలో ఉన్న డబ్బులు, పీఎఫ్ ఫండ్స్.. ఇలా సర్వస్వం ధారపోసి ఓ మెగా ప్రాజెక్టులో ఫ్లాట్ బుక్ చేసుకుంటే.. చివరకు ఆ బిల్డర్ చేతులెత్తేస్తే? సరిగ్గా ఇలాంటి పరిస్థితినే అనుభవిస్తున్నారు ముంబై సమీపంలోని థాణే హోమ్ బయ్యర్లు. థాణేలో ఏకంగా 72 అంతస్తుల స్కైస్క్రాపర్‌గా మార్కెట్ చేసిన 'రూ+ స్టార్ లివింగ్' ప్రాజెక్ట్ ఇప్పుడు వందలాది కుటుంబాలను రోడ్డున పడేసింది.

థీమ్ డెవలపర్స్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ నిర్మిస్తున్న ఈ మెగా టవర్‌పై నమ్మకంతో 2018 నుంచే బయ్యర్లు పెట్టుబడులు పెట్టారు. ఒకానొక దశలో భారత క్రికెట్ దిగ్గజం కపిల్ దేవ్ కూడా ఈ ప్రాజెక్ట్‌కు బ్రాండ్ అంబాసిడర్‌గా వ్యవహరించడంతో పాటు ఇందులో పెట్టుబడి పెట్టడంతో జనాల్లో నమ్మకం రెట్టింపయింది. అయితే 2023 ఏప్రిల్ నుంచి ఈ ప్రాజెక్ట్ పనులు పూర్తిగా నిలిచిపోయాయి. 72 అంతస్తులు కట్టాల్సిన చోట కేవలం 10 అంతస్తుల స్లాబ్ వర్క్ మాత్రమే పూర్తి చేసి బిల్డర్ చేతులెత్తేయడం షాక్‌కు గురిచేస్తోంది. బాకీలు చెల్లించకపోవడంతో కాంట్రాక్టర్లు వెళ్లిపోయారు, కరెంట్ బిల్లు కట్టకపోవడంతో నిర్మాణ స్థలానికి పవర్ కనెక్షన్ కూడా కట్ అయింది.

మహారేరా గడువు ప్రకారం డిసెంబర్ 31, 2026 నాటికి ఇళ్లు అప్పగించాల్సి ఉంది. కానీ ఇప్పటివరకు కస్టమర్ల దగ్గర నుంచి ఏకంగా 45 శాతం డబ్బులు వసూలు చేసి.. కేవలం 10 ఫ్లోర్లు మాత్రమే నిర్మాణం జరగటంతో ప్రాజెక్ట్ నిధులు వేరే చోటికి మళ్లించారని హోమ్ ఓనర్లు ఆరోపిస్తున్నారు. బిల్డర్ దివాలా తీయడంతో కేసు నేషనల్ కంపెనీ లా ట్రిబ్యునల్ కి చేరింది. అయితే కోర్టు నియమించిన రెజల్యూషన్ ప్రొఫెషనల్ మోనికా రమేష్ షా.. పనులు మళ్లీ మొదలవ్వాలంటే చదరపు అడుగుకు అదనంగా రూ.5వేలు చెల్లించాలని కండిషన్ పెట్టడంతో బయ్యర్లు లబోదిబోమంటున్నారు. ఇప్పటికే సర్వస్వం కోల్పోయామని.. ఈ అదనపు భారాన్ని భరించే ప్రసక్తే లేదని బుధవారం జరిగిన సమావేశంలో తేల్చిచెప్పారు. బాధితుల్లో ఒకరైన 58 ఏళ్ల అడ్వకేట్ మహిళ మాట్లాడుతూ.. తమకున్న ప్రాపర్టీని తాకట్టు పెట్టి, నగలు అమ్మి, భర్త పీఎఫ్ డబ్బులను కూడా బిల్డర్‌కు కట్టేశామని చెప్పుకొచ్చారు. 2023లో పొసెషన్ ఇస్తారని నమ్మామని.. ఇప్పుడంతా నట్టేట మునిగామని కన్నీరుమున్నీరయ్యారు. మరో 72 ఏళ్ల వృద్ధుడికి రూ.5కోట్ల 30లక్షలు వడ్డీతో సహా చెల్లించాలని 2019లోనే మహారేరా ఆర్డర్ ఇచ్చినా.. బిల్డర్ డైరెక్టర్లు వినోద్, హరేష్ దౌలతాని ఇప్పటివరకు నయాపైసా ఇవ్వలేదు. పాండమిక్ కష్టాలు, స్లమ్ రీడెవలప్‌మెంట్ ఖర్చుల వల్లే ఆలస్యమైందని బిల్డర్ సాకులు చెబుతున్నా.. కష్టార్జితాన్ని నమ్ముకున్న వందలాది మిడిల్ క్లాస్ కుటుంబాల కలల సౌధం మాత్రం ఇప్పుడు ప్రశ్నార్థకంగా మారింది.

## టెక్కీలకు పండగే: వేరియబుల్ పే పెంచేసిన TCS.. కానీ ఆ ఒక్క కండిషన్ అప్లై!




దేశంలోని టాప్ ఐటీ కంపెనీ TCS తన ఉద్యోగులకు అదిరిపోయే గుడ్ న్యూస్ చెప్పింది. గత రెండేళ్లుగా వేరియబుల్ పే విషయంలో నిరాశగా ఉన్న మిడ్ అండ్ సీనియర్ లెవెల్ ఉద్యోగులకు ఈసారి భారీ ఊరట లభించింది. జనవరి-మార్చి త్రైమాసికానికి గానూ సగటున 60 నుంచి 80 శాతం వరకు క్వార్టర్లీ వేరియబుల్ అలవెన్స్ విడుదల చేసింది. గతంలో కేవలం 20 నుంచి 50 శాతం లోపే ఉన్న ఈ పేఅవుట్.. వరుసగా రెండో త్రైమాసికంలోనూ ఇంత భారీగా పెరగడంతో టెక్కీలు ఫుల్ ఖుషీ అవుతున్నారు. ఏప్రిల్ నెల జీతంతో పాటే ఈ బోనస్ అమౌంట్ కూడా క్రెడిట్ అయిపోయిందట ఉద్యోగుల ఖాతాల్లో. అయితే ఈ శుభవార్త వెనుక కంపెనీ ఒక పెద్ద కండిషన్ పెట్టింది. ఆఫీస్ అటెండెన్స్ సరిగ్గా లేని ఉద్యోగుల వేరియబుల్ పేపై టీసీఎస్ భారీగా కోత విధించింది. కంపెనీ రూల్స్ ప్రకారం.. ఆఫీస్‌కు వచ్చి పనిచేసే రోజులను బట్టే ఈ బోనస్ అందుతుందంట. ఎవరైతే 85 శాతం కంటే ఎక్కువ అటెండెన్స్ కలిగి ఉంటారో వారికి మాత్రమే 100% వేరియబుల్ పే దక్కుతుంది. అలాగే 75-85 శాతం అటెండెన్స్ ఉన్నవారికి 75 శాతం, 60-75 శాతం అటెండెన్స్ ఉన్నవారికి కేవలం 50 శాతం మాత్రమే బోనస్ చెల్లిస్తోంది టీసీఎస్. 60 శాతం కంటే తక్కువ అటెండెన్స్ ఉంటే అసలు బోనస్కే అర్హులు కారు. ఆఫీస్ హాజరు శాతం 60% లోపు ఉండటం వల్లే చాలామంది సగం బోనస్‌తోనే సరిపెట్టుకోవాల్సి వచ్చిందని తెలుస్తోంది. గత రెండేళ్లుగా కంపెనీ పర్ఫార్మెన్స్ లింక్డ్ పేఅవుట్స్‌ను భారీగా తగ్గించడంతో ఒక్కో సీనియర్ ఉద్యోగి దాదాపు రూ.4 నుంచి 5 లక్షల వరకు నష్టపోయారు. అయితే ఈసారి బిజినెస్ యూనిట్ల పనితీరు బాగుండటంతో మేనేజ్‌మెంట్ వేరియబుల్ పే శాతాన్ని పెంచింది. ఇదే సమయంలో ఇన్ఫోసిస్ మాత్రం మార్చి త్రైమాసికానికి తన వేరియబుల్ పేను 70 శాతానికి తగ్గించింది. అంతకుముందు క్వార్టర్‌లో ఇన్ఫోసిస్ 85 శాతం బోనస్ చెల్లించింది. మరోవైపు కొత్త లేబర్ కోడ్స్ మార్పులకు అనుగుణంగా సరికొత్త కాస్ట్-టు-కంపెనీ(CTC) స్ట్రక్చర్‌ను టీసీఎస్ తీసుకొచ్చింది. అంతేకాకుండా ఏప్రిల్ నెల నుంచే ఉద్యోగులకు కొత్త శాలరీ ఇంక్రిమెంట్లను కూడా రోల్ అవుట్ చేసింది. ఈ అప్రైజల్ సైకిల్‌లో ఉద్యోగులకు సగటున 5 శాతం వరకు జీతాల పెంపు లభించింది. ఎప్పటిలాగే కంపెనీ పర్ఫార్మెన్స్ బ్యాండ్స్ ఆధారంగానే ఈ హైక్స్ కేటాయించింది. కంపెనీ రేటింగ్స్ లో టాప్ పొజిషన్ లో నిలిచిన 'సీ' కేటగిరీ ఉద్యోగులకు అత్యధికంగా 9 నుంచి 13 శాతం వరకు జీతాలు పెరిగాయి. అలాగే 'బీ' బ్యాండ్ లో ఉన్నవారికి 5- 9 శాతం, 'దీ' బ్యాండ్ లో ఉన్నవారికి 1--3.5 శాతం వరకు హైక్స్ లభించాయి. అయితే పర్ఫార్మెన్స్ సరిగ్గా లేని 'జ' బ్యాండ్ ఉద్యోగులకు మాత్రం ఈ ఇంక్రిమెంట్లు చాలా నామమాత్రంగా ఉన్నాయి. ఏదేమైనా ఆఫీస్ అటెండెన్స్ రూల్స్ కచ్చితంగా పాటిస్తూ.. మంచి పర్ఫార్మెన్స్ చూపించిన టీసీఎస్ టెక్కీల అకౌంట్లలో మాత్రం కనకవర్షం కురిసిందనే చెప్పాలి.

# చాలా మందికి సాయంత్రం సమయంలో జంక్ ఫుడ్ తినాలనిపిస్తుంది.. ఎందుకని.. ఏం చేయాలి..?




బరువు తగ్గాలని ప్రయత్నించే చాలా మందికి సాయంత్రం సమయం పెద్ద పరీక్షలా అనిపిస్తుందని చెప్పవచ్చు. ఉదయం నుంచి నియంత్రణలోనే ఆహారం తీసుకున్నా, సాయంత్రం 5-6 గంటలయ్యేసరికి ఒక్కసారిగా ఆకలి, తీపి లేదా కారంగా ఏదైనా తినాలనే కోరిక పెరుగుతుంది. చాలామంది దీనిని తమ నియంత్రణ లేకపోవడంగా భావిస్తారు. కానీ నిజానికి దీనికి కారణం శరీరంలో జరిగే హార్మోన్ల మార్పులేనని నిపుణులు చెబుతున్నారు. రోజూ గడిచేకొద్దీ ఆకలిని పెంచే ఘ్రెలిన్ హార్మోన్ స్థాయిలు పెరుగుతాయి. అదే సమయంలో కడుపు నిండిన భావన కలిగించే లెప్టిన్ హార్మోన్ స్థాయులు తగ్గుతాయి. దీనికి తోడు శరీరంలో శక్తి స్థాయులు పడిపోవడం, రక్తంలో చక్కెర స్థాయుల్లో మార్పులు రావడం జరుగుతుంది. ఈ పరిస్థితుల్లో మెదడు తక్షణ శక్తి కోసం తీపి పదార్థాలు లేదా కార్బోహైడ్రేట్లు ఎక్కువగా ఉన్న ఆహారాన్ని కోరుకుంటుంది.

**అణచివేయకూడదు..**

అందుకే సాయంత్రం వేళల్లో వచ్చే ఆకలిని పూర్తిగా అణచివేయడానికి ప్రయత్నించడం కంటే, సరైన విధంగా నియంత్రించడం మంచిదని సూచిస్తున్నారు. ముఖ్యంగా ప్రోటీన్, ఫైబర్ కలిగిన స్నాక్స్ తీసుకోవడం వల్ల ఎక్కువసేపు కడుపు నిండిన భావన ఉంటుంది. అలాగే రక్తంలో చక్కెర ఒక్కసారిగా పెరగకుండా నియంత్రించడంలో సహాయపడుతుంది. దీంతో అకస్మాత్తుగా వచ్చే క్రేవింగ్స్ తగ్గి, రాత్రి భోజన సమయంలో అధికంగా తినే అలవాటు కూడా తగ్గుతుంది.

**వీటిని తీసుకోవాలి..**

సాయంత్రం సమయాల్లో బిస్కెట్లు, స్వీట్లు లేదా జంక్ ఫుడ్ తీసుకునే బదులుగా పండ్లతోపాటు నట్స్, గింజలతో కలిపిన పెరుగు లేదా తేలికపాటి ప్రోటీన్ ఆధారిత స్నాక్స్ తీసుకోవడం మంచిదని చెబుతున్నారు. స్నాక్స్ పూర్తిగా మానేయడం లక్ష్యంగా కాకుండా దానికి బదులుగా శరీరానికి అనుకూలంగా ఉండే ఆరోగ్యకరమైన ఎంపికలు చేసుకోవడం ముఖ్యం. శరీరంలో జరిగే సహజ మార్పులను అర్థం చేసుకుని ఆహారపు అలవాట్లలో చిన్న మార్పులు చేస్తే, ఆరోగ్య లక్ష్యాలను సులభంగా కొనసాగించవచ్చని నిపుణులు సూచిస్తున్నారు.



# కీళ్ల నొప్పులకు అసలు కారణాలేంటి.. ఎన్ని రకాలుగా ఉంటాయి?

నేటి తరుణంలో కీళ్ల నొప్పులు సాధారణ ఆరోగ్య సమస్యగా మారాయని చెప్పవచ్చు. ముఖ్యంగా వయస్సు పెరుగుతున్న కొద్దీ లేదా శరీర నిర్మాణ సంబంధిత సమస్యల కారణంగా చాలా మంది ఈ ఇబ్బందిని ఎదుర్కొంటున్నారు. ఇందులో ముఖ్యంగా రుమటాయిడ్ ఆర్థరైటిస్, ఆస్టియోఆర్థరైటిస్ అనే రెండు వ్యాధులు ఎక్కువగా కనిపిస్తున్నాయి. అయితే చాలా మంది ఈ రెండూ ఒకటేనని భావిస్తారు. కానీ వీటి కారణాలు, లక్షణాలు, చికిత్స విధానాలు పూర్తిగా భిన్నంగా ఉంటాయని వైద్యులు చెబుతున్నారు. రుమటాయిడ్ ఆర్థరైటిస్ అనేది ఒక ఆటోఇమ్యూన్ వ్యాధి. అంటే శరీర రోగనిరోధక వ్యవస్థ పొరపాటున తన ఆరోగ్యకరమైన కణాలపైనే దాడి చేయడం. ముఖ్యంగా కీళ్ల చుట్టూ ఉండే పొరపై ప్రభావం చూపి తీవ్రమైన వాపు, నొప్పి, కీళ్లు దెబ్బతినే పరిస్థితిని కలిగిస్తుంది. ఈ వ్యాధి కేవలం కీళ్లకే పరిమితం కాకుండా చర్మం, కళ్లు, ఊపిరితిత్తులు, గుండె, రక్తనాళాలపై కూడా ప్రభావం చూపే అవకాశం ఉంటుంది. అందుకే దీనిని దీర్ఘకాలికంగా నియంత్రించడం చాలా ముఖ్యం.

**ఆర్థరైటిస్‌లో ఇవి రెండూ ప్రధాన రకాలు..**


ఇక ఆస్టియోఆర్థరైటిస్ మాత్రం వయస్సు, అధిక వినియోగం లేదా కీళ్లపై ఒత్తిడి కారణంగా ఏర్పడే సమస్య. కీళ్ల మధ్య ఉండే కార్టిలేజ్ క్రమంగా దెబ్బతినడం వల్ల ఎముకలు ఒకదానికొకటి రుద్దుకోవడం మొదలవుతుంది. దీని వల్ల నొప్పి, గట్టిపడటం, కదలికల్లో ఇబ్బంది వంటి సమస్యలు వస్తాయి. ముఖ్యంగా మోకాళ్లు, నడుము, వెన్నెముక వంటి బరువు మోసే కీళ్లలో ఇది ఎక్కువగా కనిపిస్తుంది. ఈ రెండు వ్యాధుల లక్షణాల్లో కూడా స్పష్టమైన తేడాలు ఉంటాయి. రుమటాయిడ్ ఆర్థరైటిస్‌లో ఉదయం లేవగానే గంటల పాటు కీళ్లు గట్టిపడటం కనిపిస్తుంది. శరీర అలసట, స్వల్ప జ్వరం, బరువు తగ్గడం వంటి లక్షణాలు కూడా ఉండవచ్చు. ముఖ్యంగా శరీరంలోని రెండు వైపులా ఒకే కీళ్లు ప్రభావితమవడం దీని ప్రత్యేక లక్షణం. ఆస్టియోఆర్థరైటిస్‌లో అయితే కదలికలు చేసినప్పుడు నొప్పి పెరగడం, విశ్రాంతి తీసుకుంటే కొంత ఉపశమనం కలగడం కనిపిస్తుంది. కొద్దిసేపు కూర్చున్న తర్వాత లేదా నిద్రలేచినప్పుడు తాత్కాలికంగా కీళ్లు గట్టిగా అనిపిస్తాయి. అలాగే కీళ్లు కదిలించినప్పుడు రాపిడి శబ్దం వినిపించడం కూడా ఈ సమస్యలో సాధారణం. రుమటాయిడ్ ఆర్థరైటిస్‌కు జన్యుపరమైన కారణాలు, వైరల్ ఇన్ఫెక్షన్లు, ధూమపానం వంటి అంశాలు కారణమవుతాయి. ఇక ఆస్టియోఆర్థరైటిస్‌కు వయస్సు, అధిక బరువు, పాత గాయాలు, ఒకే విధమైన శారీరక పనులు ఎక్కువకాలం చేయడం వంటి కారణాలు ప్రధానంగా ఉంటాయి.

**సరైన నిర్ధారణ ముఖ్యం..**

వైద్యుల ప్రకారం, సరైన నిర్ధారణ చాలా ముఖ్యమని చెబుతున్నారు. ఆస్టియోఆర్థరైటిస్‌ను సాధారణంగా ఎక్స్‌రేలు, శారీరక పరీక్షల ద్వారా గుర్తిస్తారు. కీళ్ల మధ్య ఖాళీ తగ్గడం, ఎముక పెరుగుదల వంటి లక్షణాలు కనిపిస్తాయి. రుమటాయిడ్ ఆర్థరైటిస్ నిర్ధారణకు మాత్రం రక్తపరీక్షలు కూడా అవసరం అవుతాయి. రుమటాయిడ్ ఫ్యాక్టర్, యాంటీ-సీసీపీ యాంటీబాడీలు, ఈఎస్సార్, సీఆర్‌పీ వంటి ఇన్‌ఫ్లమేషన్ సూచికలను పరిశీలిస్తారు. చికిత్సలో కూడా రెండింటికీ వేర్వేరు విధానాలు ఉంటాయి. రుమటాయిడ్ ఆర్థరైటిస్‌లో వ్యాధి వేగాన్ని తగ్గించేందుకు ప్రత్యేక మందులు, యాంటీ ఇన్‌ఫ్లమేటరీ ఔషధాలు, బయాలజికల్ థెరపీలు వాడతారు. ఆస్టియోఆర్థరైటిస్‌లో అయితే నొప్పి నియంత్రణ, ఫిజియోథెరపీ, బరువు తగ్గించడం, జీవనశైలిలో మార్పులు ముఖ్య పాత్ర పోషిస్తాయి.

**జాయింట్ రీప్లేస్‌మెంట్ చికిత్స..**

అధిక స్థాయిలో కీళ్లు దెబ్బతిన్నప్పుడు జాయింట్ రీప్లేస్‌మెంట్ శస్త్రచికిత్స అవసరం అవుతుందని వైద్యులు చెబుతున్నారు. ప్రస్తుతం రోబోటిక్ సాంకేతికతతో చేసే జాయింట్ రీప్లేస్‌మెంట్ చికిత్సలు మరింత కచ్చితత్వంతో, త్వరగా కోలుకునేలా సహాయపడుతున్నాయని పేర్కొంటున్నారు. కీళ్ల ఆరోగ్యాన్ని కాపాడుకోవాలంటే బరువును నియంత్రణలో ఉంచడం, తక్కువ ఒత్తిడి కలిగించే వ్యాయామాలు చేయడం, ఒమెగా-3 ఫ్యాటీ యాసిడ్లు, యాంటీఆక్సిడెంట్లు అధికంగా ఉన్న ఆహారం తీసుకోవడం మంచిదని సూచిస్తున్నారు. ఎక్కువసేపు ఒకే స్థితిలో ఉండకుండా తరచూ కదలికలు చేయడం కూడా కీళ్ల గట్టిపడకుండా సహాయపడుతుంది. కొన్ని వారాలకు మించి కీళ్ల నొప్పులు కొనసాగితే, వాపు, వేడి లేదా కదలికల్లో ఇబ్బందులు ఉంటే వెంటనే వైద్యులను సంప్రదించడం మంచిదని నిపుణులు సూచిస్తున్నారు.



# జీర్ణ వ్యవస్థ ఆరోగ్యంగా ఉండాలంటే తీసుకోవాల్సిన ఆహారాలు ఇవే..

ఇటీవల కాలంలో గట్ హెల్త్ (జీర్ణ వ్యవస్థ ఆరోగ్యం) గురించి అవగాహన పెరుగుతోంది. గట్ హెల్త్ జీర్ణక్రియకే పరిమితం కాకుండా శరీర రోగనిరోధక శక్తి, మానసిక ఆరోగ్యం వంటి అనేక అంశాలపై ప్రభావం చూపుతుంది. దీనిని దృష్టిలో పెట్టుకుని చాలా మంది ఆరోగ్యకరమైన ఆహారాలనే తీసుకుంటున్నారు. అయితే ఆరోగ్యకరమైన ఆహారం తీసుకుంటున్నప్పటికీ గట్ సమస్యలు తగ్గడం లేదని చాలా మంది చెబుతున్నారు. దీనికి కారణం కేవలం హెల్తీ ఫుడ్ మాత్రమే సరిపోదని నిపుణులు సూచిస్తున్నారు. శరీరంలో గట్ మైక్రోబయోమ్ అనే సూక్ష్మజీవుల సమూహం ఉంటుంది. ఇవి జీర్ణక్రియకు సహాయం చేయడమే కాకుండా రోగనిరోధక శక్తిని బలోపేతం చేయడంలో కూడా కీలక పాత్ర పోషిస్తాయి. ఈ మైక్రోబయోమ్ సమతుల్యత దెబ్బతింటే, ఆరోగ్యకరమైన ఆహారం తీసుకున్నా కూడా పూర్తి ప్రయోజనం కనిపించదు.

**పులియబెట్టిన ఆహారాలు అయితే..**

ఇలాంటి పరిస్థితుల్లో ఫెర్మెంటెడ్ ఫుడ్స్ లేదా పులియబెట్టిన ఆహారాలు ఉపయోగపడతాయని నిపుణులు చెబుతున్నారు. ఇవి శరీరానికి ఉపయోగకరమైన బ్యాక్టీరియాను అందించి గట్ ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో సహాయపడతాయి. యోగర్ట్, కేఫిర్, కిమ్చి, సావర్‌క్రాట్ వంటి ఆహారాల్లో మంచి బ్యాక్టీరియా అధికంగా ఉంటుందని పేర్కొంటున్నారు. అయితే కేవలం ఫెర్మెంటెడ్ ఫుడ్స్ మాత్రమే సరిపోవని, వాటితో పాటు ఫైబర్ అధికంగా ఉండే ఆహారాన్ని కూడా తీసుకోవడం అవసరమని సూచిస్తున్నారు. గింజలు, బీన్స్, ఓట్స్, పండ్లు, కూరగాయలు వంటి ఫైబర్ అధికంగా ఉన్న ఆహారం మంచి బ్యాక్టీరియాకు ఇంధనంలా పనిచేస్తుంది. ఈ రెండూ కలిసి గట్ మైక్రోబయోమ్‌ను బలంగా ఉంచడంలో సహాయపడతాయి.

**జీర్ణ సమస్యలకు చెక్..**

ఇలా ఫెర్మెంటెడ్ ఫుడ్స్‌తో కూడిన ఆహారాన్ని రెండు వారాల పాటు క్రమంగా తీసుకుంటే జీర్ణక్రియ మెరుగుపడటం, పోషకాలు శరీరానికి బాగా అందడం, రోగనిరోధక శక్తి పెరగడం వంటి మార్పులు కనిపించే అవకాశం ఉంటుంది. అలాగే పొట్ట బరువుగా అనిపించడం, అజీర్ణం వంటి సమస్యలు కూడా తగ్గవచ్చని సూచిస్తున్నారు. అయితే ఈ ఆహారాలను ఒక్కసారిగా ఎక్కువగా తీసుకోవడం మంచిది కాదని హెచ్చరిస్తున్నారు. మొదట చిన్న మోతాదులో ప్రారంభించడం ఉత్తమం. ఉదాహరణకు రోజుకు అర కప్పు పెరుగు లేదా కొద్దిపాటి కిమ్చితో ప్రారంభించి, శరీరం అలవాటు పడిన తర్వాత నెమ్మదిగా మోతాదును పెంచుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు.

# ఐపీఎల్ చరిత్రలోనే ఎవరికీ సాధ్యం కాని రికార్డులు సృష్టించిన సన్ రైజర్స్



**హైదరాబాద్ పెన్ పవర్:** ఐపీఎల్ 2026 సీజన్‌లో భాగంగా సన్ రైజర్స్ హైదరాబాద్ జట్టు సంచలన రికార్డులను సృష్టించింది. ఉప్పల్ వేదికగా రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు తో జరిగిన మ్యాచ్‌లో సన్‌రైజర్స్ హైదరాబాద్ బ్యాటర్లు పరుగుల విధ్వంసం సృష్టించి రికార్డుల మోత మోగించారు. ఈ మ్యాచ్‌తో ఒకే ఐపీఎల్ సీజన్‌లో ఒకే జట్టుకు చెందిన ముగ్గురు బ్యాటర్లు 500కు పైగా పరుగులు సాధించిన అరుదైన ఫీట్‌ను సన్‌రైజర్స్ అందుకుంది. ఎస్ఆర్‌హెచ్ స్టార్ ప్లేయర్లు అభిషేక్ శర్మ, హెన్రిచ్ క్లాసెన్, ఇషాన్ కిషన్ ఈ మైలు రాయిని దాటి రికార్డు పుస్తకాల్లోకెక్కారు. అంతకుముందు 2025 సీజన్‌లో గుజరాత్ టైటాన్స్ తరపున శుబ్‌మన్ గిల్, సాయి సుదర్శన్, జోస్ బట్లర్ తొలిసారిగా ఈ ఘనత సాధించగా, ఇప్పుడు ఆ అరుదైన క్లబ్‌లోకి సన్‌రైజర్స్ త్రయం అడుగుపెట్టింది.

మరోవైపు టీ20 క్రికెట్ చరిత్రలోనే ఐపీఎల్‌లో అత్యధికంగా ఆరు సార్లు 250కు పైగా (250o) స్కోర్లు నమోదు చేసిన ఏకైక జట్టుగా సన్‌రైజర్స్ హైదరాబాద్ సరికొత్త చరిత్ర సృష్టించింది. దీంతో పాటు సన్‌రైజర్స్ మిడిలార్డర్ హెన్రిచ్ క్లాసెన్ ఆల్-టైమ్ రికార్డును బద్దలు కొట్టాడు. ఒకే ఐపీఎల్ సీజన్‌లో కేవలం నాల్గవ స్థానంలో (నీ.శీ. 4) బ్యాటింగ్‌కు వచ్చి అత్యధికంగా 606 పరుగులు

చేసిన ప్లేయర్‌గా క్లాసెన్ సరికొత్త రికార్డును తన పేరిట లిఖించుకున్నాడు. ఆరెంజ్ ఆర్మీ సమిష్టిగా కదిలి చేసిన ఈ పరుగుల వేటతో ఐపీఎల్ చరిత్రలోనే ఎవరికీ సాధ్యం కాని అద్భుతమైన రికార్డులు హైదరాబాద్ ఖాతాలో చేరాయి.

# ఓటమి బాధలో ఉండగా మళ్లీ ఇదో దెబ్బ: చెన్నై కెప్టెన్, ప్లేయర్లకు BCCI భారీ జరిమానా



**హైదరాబాద్ పెన్ పవర్:** ఐపీఎల్ 19లో చెన్నై సూపర్ కింగ్స్? పోరాటం ముగిసింది. ప్లే ఆఫ్స్ రేసులో నిలవాలంటే తప్పక గెలవాల్సిన మ్యాచ్‌లో గుజరాత్ టైటాన్స్ చేతిలో ఘోర ఓటమి చవిచూసి ఇంటిబాట పట్టింది. దీంతో లీగ్ దశలోనే టోర్నీ నుంచి నిష్క్రమించిన బాధలో ఉన్న సీఎస్కే కెప్టెన్, ప్లేయర్లకు ఐపీఎల్ గవర్నింగ్ కౌన్సిల్ మరో బిగ్ షాక్ ఇచ్చింది. గుజరాత్ టైటాన్స్‌తో జరిగిన లీగ్ మ్యాచులో స్లో ఓవర్ రేటింగ్ (నిర్ణీత సమయానికి ఓవర్లు పూర్తి చేయకపోవడం) కారణంగా చెన్నై కెప్టెన్ రుతురాజ్ గైక్వాడ్‌కు రూ. 24 లక్షలు, ఆ జట్టు ప్లేయర్లకు మ్యాచ్ ఫీజులో 25 శాతం లేదా రూ. 6 లక్షల జరిమానా విధించారు. ఈ సీజన్‌లో ఓవర్-రేట్ నిబంధనలను సీఎస్‌కే ఉల్లంఘించడం ఇది రెండోసారి. ఐపీఎల్ నియామవళి ప్రకారం.. మొదటి తప్పుకు జట్టు సభ్యులకు ఎలాంటి జరిమానా ఉండదు. ఓన్లీ టీమ్ కెప్టెన్‌కు మాత్రమే రూ. 12 లక్షల ఫైన్ విధిస్తారు. కానీ ఒకే సీజన్?లో రెండోసారి స్లో ఓవర్ రేటింగ్‌కు పాల్పడితే కెప్టెన్‌తో పాటు జట్టులో మిగిలిన 10 మంది ఆటగాళ్లకు జరిమానా విధిస్తారు. ఈ సీజన్?లో చెన్నై రెండోసారి స్లో ఓవర్ రేటింగ్‌కు పాల్పడటంతో కెప్టెన్?తో పాటు జట్టులోని ఆటగాళ్లకు జరిమానా పడింది. ఇప్పటికే లీగ్ దశలోనే టోర్నీ నుంచి నిష్క్రమించిన బాధలో ఉన్న చెన్నై కెప్టెన్, ఆటగాళ్లకు జరిమాన పడటంతో మరింత బాధకరం. ఈ సీజన్‌లో 14 లీగ్ మ్యాచులు ఆడిన చెన్నై సూపర్ కింగ్స్ 6 విజయాలు సాధించి.. 8 మ్యాచుల్లో ఓటమి పాలైంది. 12 పాయింట్లతో 7వ స్థానంలో నిలిచి లీగ్ దశలోనే టోర్నీ నుంచి నిష్క్రమించింది. ఈ సీజన్ లో ఆ జట్టు స్టార్ ప్లేయర్ ఎమ్మెస్ ధోనీ ఒక్క మ్యాచ్ కూడా ఆడలేదు. గాయం కారణంగా టోర్నీ మొత్తానికి దూరమయ్యాడు.కెప్టెన్ రుతురాజ్ గైక్వాడ్ కూడా అంచనాల మేర రాణించడంలో విఫలమయ్యాడు. ఈ ప్రభావం జట్టు విజయావకాశాలపై తీవ్రంగా పడింది. వేలంలో భారీ ధరకు కొనుగోలు చేసిన యంగ్ ప్లేయర్స్ కార్తీక్ శర్మ, ప్రశాంత్ వీర్ ధరకు తగ్గ న్యాయం చేయలేకపోయారు. ఇన్?ఫామ్ బ్యాటర్ ఆయుష్ మాత్రే గాయం కారణంగా టోర్నీ మధ్యలోనే వైదొలగడం కూడా చెన్నైను దెబ్బకొట్టింది.

# కేకేఆర్‌కు బిగ్ షాక్.. డూ ఆర్ డై మ్యాచ్ వేళ స్టార్ ప్లేయర్ ఔట్



**హైదరాబాద్ పెన్ పవర్:** ఐపీఎల్ 19 ప్లే ఆఫ్స్ వేళ కేకేఆర్‌కు బిగ్ షాక్ తగిలింది. నాకౌట్‌కు చేరాలంటే తప్పక గెలవాల్సిన మ్యాచ్‌కు ముందు ఆ జట్టు స్టార్ ప్లేయర్ అంగ్‌క్రిష్ రఘువంశీ గాయం కారణంగా టోర్నీ నుంచి వైదొలిగాడు. ఈ విషయాన్ని కేకేఆర్ మేనేజ్మెంట్ అధికారికంగా ధృవీకరించింది. లీగ్ దశలో భాగంగా ముంబైతో జరిగిన మ్యాచ్‌లో రఘువంశీ తీవ్రంగా గాయపడ్డాడు. గాయం నుంచి కోలుకునేందుకు దాదాపు మూడు నెలల సమయం పట్టే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. దీంతో ఢిల్లీతో కేకేఆర్ తలపడనున్న చివరి లీగ్ మ్యాచ్‌కు రఘువంశీ దూరమయ్యాడు. ఈ సీజన్‌లో కేకేఆర్ విజయాల్లో కీ రోల్ ప్లే చేసిన రఘువంశీ డూ ఆర్ డై మ్యాచ్ వేళ దూరం కావడం కోల్‌కతాకు భారీ ఎదురు దెబ్బే.

**కేకేఆర్ ప్లే ఆఫ్స్ సినారియో**

కేకేఆర్ ఈ సీజన్‌లో ఇప్పటి వరకు 13 లీగ్ మ్యాచులు ఆడింది. ఇందులో ఆరు విజయాలు, ఆరు ఓటములు చవిచూసింది. మరో మ్యాచ్ వర్షం కారణంగా రద్దు అయ్యింది. మొత్తం 13 పాయింట్లతో ప్రస్తుతం పాయింట్స్ టేబుల్‌లో ఆరో స్థానంలో ఉంది. కేకేఆర్ ప్లే ఆఫ్స్ చేరాలంటే ఢిల్లీతో జరగనున్న చివరి లీగ్ మ్యాచ్‌లో తప్పక విజయం సాధించాలి. ఢిల్లీపై గెలిచినప్పటికీ.. పంజాబ్, రాజస్థాన్ తమ తమ చివరి మ్యాచుల్లో ఓడిపోవాలి. ఒకవేళ రాజస్థాన్ తమ చివరి మ్యాచులో గెలిస్తే కేకేఆర్ నేరుగా ఇంటి దారి పట్టాల్సిందే. ఒకవేళ రాజస్థాన్ తమ లాస్ట్ మ్యాచులో ఓటమి పాలై.. కేకేఆర్, పంజాబ్ తమ చివరి మ్యాచుల్లో గెలిస్తే అప్పుడు నెట్ రన్ రేట్ కీలకం కానుంది.

**నూర్ మాధురు సొగసైన సాంప్రదాయ గ్లామర్‌తో తల తిప్పింది**



# మాల్దీవుల ఒడ్డున ఈషా రెబ్బా సమ్మర్ ట్రీట్!

తెలుగు బ్యూటీ ఈషా రెబ్బా అంటే టాలీవుడ్‌లో ఒక ప్రత్యేకమైన క్రేజ్ ఉంది. హోమ్లీ లుక్స్‌తోనే కాకుండా గ్లామరస్ రోల్స్‌తోనూ మెప్పించగల నటి ఈమె. సోషల్ మీడియాలో ఎప్పుడూ యాక్టివ్‌గా ఉండే ఈ బ్యూటీ, తాజాగా ఇన్‌స్టాగ్రామ్‌లో షేర్ చేసిన కొన్ని ఫోటోలు కుర్రకారు గుండెల్లో మంటలు రేపుతున్నాయి. మాల్దీవుల వెకేషన్‌లో దిగిన ఈ హాట్ అండ్ స్టైలిష్ పిక్స్ ఇప్పుడు ఇంటర్నెట్‌ను షేక్ చేస్తున్నాయి. ఈషా ఇచ్చిన సమ్మర్ ట్రీట్ చూసి ఫ్యాన్స్ ఫిదా అయిపోతున్నారు. ఆ విశేషాలు చూద్దాం..

**మాల్దీవుల అందాల్లో తెలుగు పిల్ల:**

ఈషా రెబ్బా తన బిజీ షెడ్యూల్ నుంచి చిన్న బ్రేక్ తీసుకుని మాల్దీవులకు వెళ్ళింది. అక్కడ దాలు అటోల్‌లోని ప్రైవేట్ ఐలాండ్ 'గాదిఫురి'లో ఉన్న లగ్జరీ రిసార్ట్ లో ఆమె బస చేసింది. అక్కడి అందమైన లొకేషన్లలో దిగిన ఫోటోలను తాజాగా సోషల్ మీడియాలో పంచుకుంది. "టేక్ మీ బ్యాక్" (నన్ను మళ్ళీ అక్కడికే తీసుకెళ్ళండి) అంటూ క్రేజీ క్యాప్షన్ కూడా పెట్టింది.

**కళ్ళు చెదిరే బికినీ లుక్:**

ఈ ఫోటో షూట్‌లో ఈషా రెబ్బా లుక్ చాలా హాట్‌గా ఉంది. ఆమె వైబ్రెంట్ టర్కోయిస్ కలర్ టూ-పీస్ బికినీలో మెరిసిపోయింది. క్లాసిక్ స్కూప్ నెక్ డిజైన్‌తో ఉన్న ఈ అవుట్‌ఫిట్ ఆమె పర్ఫెక్ట్ బాడీ షేప్‌ను ఎలివేట్ చేసింది. స్విమ్మింగ్ పూల్ పక్కన, సముద్రపు ఒడ్డున ఉన్న వుడెన్ బోర్డ్‌వాక్‌పై ఈషా ఇచ్చిన పోజులు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి.

**స్టైలిష్ కాంబినేషన్:**

బికినీపై ఈషా వేసుకున్న లేయర్ ఆమె స్టైల్‌ను మరింత పెంచింది. ఇక లైట్ వెయిట్ వైట్ లినన్ లాంగ్ స్లీవ్ షర్టును ఓపెన్‌గా వేసుకుని, బీచ్ కవర్-అప్‌లా దాన్ని స్టైల్ చేసింది. ఇక దీనికి తోడు కళ్ళకు పెట్టుకున్న డార్క్ గ్లాసెస్, కాళ్ళకు వేసుకున్న క్యాజువల్ బ్లాక్ స్లైడ్ శాండల్స్ ఆమె లుక్‌కు పర్ఫెక్ట్ మోడ్రన్ టచ్ ఇచ్చాయి.

**అంచెలంచెలుగా ఎదిగిన ఈషా:**

'అంతకు ముందు... ఆ తరువాత...' సినిమాతో ఇండస్ట్రీలోకి ఎంట్రీ ఇచ్చిన ఈషా, తొలి చిత్రంతోనే మంచి గుర్తింపు తెచ్చుకుంది. ఆ తర్వాత అమీతుమీ, అ, బ్రాండ్ బాబు, రాగల 24 గంటల్లో వంటి సినిమాలతో వైవిధ్యమైన నటిగా నిరూపించుకుంది. ఇక నెట్‌ఫ్లిక్స్ ఒరిజినల్ సిరీస్ 'పిట్ట కథలు'లోనూ నటించి మెప్పించింది. ఈ ఏడాది తరుణ్ భాస్కర్‌తో కలిసి 'ఓం శాంతి ఓం' మూవీలో నటించి హిట్ అందుకుని మరోసారి వార్తల్లో నిలిచింది.

తెలుగు అమ్మాయిలు గ్లామర్ పరంగా ఎవరికీ తీసిపోరని ఈషా రెబ్బా మరోసారి ప్రూవ్ చేసింది. మాల్దీవుల సముద్రపు గాలుల్లో ఆమె చేసిన ఈ సమ్మర్ ఫోటో షూట్ కుర్రాళ్లకు అస్సలు నిద్రపట్టకుండా చేస్తోంది.ఇక ఎప్పుడూ వైవిధ్యమైన పాత్రలతో మెప్పించే ఈ బ్యూటీ, రాబోయే రోజుల్లో మరిన్ని క్రేజీ ప్రాజెక్టులతో టాలీవుడ్‌లో దూసుకుపోవాలని ఆశిద్దాం.



Printed by Published by GANTYADA APPARAO on behalf of GANTYADA APPARAO, printed at SRI SAI GANGA PRINTERS AND PUBLICATIONS D.NO: 49-1-35, MIRIYALAPALEM CENTER, RAILWAY STATION ROAD, PRAKASAM, ANDHRA PRADESH - 523001 and published at Plot No: 29, H.NO: 1-24-725, Sri Gayatri Nilayam, Dwaraka Nagar, Tirumalagiri, Secundrabad, Telangana. Editor : GANTYADA APPARAO. PRGI Registration No. "TGTEL/25/A3106". e-mail : editorpenpower@gmail.com, Mobile: 9059465965